


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com
www.news9-india.com






# ఉద్యోగ, ఉపాధి కల్పనే నా ధ్యేయం

పెద్దపల్లి, డిసెంబర్ 4:తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత తమకే దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పెద్దపల్లిలో బుధవారం ప్రజాపాలన విజయో త్సవాలలో భాగంగా యువ వికాసం సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రత్యేక స్టాల్స్ ను సభ వద్ద ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ లో ఆపరేషన్ గరుడ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, డీ.ఈ.ఈ.టి, ఏ.ఎల్.ఈ.ఏ.పి, టాస్క్, ఎన్.ఎస్.ఐ.సి, న్యాక్, టామ్ కామ్, యువజన క్రీడ శాఖ, సింగరేణి సంస్థ ద్వారా కూడా స్టాల్ ఏర్పాటు చేయగా, ముఖ్య మంత్రి పరిశీలించారు. అలాగే రూ. 1024 కోట్ల 90 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఎందరో నిరుద్యోగులు పోరాటం చేసి సాధించుకున్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అవకాశాలను నిరుద్యోగులకు చేరువ చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 54 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామని, అలాగే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువకుల్లో వృత్తి నైపుణ్యతను పెంపొందించే చర్యలకు శ్రీకారం చుట్టామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో, ఉద్యోగాల ఊసే లేకుండా పరిపాలించిందని, తాము ఉద్యోగాలు ఇస్తుంటే యువకులను రెచ్చగొట్టేలా బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి తన ధ్యేయమని, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో తమ ప్రభుత్వంపై

వివరాలు 2లో



వివరాలు 2లో



## మా కార్యకర్తలు, నాయకులు పోరాటం స్ఫూర్తిదాయకం



హైదరాబాద్, డిసెంబర్ 4 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకుల పోరాటం స్ఫూర్తిదాయకంగా ఉందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కార్యక్షేత్రంలో ప్రతి రోజు కాంగ్రెస్ ప్రభుత్వంతో తలపడుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలకు, కేసులకు వెరవకుండా సింహాల్లా పోరాడుతున్న మా పార్టీ

వివరాలు 2లో

## పార్టీ కార్యాలయాలకు భూ కేటాయింపులు..




హైదరాబాద్, డిసెంబర్ 4 : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు భూ కేటాయింపులపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పార్టీ కార్యాలయాలకు చౌకగా భూములు ఇచ్చారంటూ దాఖలైన పిటిషన్‌పై న్యాయస్థానం విచారణ చేపట్టింది. హైదరాబాద్‌తోపాటు మిగతా జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల కోసం చౌకగా భూములు అమ్మకాలు దక్కించుకున్నారని పిటిషనర్ ప్రస్తావించారు. 500 కోట్లు విలువైన భూమిని కేవలం 5 కోట్లుకు కేటాయించారని వాదించారు. గజం 100 రూపాయలకే కేటాయింపు జరిగినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అధికారులు, జర్నలిస్టులకు భూ కేటాయింపులపై గత నెల 25న ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పుని ఈ సందర్భంగా ప్రస్తావించారు. రెండేళ్లగా ఈ అంశంపై ప్రతివాది మాజీ సీఎం కేసీఆర్ కౌంటర్ దాఖలు చేయలేదని పేర్కొన్నారు. దీనిపై మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని మాజీ సీఎం కేసీఆర్‌తోపాటు ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ 3 వారాలకు వాయిదా వేసింది హైకోర్టు.



## పురుగుల అన్నం విజయమా?... విద్యార్థుల చావులు ఉత్సవమా? : బండి

హైదరాబాద్, డిసెంబర్ 4 : కాంగ్రెస్ పార్టీ దృష్టిలో పిల్లలకు పురుగుల అన్నం పెట్టడం ఒక విజయమని, విద్యార్థుల చావులు కాంగ్రెసోళ్లకు ఉత్సవమా? కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. యువతకు ఉద్యోగాలివ్వకపోవడం విజయమా?... వారికి సంకెళ్లేయడం ఉత్సవమా? అని ప్రశ్నించారు. రైతులను మోసం చేయడం విజయమా?... వారికి ఉరితాళ్లేయడం ఉత్సవమా? అని బండి నిలదీశారు. ఆడబిడ్డలకు ఆగం చేయడం విజయమా?... వారి కన్నీళ్లతో ఉత్సవం చేయడం గెలుపా? అని అడిగారు. ఇళ్లు ఇస్తామని మోసం చేయడం విజయమా?... ఉన్న ఇళ్లు కూల్చడం ఉత్సవమా? అని చురకలంటించారు. రుణమాఫీ చేస్తామని మాట తప్పడం విజయమా?... అప్పులకు నోటీసులివ్వడం ఉత్సవమా? అని మండిపడ్డారు. ఏడాది అరాచక పాలనే కాంగ్రెస్ విజయమా?... ప్రజల చావులు, గోసలే ఉత్సవమా? అని ధ్వజమెత్తారు. విజయోత్సవాలుకాదు వికృతఉత్సవాలు అని బండి ఘాటు విమర్శలు గుప్పించారు.

## హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్..



హైదరాబాద్, డిసెంబర్ 4 : తెలంగాణలో గూగుల్ భారీగా పెట్టుబడుల పెట్టేందుకు సిద్ధమైంది. ఈక్రమంలోనే బుధవారం రాష్ట్ర ప్రభుత్వం, గూగుల్ మధ్య ఒప్పందం కుదిరింది. సైబర్ సెక్యూరిటీకి హైదరాబాద్‌ను ప్రపంచ రాజధానిగా స్థాపించడానికి గూగుల్ సన్నద్ధమైంది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయనుంది గూగుల్.తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన గూగుల్ ప్రతినిధులు.. ఈ సెంటర్ ఏర్పాటుపై చర్చలు జరిపారు. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాగా, ఆగస్టు 2024లో గూగుల్ హెడ్ క్వార్టర్స్‌కు వెళ్లిన సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు చర్చలు జరిపారు.

## ఎపి, తెలంగాణలో భూకంపం

హైదరాబాద్, డిసెంబర్ 4 : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో భూమి కంపించింది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలతో పాటు ఉమ్మడి ఖమ్మం, రంగారెడ్డి, వరంగల్ జిల్లాల్లో స్వల్ప భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ములుగులో రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 5.3గా ఉందని భూపరిశోధన అధికారులు వెల్లడించారు. భూకంప కేంద్ర మేడారంలో ఉందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, జగ్గయ్యపేటతో సహా పలు ప్రాంతాలలో భూమి కంపించడంతో జనాలు భయంతో వణికిపోయి బయటకు పరుగులు తీశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం, చర్ల, చింతకాని, నాగులవంచ ప్రాంతాల్లో భూమి మూడు సెకన్ల పాటు కంపిం చింది. రంగారెడ్డి జిల్లాలోని అబ్దుల్లాపూర్‌మెట్, వనస్థలిపురం, హయత్‌నగర్‌లో పాటు పలు ప్రాంతాలో భూమి ప్రకంపనలు చోటుచేసుకున్నాయని ప్రజలు తెలిపారు. భూమి కంపించడంతో అపార్ట్‌మెంట్ల నుంచి జనం బయటకు పరుగులు తీశారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

# రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా దాన కిశోర్

హైదరాబాద్, డిసెంబర్ 4 : రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా దాన కిశోర్ నియమితులయ్యారు. ఇప్పటివరకు ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న బుర్రా వెంకటేశం వీఆర్ఎస్ తీసుకోవడంతో ఖాళీ ఆయన స్థానంలో దాన కిశోర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా దాన కిశోర్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# క్వాష్ పిటిషన్‌కు దాఖలు చేసిన హరీశ్‌రావు

/హైదరాబాద్, డిసెంబర్ 4 :మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని హరీశ్‌రావు పిటిషన్‌లో పేర్కొన్నారు. పంజాగుట్ట పీఎస్‌లో తనపై తప్పుడు కేసు నమోదు చేశారని హరీశ్‌రావు పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చిన ఫిర్యాదు ఆధారం గా కేసు నమోదు చేశారని ఆయన తెలిపారు. నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నా రు. ఎఫ్ఐఆర్‌పై ముందుకు వెళ్లకుండా స్టే ఇవ్వాలని కోర్టును కోరారు. సిద్దిపేట కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హరీశ్‌రావుపై కేసు నమోదైన సంగతి తెలిసిందే.

# నరేందర్‌రెడ్డి క్వాష్ పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు

హైదరాబాద్, డిసెంబర్ 4 : కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి క్వాష్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. లగచర్ల దాడి ఘటనలో ఏ1గా ఉన్న పట్నం నరేందర్ రెడ్డి.. కొడంగల్ కోర్టు రిమాండ్ విధించడాన్ని సవాలు చేస్తూ హైకోర్టులో ఇటీవల పిటిషన్ వేశారు. లగచర్ల ఘటనలో తనపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరారు. పట్నం నరేందర్ రెడ్డి పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు దాన్ని తిరస్కరించింది. బెయిల్ పిటిషన్‌పై కింది కోర్టు విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది.

## చెక్‌పోస్టులలో ఏసీబీ అధికారుల తనిఖీలు

హైదరాబాద్, డిసెంబర్ 4 : రాష్ట్రంలోని పలు చెక్ పోస్టుల్లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. పలు చెక్‌పోస్టుల్లో 7 ఏసీబీ బృందాలు సోదాలు నిర్వహించాయి. లెక్కలు చూపని నగదును ఏసీబీ బృందాలు సీజ్ చేశాయి. విష్ణుపురం చెక్‌పోస్టులో రూ. 86,500, భోరజ్(ఆదిలాబాద్) చెక్‌పోస్టులో రూ. 62,500, అలంపూర్ చెక్‌పోస్టులో రూ. 29,200 సీజ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ చెక్‌పోస్టుల్లో అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు.

## కౌశిక్ రెడ్డిపై పోలీస్ అధికారి ఫిర్యాదు

హైదరాబాద్, డిసెంబర్ 4 : బీఆర్ఎస్ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బుధవారం మధ్యాహ్నం విధులను అడ్డగించి.. బెదిరించారని ఇన్స్‌పెక్టర్ రాఘవేంద్ర ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. కౌశిక్ రెడ్డితో పాటు మరో ఇరవై మందిపై కేసు నమోదైంది. తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని కౌశిక్ రెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. ఆయన వచ్చే సమయానికి సీఐ బయటకు వెళ్తున్నారు. అయితే తన ఫిర్యా దును స్వీకరించిన తర్వాత వెళ్లాలని కౌశిక్ రెడ్డి పట్టుబట్టారు. అయితే తనకు అత్యవసర పని ఉందని, తిరిగి వచ్చాక ఫిర్యాదును స్వీకరిస్తానని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో ఎమ్మెల్యే విధులకు ఆటంకం కలిగించారని, తమపై ఆగ్రహం వ్యక్తం చేశారని ఇన్స్‌పెక్టర్ తెలిపారు. సీఐ పని మీద వెళ్తుండగా ఆయన కారును బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకొని నినాదాలు చేశారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో సీఐ వచ్చి వినతిపత్రం తీసుకున్నారు. దీంతో పోలీసులు ఫిర్యాదు చేశారు.

# మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవీస్

(మొదటి పేజీ తరువాయి)

కోర్ కమిటీ సమావేశంలో.. సీఎంగా ఫడ్నవీస్ పేరును ప్రతిపాదించగా.. ఏకగ్రీవంగా ఆమోదించారు. రేపు (డిసెంబర్ 5న) ముంబై ఆజాద్ మైదాన్‌లో ఆయన సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు బీజేపీ వర్గాలు వెల్లడించాయి. సీఎంతోపాటు ఇద్దరు ఉపముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం ఉంటుందని స్పష్టం చేశాయి. అజిత్ పవార్‌తోపాటు ఏక్‌నాథ్ షిండే డిప్యూటీ సీఎంలుగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు సమాచారం. షిండేకు మరిన్ని కీలక పదవులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

# ఉద్యోగ, ఉపాధి కల్పనే నా ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం వాటికి సమాధానమన్నారు. ఈ కార్యక్రమంలోనే గ్రూప్-4 ద్వారా ఎంపికైన అభ్యర్థులకు యువ వికాసం సభా వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. కాంగ్రెస్ పాలనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పదేళ్ల పాలనను.. ఏడాది పాలనను పోల్చి చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామని సీఎం రేవంత్ కోరారు. ప్రతిపక్షాల చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే అత్యధికంగా వడ్లు పండిస్తున్న జిల్లా పెద్దపల్లి అని? అన్నారు. ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. మోదీ సీఎం, పీఎంగా ఉంటూ గుజరాత్‌లో ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నియామక పత్రాలు ఇచ్చామని అన్నారు. ఉద్యోగాలపై మాట్లాడాలని మోదీ, కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు సవాల్ విసిరారు. వడ్లు పండించమని చెప్పామని, అందుకే మద్దతు ధర, బోనస్ ఇస్తున్నామని చెప్పారు. చాలా ఏళ్ల తర్వాత ఆడబిడ్డల కళ్లలో సంతోషం చూశానని సీఎం రేవంత్?రెడ్డి వ్యాఖ్యానించారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని పేర్కొన్నారు. కోటి మంది ఆడబిడ్డలు ఓటేస్తే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శాతవాహన వర్సిటీకి ఇంజినీరింగ్, లా కాలేజీలు మంజూరు చేస్తామని ప్రకటించారు. సీఎం వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ విప్ లు ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు రాష్ట్ర స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మా కార్యకర్తలు, నాయకులు పోరాటం స్ఫూర్తిదాయకం

(మొదటి పేజీ తరువాయి)

నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మరో నాలుగేండ్లు ఈ పోరాటాన్ని ఉధృతంగా ముందుకు తీసుకెళ్లాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు కొన్ని అబద్దాలు పదేపదే వల్లె వేస్తుంటే బాధ అనిపిస్తుంది. ఒక అబద్ధాన్ని వందసార్లు చెప్తే నిజమైపోతదనే నానుడి ఏదైతో ఉందో దాన్ని అనుసరించుకుని ఇవాళ జోసెఫ్ గోబెల్స్‌ను ఆదర్శంగా తీసుకుని ఈ సీఎం, మంత్రివర్గం ప్రయత్నం చేస్తోంది. ప్రజలు, మీడియా దృష్టికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పుల గురించి తెలియజేయాలని ఈ సమావేశం నిర్వహించాం అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నిన్నటికి సంవత్సరం అయింది. బాక్సింగ్ క్రీడలో ఒక సామెత ఉంటది.. ఎంత గట్టిగా పంచ్ విసరగలిగామన్నది కాదు.. ఎంత గట్టిగా పంచ్‌ను విసిరినా తట్టుకుని తిరిగి నిలబడాలన్నది ముఖ్యం. ఇది క్రీడాకారుడికి పరీక్ష. ఆ విధంగా ఈ ఏడాది కాలంలో బీఆర్ఎస్ అనేక ఆటుపోట్లు ఎదుర్కొంది. అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలైన, కేసీఆర్‌కు గాయమైనా.. కవితను అరెస్టు చేసి ఐదున్నర నెలలు జైల్లో పెట్టినా, పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించని ఓటమి పాలైనా.. మా పార్టీ జెండా మీద గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరినా.. కేసులు పెట్టినా, అవమానాలకు గురి చేసినా తట్టుకుని నిలబడ్డాం. లగచర్లలో గిరిజన రైతుల పక్షాన నిలబడ్డాం. ప్రజలకు ఏ సమస్య వచ్చినా పోరుబాట పట్టామని కేటీఆర్ గుర్తు చేశారు. బుధవారం తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్‌గా మారింది. హైడ్రా, మూసీ బాధితులతో పాటు పలువురు క్యూ కడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ బాధితులు తమ వేదనను చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఉండాలి.. తెలంగాణకు కేసీఆర్ శ్రీరామరక్ష అని వాలంటీర్లుగా పని చేస్తున్న వారికి, సోషల్ మీడియా సైనికులకు, ప్రతి రోజు కాంగ్రెస్‌తో తలపడుతున్న కార్యకర్తలకు, కేసులకు వెరవకుండా సింహాల్లా పోరాడుతున్న నాయకులకు ధన్యవాదాలు అని కేటీఆర్ తెలిపారు.

# కొణిజేటి రోశయ్యకు పుష్పాంజలి ఘటించిన సీఎం రేవంత్ రెడ్డి

**● విగ్రహ ఏర్పాటుకు ర్యలు తీసుకుంటామని హామీ ● నాలుగో వర్ధంతిలోపు విగ్రహ ఏర్పాటు జరగాలని ఆకాంక్ష**

హైదరాబాద్, డిసెంబర్ 4 : హైదరాబాద్ లో మాజీ సీఎం రోశయ్య విగ్రహ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రోశయ్య వర్ధంతి కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. పలు సందర్భాల్లో రోశయ్య తనను ప్రోత్సహించారని గుర్తు చేసుకున్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్యకు సీఎం రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. రోశయ్య 3వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఆర్యవైశ్య ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు హైదరాబాద్ లో ఏదైనా మంచి ప్రదేశాన్ని గుర్తిస్తే అక్కడ రోశయ్య విగ్రహ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నాలుగో వర్ధంతిలోపు విగ్రహ ఏర్పాటు జరగాలని ఆకాంక్షించారు. రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. శాసనమండలి, శాసనసభలో పోటీ పడి స్పీచ్ ఇవ్వాలన్న స్ఫూర్తిని రోశయ్య ఇచ్చారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా రోశయ్య క్రమశిక్షణ పాటించడం వల్లనే 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో తెలంగాణ ఏర్పడిందన్నారు. "చుక్క రామయ్య,ప్రొఫెసర్ నాగేశ్వర్, రోశయ్య లాంటి వారి మధ్య శాసనమండలిలో ఎమ్మెల్సీ గా మాట్లాడేందుకు నేను భయపడ్డాను. నీటి పారుదల శాఖ పైన మండలిలో నేను మాట్లాడినప్పుడు నన్ను తన ఛాంబర్ కు పిలిపించుకొని ప్రోత్సహించారు. ప్రతిపక్ష సభ్యుడినైనప్పటికి మండలి గౌరవం పెంచాలన్న ఉద్దేశంతో రోశయ్య నన్ను ఆనాడు ప్రోత్సహించారు. ప్రతిపక్షం లో ఉన్నప్పుడు ప్రశ్నించాలి. పాలక పక్షంలో ఉన్నప్పుడు పరిష్కరించాలని రోశయ్య నాకు సూచించారు" అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. చట్టసభల్లో అనాటి స్ఫూర్తి కొరవడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వొద్దన్నట్లుగా పరిస్థితులు తయారయ్యాయన్నారు. "రోశయ్య కుటుంబం రాజకీయాల్లో లేదు. సీఎంగా, గవర్నర్ గా,వివిధ హోదా ల్లో 50 యేళ్ల పైగా రాజకీయాల్లో గొప్పగా రాణించారు. తమిళనాడు గవర్నర్ గా ఎవరు వెళ్లినా వివాదాల్లో కూరుకుపోతుంటారు..కాని రోశయ్య అక్కడ వివాదాలు లేకుండా రాణించారు. అనాటి ముఖ్యమంత్రులకు రోశయ్య కుడి భుజం లా వ్యవహరించడం వల్లనే వారు సమర్థంగా పనిచేశారు. రోశయ్య లాంటి సహచరులు ఇప్పుడు లేకపోవడం పెద్ద లోటు. ప్రతిపక్షాల నుంచి వచ్చే ప్రశ్నల



నుంచి ప్రభుత్వాన్ని రోశయ్య కంచె వేసి కాపాడేవారు" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. నెంబర్ 2 స్థానంలో రోశయ్య ఉండాలని ఆ నాటి ముఖ్యమంత్రులు కోరుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. "ముఖ్యమంత్రి స్థానం కోసం ఏ నాడు రోశయ్య తాపత్రయపడలేదు. రోశయ్య నిబద్దత కారణంగానే అన్ని హోదాలు ఆయన ఇంటికి వచ్చాయి. సభలో సమస్యలను వ్యూహాత్మకంగా ఎదుర్కొవాలంటే రోశయ్య ఉండాలనే ముద్ర ఆయన బలంగా వేశారు. రాజకీయాల్లో ఆర్య వైశ్యులకు సముచిత స్థానం ఇస్తాం. నేను హైదరాబాద్ వ్యక్తినని గతంలో రోశయ్య స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున రోశయ్య విగ్రహం ఏర్పాటు చేస్తాం" అని స్పష్టం చేశారు.

# బొటానికల్ గార్డెన్‌లో పలు ఎకో టూరిజం ప్రాజెక్టులను ప్రారంభించిన సీఎం రేవంత్

/హైదరాబాద్, డిసెంబర్ 4 :రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో కోట్ల విజయ భాస్కర్ రెడ్డి బొటానికల్ గార్డెన్‌లో పలు ఎకో టూరిజం ప్రాజెక్టులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. దీంతో పాటు బొటానికల్ థీమ్ పార్కులు, వర్చువల్ వైల్ లైఫ్ సఫారీ, ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా ప్రకృతి అందాలు చెంతకు తెచ్చే అద్భుతమైన వృక్ష పరిచయ కేంద్రాన్ని సిఎం ఆవిష్కరించారు. అలాగే అటవీ పర్యావరణహిత అభివృద్ధి కార్యాలయానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. బొటానికల్ గార్డెన్‌లో ఎకో టూరిజం కొత్తగూడెం, పాల్వంచ డివిజనల్ మేనేజర్ ఆఫీస్ కాంప్లెక్స్, సత్తుపల్లి డివిజనల్ మేనేజర్ ఆఫీస్ కాంప్లెక్స్‌ను వర్చువల్‌గా ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి, కోదండరెడ్డి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. బొటానికల్ గార్డెన్ వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి కొండా సురేఖ, పలువురు ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. బొటానికల్ గార్డెన్‌ను సందర్శించేందుకు వచ్చిన పాఠశాల విద్యార్థులను సీఎం పలుకరించి కరచాలనం చేశారు. దేశంలో తొలిసారిగా సందర్శకులు, విద్యార్థులను ఆకర్షించాలన్న లక్ష్యంతో ఏర్పాటైన పర్యావరణహిత వృక్ష పరిచయ క్షేత్రంలో 75 రకాల థీమ్ పార్కులు ఏర్పాటు చేశారు. ఈ వృక్ష పరిచయ క్షేత్రంలో సీతాకోక చిలుక వనం, బతుకమ్మ వనం, నౌక వనం, రంగు రంగుల ఆకుల వనం, సూచిక వనం థీమ్ పార్కులు ఆకట్టుకున్నాయి.

**ప్రత్యేక ఎకో టూరిజం పాలసీ తీసుకొస్తున్నాం: మంత్రి సురేఖ**

రాష్ట్రంలో ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో రాష్ట్రానికి ప్రత్యేక ఎకో టూరిజం పాలసీని తెస్తున్నట్లు అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రకటించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 12 ప్రముఖ ప్రాంతాలను ఎకో టూరిజం కేంద్రాలుగా అభివృద్ధి చేయడం జరుగుతున్నదని అన్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కు, హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్కుల్లో ఎకో-టూరిజం ప్రాజెక్టులను పిపిటి విధానంలో చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి బొటానికల్ గార్డెన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి కలిసి పార్కులో మంత్రి సురేఖ మొక్కను నాటారు. ఈ కార్యక్రమాల అనంతరం మంత్రి బొటానికల్ గార్డెన్ సిబ్బంది కోరిక మేరకు వారితో ఫోటోలు దిగారు.స్వయంగా టిజిఎఫ్‌డిసి నూతన వాహనం నడిపిన మంత్రి సురేఖ తెలంగాణ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ (టిజిఎఫ్ డిసి) నూతన వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. స్వయంగా మంత్రి గారే వాహనం నడిపి అటవీశాఖ సిబ్బందిలో జోష్ ను నింపారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ నిర్వహించిన మీడియా సమావేశంలో తెలంగాణ అటవీశాఖ సాధించిన వార్షిక పురోగతి నివేదికను అటవీ శాఖ ఉన్నతాధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాల్లో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో ఇవాళ బొటానికల్ గార్డెన్ లో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

**వనమహోత్సవంలో 20.02 కోట్ల మొక్కలు నాటే లక్ష్యం**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమం ద్వారా 20.02 కోట్ల మొక్కలను నాటే లక్ష్యాన్ని పెట్టుకోగా, ఇప్పటివరకు 16.84 కోట్ల (84%) మొక్కలు నాటడం జరిగిందని మంత్రి సురేఖ తెలిపారు. తెలంగాణ హరితనిధి కింద మంజూరైన రూ.40.67 కోట్లతో 12 ప్రాజెక్టులు చేపట్టామని మంత్రి వివరించారు. కేంద్ర ప్రభుత్వం 'నగర్ వన యోజన పథకం' ద్వారా తెలంగాణ రాష్ట్రానికి 14 నగర వనాలను కేటాయించి, వీటి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిన రూ.18.90 కోట్ల నిధులతో నగరాల్లో పచ్చదనం పెంపొందించే దిశగా కార్యాచరణను అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్ మెంట్, ఫారెస్ట్ అండ్ క్లైమేట్ ఛేంజ్ వంద శాతం కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలు చేస్తున్న గ్రీన్ క్రెడిట్ ప్రోగ్రామ్ ద్వారా 1,738 హెక్టార్ల అటవీ భూమి రిజిస్టర్ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ జోన్ కోర్ ఏరియా నుండి నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మైసంపేట్, రాంపూర్ గూడేలను తొలి విడతగా ఖాళీ చేయించడంతో పాటు,



అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ కోర్ ఏరియా నుండి నాలుగు గ్రామాల తరలింపు పనులను వేగవంతం చేసినట్లు ప్రకటించారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్‌ను మహారాష్ట్రలోని తడోబా టైగర్ రిజర్వ్ తో కలిపే 1442.26 చదరపు కి.మీల అటవీ ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వ్‌గా ప్రకటించేందుకు అటవీశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు. రాష్ట్రంలో 2024 లో 113 తునికాకు సేకరణ యూనిట్ల పరిధిలో 82,627 మంది తునికాకు సేకరణ కార్మికులు నమోదు చేసుకోగా, వీరికి ప్రభుత్వం రూ.29.40 కోట్లను ఆన్‌లైన్ లోనే చెల్లించిందని అన్నారు. రాష్ట్రంలోని తునికాకు సేకరణ కార్మికులకు నికర తునికాకు సేకరణ ఆదాయంగా రూ.158.49 కోట్లు పంపిణీ చేశామని మంత్రి పేర్కొన్నారు. నేషనల్ ట్రాన్సిట్ పాస్ సిస్టమ్ (ఎన్‌టిపిఎస్) ద్వారా అటవీ అనుమతులను ఆన్‌లైన్‌లో ఇస్తూ దాదాపు 22,954 అనుమతులు ఆన్‌లైన్‌లో జారీ చేసి పారదర్శకతకు పెద్దపీట వేసిందని మంత్రి సురేఖ తెలిపారు.

**ఆక్రమణకు గురైన 17,643.30 ఎకరాల అటవీ భూమి స్వాధీనం...**

ఆక్రమణకు గురైన 17,643.30 ఎకరాల అటవీ భూమిని స్వాధీనం చేసుకుని అటవీ భూముల పట్ల అటవీశాఖకు ఉన్న నిబద్ధతను నిరూపించుకున్నదని స్పష్టం చేశారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా అటవీ శాఖ పరిధిలోని సర్కిల్ హెడ్లు, జిల్లా అటవీ అధికారులు జిల్లాల వారీగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంవత్సర కాలంలో సాధించిన లక్ష్యాలు, విజయాలను ప్రదర్శిస్తున్నట్లు మంత్రి తెలిపారు.భవిష్యత్లో అధికారుల సహకారం, సమన్వయంతో అటవీశాఖ ఉన్నతికి అనేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు మంత్రి సురేఖ స్పష్టం

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

## ఆపదలో ఉన్న మిత్రుని కుటుంబానికి మీకు మేము ఉన్నాము అని ముందుకు వచ్చి మానవత్వం చాటుకున్న పదవ తరగతి కలసి చదువుకున్న మిత్రులు



**వర్ధన్నపేట, డిసెంబర్ 4 (న్యూస్ 9):–** పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన పెంద్యాల సుమన్ గత అక్టోబర్ నెలలో అనారోగ్య కారణంతో మరణించగా అతనితో కలిసి పదో తరగతి చదువుకున్న తోటి మిత్రులు ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. మృతుడు పెంద్యాల సుమన్ కు మూడు సంవత్సరాల వయసు గల కూతురు ఉంది. సుమన్ కూతురు యోగక్షేమాల కోసం పదో తరగతి మిత్రులు మానవత్వంతో సుమన్ కూతురు పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో సుకన్య యోజన సమృద్ధి పథకం కింద 95000 రూపాయలు ఫిక్సడ్ డిపాజిట్ చేసి ఆ బాండ్ ని సుమన్ భార్యకు అందజేశారు. ఇక కార్యక్రమలో నాగపురి శివప్రసాద్, జంగ వీరమల్లు, మధ్యబోయిన సంతోష్, రాంబాబు ,రత్నాకర్, మిగతా పదవ తరగతి మిత్రులు అలాగే పెంద్యాల సుమన్ సోదరుడు కిషోర్ మిత్రులు మద్దెల సంతోష్ ,తోట సాయి , నాగపురి శ్రీకాంత్, ఇతర మిత్రులు పాల్గొన్నారు. ఆపదలో ఉన్న మమ్ములను ఆదుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా సుమన్ భార్య సుజిత కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బిజెపి పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఛార్జ్ షీట్ ను విడుదల చేసినా మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్

**వర్ధన్నపేట, డిసెంబర్ 4 (న్యూస్ 9):-**
వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని ఇల్లంద గ్రామం వేదికగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బిజెపి పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఛార్జ్ షీట్ ను విడుదల చేసి అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ అసెంబ్లీ యాత్ర ప్రముఖ్ బన్న ప్రభాకర్ , మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ , వరంగల్ జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ గారు, జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్ , వర్ధన్నపేట మండల అధ్యక్షులు కుమారస్వామి , బిజెపి సీనియర్ నాయకులు జలగం రంజిత్ , బుద్ధ శ్రీనివాస్ , తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదిగల ఐక్యత కోసం కృషి చేస్తాను

**ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేంతవరకు క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేపడతాం జన్ను రాములు మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) రాష్ట్ర అధ్యక్షులు**



**వర్ధన్నపేట,డిసెంబర్ 4 (న్యూస్ 9):-** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన జన్ను రాములు ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు(మాస్) జన్ను రాములు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలోని మాదిగల ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తానని ఏబిసిడి వర్గీకరణ అమలయంత వరకు రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేస్తానని రాష్ట్రంలోని సమస్యలపై పోరాడుతూ ప్రభుత్వాలకు తెలియజేసే విధంగా ప్రజాక్షేత్రం వైపు నిలబడతానని అన్నారు. తనకు రాష్ట్ర అధ్యక్షుడిగా అవకాశం కల్పించినటువంటి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, జాతీయ యువజన అవార్డు గ్రహీత కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు జక్కి శ్రీకాంత్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరుపట్ల అంజయ్య, జాతీయ బిసి సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మామిండ్ల చెన్నయ్య యాదవ్ , తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల మహేష్, ఆటో యూనియన్ అధ్యక్షులు చిటూరి ఏలియా, బిసి నాయకులు భాస్కర్, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు బొక్కల ప్రభాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు

# వాహనాలు సోదకులకు లైసెన్సు తప్పనిసరి





**విస్సన్నపేట :న్యూస్-9(ప్రతినిధి కమలాకర్ )** ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట అంబెద్కర్ కూడలి లో ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి కౌన్సిలింగ్ ఇస్తున్న విస్సన్నపేట ఎస్సై జి రామకృష్ణ స్పీడ్ డ్రైవింగ్ చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న వారిని ఉపేక్షించేది లేదని అన్నారు. ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘించిన వారికి తగిన మూల్యం చెల్లించక తప్పదని అన్నారు.నెంబర్ ప్లేట్ లేని వాహనాలు త్రిబుల్ రైడింగ్ హెల్మెట్ ధరించని వారికి జరిమానా విధించి వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నారు. పత్రాలు లేని వాహనాలను సిజ్ చేసే పక్రియ మొదలు పెట్టారు, కాలేజీలు వదిలి పెట్టె సమయం లో విద్యార్థులు ప్రజలు ఇబ్బంది గురి అవుతున్ననందుకు గాను ఈ కార్యక్రమం చేపట్టినట్లుగా ఎస్సై జి రామకృష్ణ తెలిపారు.

## సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల అధ్యక్షులుగా మాలోత్ రమేష్ నాయక్



సుజాతనగర్ మండల కేంద్రంలో సేవాలాల్ సేన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది రమేష్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది సేవాలాల్ సేన భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బద్రు నాయక్ నియామక పత్రాన్ని అందించారు
సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సభావత్ శ్రీను నాయక్ గారి ఆదేశాల మేరకు గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తానని నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అదేవిధంగా బంజారా జాతి కోసం నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం సేవాలాల్ సేన విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు ఆంగోత్ నగేష్ నాయక్ జిల్లా నాయకులు బానోత్ ప్రతాప్ నాయక్ రాము నాయక్ శ్రీకాంత్ నాయక్, బానోత్ వీరేందర్ కుమార్,ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్సి లో ప్రపంచ వికలాంగుల దినోత్సవం



**వర్ధన్నపేట, డిసెంబర్ 4 (న్యూస్ 9):–** పర్వతగిరి మండల విద్యా వనరుల కేంద్రం (ఎమ్మార్సి) లో ఈరోజు ప్రపంచ వికలాంగుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పర్వతగిరి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు బహుమతులను ప్రధానం చేసారు. ఈ సందర్భంగా పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి మాట్లాడుతూ. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం ప్రోత్సాహ పథకాలు ఇస్తుందని వాటిని విద్యార్థులు వారి తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు, ఐ ఈ ఆర్ పి గై అశోక్ , ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్ శిల్ప, సీ సీ ఓ గారే జయరాజ్ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు మరియు డ్రైనేజీ కి శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు




**వర్ధన్నపేట, డిసెంబర్ 4 (న్యూస్ 9) :-** వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.. బుధవారం రోజున 43వ డివిజన్ పరిధిలోని పలు కాలనీల సుమారు 3కోట్ల 11 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్ మరియు డ్రైనేజ్ నిర్మాణ పనులకు నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ కేఆర్ నాగరాజుఅనంతరం ఎమ్మెల్యే దశల వారిగా అన్ని డివిజన్ల లో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి కానీ నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య మా దృష్టి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తామన్నారు.అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచమని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను,డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్నీ గుర్తు చేశారు.. అలాగే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మరియు సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇవ్వనున్న ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు ఇది చేతల ప్రభుత్వం దయచేసి ప్రజలందరూ బిఆర్ఎస్ బిజెపి నాయకుల మాయమాటలకు మోసపోకుండా అన్నం పెట్టే కాంగ్రెస్ పార్టీని హక్కున చేర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశ్విని తనాజి వాకడే , స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఈదుర్ల అరుణ – విక్టర్, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మానీ శేఖర్ రావు, మండల అధ్యక్షుడు వడ్డేపల్లి ప్రకాష్, డివిజన్ అధ్యక్షుడు చింత ప్రకాష్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు గంట నరేందర్ రెడ్డి, కొమురెల్లి యాదవ్, సుభాకర్ యూత్ నాయకులు శివరాంకృష్ణ, బాబ్జి, తోనాయకులు, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ ఫలితాలు సాధించాలి

**డిప్యూటీ కార్యదర్శి డి.ఎస్ వెంకన్న**



**మంథని, చేరాలరవీందర్, డిసెంబర్ –04 (న్యూస్ 9):**విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ చూపి ఉత్తమ ఫలితాలు సాధించాలని గిరిజన సంక్షేమ గురుకుల డిప్యూటీ సెక్రెటరీ డిఎస్ వెంకన్న అన్నారు. బుధవారం రోజు గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాల మంథనిలో ప్రెసార్ డె సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వము విద్యార్థులకు డైట్ ఛార్జిలు పెంచడం వల్ల నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని, విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ చూపాలని కళాశాల, తల్లిదండ్రుల పేరు ప్రఖ్యాతలు నిలబెట్టాలని ఆయన పేర్కొన్నారు .వచ్చే విద్యా సంవత్సరం నుండి మంథని జూనియర్ కళాశాల కు రెండు ఒకేషనల్ గ్రూపులు పెంచుతున్నామని దీనితో ఈ ప్రాంత విద్యార్థులు న్యాయం జరుగుతుందని డిప్యూటీ కార్యదర్శి వివరించారు. కళాశాల అధ్యాపకులు ఉత్తమమైన విద్య అందించి పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైజన్ ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీలత, డిప్యూటీ వార్డెన్ సుహానా, అధ్యాపకులు సువర్ణ,శైలజ, అరుణశ్రీ, రజిత, పిడి శ్వేత,అనిత, మరియు బోధినేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం గిరిజన సంక్షేమ గురుకుల డిప్యూటీ సెక్రటరీ డిఎస్ వెంకన్న కు అధ్యాపకులు ఘనంగా సన్మానించారు.

## రామగుండం పోలీస్ కమీషనరెట్ పోలీస్ ఏర్పాట్ చేసిన స్టాల్ సదర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

**సీపీ ఎం శ్రీనివాస్ ఐపీయస్ ఐజీ**





**పెద్దపల్లి, చేరాల రవీందర్, డిసెంబర్ –04 ( న్యూస్ 9):**తెలంగాణ రాష్ట్రం లో మొదటసారిగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో “పల్లె నిద్ర” కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజలతో మమేకం అవుతూ ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని చట్టపరిధి లో పరిష్కారం చేస్తూన్న వివరాలు, తీసుకొంటున్న చర్యలు వివరించారు.ఆపరేషన్ గరుడ పేరు తో నేర, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణ కోసం “ఆపరేషన్ గరుడ” ప్రారంభం చేసి డ్రోన్ లతో పట్టణం లో పెట్రోలింగ్ నిర్వహిస్తు అసాంఘీక శక్తుల నిర్మూలనకు, నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, లా అండ్ ఆర్డర్ దృష్ట్యా ప్రయోగాత్మకంగా ఆపరేషన్ గరుడ మొదలు పెట్టమని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ తెలియజేశారు.గంజాయి కి నియంత్రణ కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వము తీసుకుంటున్న చర్యలలో భాగంగా గంజాయి కేసులలో ఉన్నటువంటి నేరస్తులపై నిరంతర నిఘా ఉంచి గంజాయి అనేది పూర్తి స్థాయిలో నిర్మూలన చేయడంలో భాగంగా ప్రత్యేక నిఘాతో పాటు గతంలో ఎన్డీపీఎస్ కేసుల్లో ఉన్న నేరస్థుల కదలికలను గమనిస్తూ ప్రత్యేక బృందం ఎప్పుడు ఉంటుందన్నారు. ఒకవేళ ఎవరైనా తిరిగి తమ నేర ప్రవృత్తిని మార్చుకోక మరల ఇలాంటి నేరాలు చేసినచో వారి పై పిట్టు ఎన్ డి పి ఎస్, పి.డి.యాక్టు కేసు నమోదు చేసి జైలుకు పంపడం సాధారణ పి.డి.యాక్టు అమలు, గంజాయి రవాణా, అమ్మకాలు వినియోగం జరుగకుండా కేసుల నమోదు తీసుకుంటున్న పటిష్టమైన చర్యలురామగుండం పోలీస్ కమీషనరేట్ లో షీ టీమ్ ద్వారా తీసుకుంటున్న రక్షణ చర్యలు, అవగాహనా కార్యక్రమాలు, డెకొయ్ ఆపరేషన్ లు నమోదు చేసిన కేసుల గురించి సిఎం రేవంత్ రెడ్డికి సీపీ ఎం శ్రీనివాస్ వివరించారు.

## అండర్ పాస్ రోడ్లకు సహకరించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కోరిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణం లో కొన్ని గ్రామాలకు వెళ్లేందుకు కేవలం రోడ్డు దాటడానికి 5 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వస్తుందని, హైవేలకు సంబంధించి అండర్‌పాస్‌లు ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం ఢిల్లీలో కేంద్ర జాతీయ రహదారుల మంత్రి నితిన్ గట్కారీని ఎంపీ శబరి ఆయన కార్యాలయంలో కలిసి విన్నవించారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారుల పనులు వేగవంతం చేసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సహకరించగలర ఆమె కోరారు. నంద్యాల జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణం పనుల పురోగతి, భూసేకరణ, రైతుల నష్టపరిహారం సమస్యలు కూడా కేంద్ర జాతీయ రహదారుల మంత్రి నితిన్ గట్కారి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

# పెద్దపల్లిలో ముందస్తు అరెస్టు

**హైదరాబాద్, డిసెంబర్ 4:** సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో ముందస్తు అరెస్టులు చేస్తున్నారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్‌తో పాటు మరో 20 మందిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పెండింగ్ బిల్లులపై స్పష్టమైన హామీ ఇవ్వకుంటే ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటామని తాజా మాజీ సర్పంచ్‌ల జేఏపీ హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జేఏసీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌తో పాటు మరో 15 మందిని అరెస్టు చేశారు. అలాగే బీఆర్ఎస్వీ జిల్లా కన్వీనర్ కొయ్యాడ సతీశ్‌తో పాటు మరో 20 మంది విద్యార్థి నాయకులను పెద్దపల్లిలో అరెస్టు చేశారు. రామగుండంలో పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లను అరెస్టు చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

# బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న అకృత్యాలను తక్షణమే ఆపాలి

**- ఇస్కాన్ సన్యాసి చిన్మోయ్ కృష్ణదాస్ ను విముక్తి కల్పించండి**
**- హిందూ ఐక్య వేదిక**
**- కలెక్టర్ కు వినతిపత్రం అందజేత**





**సిద్దిపేట :**
బంగ్లాదేశ్ లోని హిందువులు, ఇతర మైనార్టీలందరిపై ఇస్లామిక్ ఛాందసవాదుల మహిళలపై దాడులు, హత్యలు, దోపిడీలు, దహనాలు, అమానవీయ దౌర్జన్యాలు అత్యంత ఆందోళనకరమైనవని, బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న అకృత్యాలను తక్షణమే ఆపాలని హిందూ ఐక్య వేదిక సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత బంగ్లాదేశ్ ప్రభుత్వం, ఇతర ఏజన్సీలు దానిని ఆపడానికి బదులుగా కేవలం మూగ ప్రేక్షకులుగా మారాయన్నారు. బలవంతం వల్ల బంగ్లాదేశ్ లోని హిందువుల స్వీయ రక్షణ కోసం ప్రజాస్వామ్య మార్గాల ద్వారా లేవనెత్తిన గొంతును అణచివేసేందుకు వారిపై అన్యాయం, అణచివేత కొత్త శకం ఆవిర్భవిస్తున్నట్లు కనిపిస్తున్నదన్నారు. శాంతి యుత నిరసనల్లో హిందువులకు నాయకత్వం వహిస్తున్న ఇస్కాన్ సన్యాసి చిన్మోయ్ కృష్ణదాస్ ను బంగ్లాదేశ్ ప్రభుత్వం జైలుకు పంపడం అన్యాయమన్నారు. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న అకృత్యాలను తక్షణమే ఆపి, చిన్మోయ్ కృష్ణదాస్ ను జైలు నుండి విడుదల చేయాలని మెదక్ హిందూ ఐక్య వేదిక పక్షాన బంగ్లాదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ క్లిష్ట సమయంలో భారతదేశం, గ్లోబల్ కమ్యూనిటీ సంస్థలు బంగ్లాదేశ్ బాధితులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ రంగతిరుదాస్, వీరశైవ బలిజ సంఘం, వికాస తరంగానికి సంఘం, భగవత్ గీత్ సంఘం, వికాస తరంపరని సంఘం, బార్ అసోసియేషన్, రామచంద్ర మిషన్, వనవాస సంఘం సుంద, సుందర సంతు సంఘం, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## - మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్
## - హుస్నాబాద్ లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రోశయ్య వర్ధంతి వేడుకలు




**సిద్దిపేట :**
రాజకీయాల్లో రోశయ్యది విశిష్టమైన వ్యక్తిత్వమని, ఎవరైనా రాజకీయాల్లో ఎదగాలని అనుకుంటే రోశయ్య ఆదర్శమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మూడవ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద రోశయ్య చిత్రపటానికి మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలపై మాటల తూటాలు పేల్చడంలో రోశయ్య దిట్ట అని, దూరదృష్టి తో ఆలోచనలు చేయడంలో రోశయ్య నిష్ణాతులు అని అన్నారు. వారి లాగే శ్రమపడే విధానం, సమస్య స్ఫూర్తి, ఆర్థిక పరిపుష్టి ఉంటే జీవితంలో ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, కౌన్సిలర్లు, ఆర్డీవో, తహశీల్దార్, ఇతర ముఖ్య నేతలు, ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





**నంగునూరు, డిసెంబర్ 4** అధికారులు రైతులను ఆయిల్ ఫామ్ సాగు చేసేలా ప్రోత్సహించాలని రాష్ట్ర హర్టికల్చర్ డైరెక్టర్ షేక్ యాసమీన్ భాష అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట్ట గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని బుధవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాక్టరీ పనుల పురోగతి పైన, అదేవిధంగా సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసేలా ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల అధికారులు ఎమ్మార్వో సరిత, ఎంపీడీవో లక్ష్మప్ప, పలువురు అధికారులు రైతులు, తదితరులు అన్నారు.



## - గుర్రాలగొంది మాజీ సర్పంచ్ ఆంజనేయులు,మాజీ ఎంపీటీసీ హరీశ్
## - సిద్దిపేట ఆర్టీసీ డిపో ఎదుట గ్రామస్తుల బైఠాయింపు
## - పోలీసులకు, గ్రామస్తులకు స్వల్ప వాగ్వాదం
## - న్యాయం చేస్తామని పోలీసుల హామీ

**సిద్దిపేట :** ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో తీవ్ర గాయాలకు గురైన తమ గ్రామస్తులకు న్యాయం చేయాలని గుర్రాలగొంది మాజీ సర్పంచ్ ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి హరీష్, మండల నాయకులు ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం మల్యాల చౌరస్తా వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ముగ్గురు తీవ్ర గాయాల పాలయ్యారు. ఇద్దరు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుండగా మరొకరికి తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రులకు న్యాయం చేయాలని గ్రామస్తులంతా కలిసి బుధవారం సిద్దిపేట బస్సు డిపోకు వెళ్లగా వారికి ఎలాంటి భరోసా ఇవ్వకపోవడంతో గ్రామస్తులతో కలిసి డిపో ఎదుట వారు బైఠాయించారు. విషయం తెలుసుకున్న వన్ టౌన్ పోలీసులు అక్కడకు చేరుకొని ధర్నా విరమింప చేసే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంలో పోలీసులకు, గ్రామస్తులకు మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. పోలీసులు న్యాయం చేస్తామని సర్ది చెప్పడంతో వారు ధర్నా విరమించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. బాధితులకు న్యాయం చేయాలని డిపో మేనేజర్ ను అడిగితే అది ఎయిర్ విత్ బస్సు అని, ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకోవాలని అంటున్నాడని తెలిపారు. గాయాల పాలైన వారు కనీసం చికిత్స కూడా చేసుకోలేని స్థితిలో ఉన్నారని, వారికి బస్సు ఓనర్ లేదా ఆర్టీసీ యాజమాన్యం చికిత్స చేయించాలని కోరారు. వారికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని హెచ్చరించారు.

## - సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



**చేర్యాల, డిసెంబర్ 4**
చేర్యాలను ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని చేర్యాల ప్రాంత ప్రజల ఆకాంక్ష ను కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేయడం సరైంది కాదని చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించకుండా ప్రభుత్వం,స్థానిక నాయకులు లోపాయి కారీగా ఏకమై అధికార కాంగ్రెస్ పార్టీ జేఏసీ పేరుతో కాలయాపన చేయడానికే మరియు నామినేట్ పదవుల పొందడానికే పాకులాడుతున్నారు తప్పా రెవెన్యూ డివిజన్ సాధన కోసం కాదని వారు వ్యవహరించే తీరులో అర్థమవుతున్నదని దీనిని చేర్యాల ప్రాంత ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు,ప్రజాసంఘాలు ఎండగట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం రోజున చేర్యాల సిపిఎం కార్యాలయంలో శెట్టిపల్లి సత్తిరెడ్డి అధ్యక్షతన చేర్యాల ప్రాంత జిల్లా కమిటీ సభ్యుల, మండల కార్యదర్శుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆముదాల మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ చేర్యాల ప్రాంత ప్రజల ఆకాంక్ష ను నీరుగార్చే విధంగా అధికార కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్నదని ఎన్నికలలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానాన్ని మరిచిపోయి వ్యవహరించడం సరైంది కాదని, దీనికి తోడు ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులు ఇదే అదునుగా తీసుకొని అధికార పార్టీ జేఏసీగా ఏర్పడి ఎవరికి వారు తమ సొంత ప్రయోజనం కాపాడుకోవడం కోసం రాబోయే రోజుల్లో నామినేట్ పదవులను పొందే స్వార్థ బుద్ధి తో వ్యవహరించుతున్నారు తప్పా రెవెన్యూ డివిజన్ సాధించాలని చిత్తశుద్ధితో కాదని అర్థమవుతున్నదని చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధించే అంశంలో సిపిఎం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని సిపిఎం నిర్వహించే పోరాటాల్లో ప్రతిపక్ష పార్టీలు కలిసి రావాలని పైరవీలతో రెవెన్యూ డివిజన్ ఎప్పుడు సాధించుకోలేమని ఇందుకు ప్రతిపక్ష పార్టీల తో, ప్రజా సంఘాలతో ఉమ్మడి పోరాటమే మార్గమని ఈ పోరాటాల్లో ప్రతిపక్ష పార్టీలు ప్రజలు ప్రజాసంఘాలు చేర్యాల ప్రాంతం మేధావులు కలిసి రావాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో,బద్దిపడిగా కృష్ణారెడ్డి,ఆత్తిని శారద,సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, కొమరవెల్లి మండల కార్యదర్శి తాడూరు రవీందర్, మద్దూరు మండల కార్యదర్శి ఎండి షఫీ, దూల్మిట్ట మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకోడూరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అరవింద్



**చిన్నకోడూరు, డిసెంబర్ 4**
చిన్నకోడూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అరవింద్ ఎన్నికయ్యారు.బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చక్రధర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

# ఢిల్లీ వాసులకు కాస్త ఉపశమనం.. మెరుగుపడిన గాలి నాణ్యత



హైదరాబాద్:గత కొన్ని రోజులుగా తీవ్ర వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అయిన ఢిల్లీ వాసులకు కాస్త ఉపశమనం లభించింది. రాజధాని ప్రాంతంలో బుధవారం గాలి నాణ్యత కాస్త మెరుగుపడింది.కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. బుధవారం ఉదయం 8 గంటల సమయంలో ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 211గా నమోదైంది. దీన్ని మోడరేట్ కేటగిరీ కింద సూచిస్తారు. కాగా, 20 రోజుల క్రితం ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 500 మార్క్‌ను తాకి ప్రమాదకర స్థాయిలో నమోదైన విషయం తెలిసిందే. ఆ తర్వాత కాస్త తగ్గుతూ వచ్చింది. ఈ వారం మరింత తగ్గుముఖం పట్టింది. ఆదివారం 285, సోమవారం 273గా నమోదైన ఏక్యూఐ లెవల్స్.. మంగళవారం 268 వద్ద నిలిచిన విషయం తెలిసిందే. ఇవాళ ఇంకాస్త మెరుగుపడటంతో రాజధాని వాసులు ఊపిరి పీల్చుకుంటున్నారు.

మరోవైపు ఢిల్లీలో ఇవాళ కనిష్ట ఉష్ణోగ్రతలు 12 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. సీజన్ సగటు కంటే 2.5 డిగ్రీలు ఎక్కువగా నమోదైనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఇవాళ ఉదయం 8:30 గంటల సమయంలో ఢిల్లీలో తేమ స్థాయి 68 శాతంగా ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు దాదాపు 27 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.

# తిరుమలలో భక్తుల రద్దీ సాధారణం..శ్రీవారి ఆదాయం రూ. 3.32 కోట్లు



**తిరుమల :** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఒక కంపార్టుమెంట్‌లో మాత్రమే వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 60,301 మంది భక్తులు దర్శించుకోగా 20,222 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.32 ఆదాయం వచ్చిందన్నారు.పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలుతిరుపతి తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఏడో రోజు బుధవారం అమ్మవారు గోవర్ధనగిరిధారియైన శ్రీ కృష్ణుని అలంకారంలో సూర్యప్రభ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించారు.

# గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా దానకిశోర్.. ఉత్తర్వులు జారీ



హైదరాబాద్:రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా దాన కిశోర్ నియమితులయ్యారు. ఇప్పటివరకు ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న బుర్రా వెంకటేశం వీఆర్ఎస్ తీసుకోవడంతో ఖాళీ ఆయన స్థానంలో దాన కిశోర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా దాన కిశోర్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# మహారాష్ట్ర కొత్త సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్.. ప్రమాణం.. అధికారిక ప్రకటన



హైదరాబాద్:మహారాష్ట్ర సీఎం అభ్యర్థిపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. అందరూ ఊహించినట్టుగానే బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్‌నే మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా ఖరారు చేశారు. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్ బుధవారం అధికారికంగా ప్రకటించారు. బుధవారం ఉదయం జరిగిన బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో.. సీఎంగా ఫడ్నవీస్ పేరును ప్రతిపాదించగా.. ఏకగ్రీవంగా ఆమోదించారు. రేపు (డిసెంబర్ 5న) ముంబై ఆజాద్ మైదాన్‌లో ఆయన సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు వెల్లడించారు. సీఎంతోపాటు ఇద్దరు ఉపముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం ఉంటుందని స్పష్టం చేశారు. అజిత్ పవార్‌తోపాటు ఏక్‌నాథ్ షిండే డిప్యూటీ సీఎంలుగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు సమాచారం. షిండేకు మరిన్ని కీలక పదవులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఇక మహాయుతి నేతలు ఇవాళ మధ్యాహ్నం 3:30 గంటలకు గవర్నర్‌ను తెలిసింది.

# తిరుచానూరులో వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు.. సూర్యప్రభ వాహనంపై పద్మావతి దర్శనం



**తిరుపతి :** తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఏడో రోజు బుధవారం అమ్మవారు గోవర్ధనగిరిధారియైన శ్రీ కృష్ణుని అలంకారంలో సూర్యప్రభ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించారు.ఉదయం 8 నుంచి 10 గంటల వరకు వాహనసేవ కొనసాగగా భక్తులు అడుగడుగునా నారికేళం, కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. సూర్యప్రభ వాహనంలో అమ్మవారి దర్శనం ఆరోగ్యం, ఐశ్వర్యం, సత్సంతానం, సుజ్ఞానం మొదలైన ఫలాలను పరిపూర్ణంగా ప్రసాదిస్తుందని అర్చకులు తెలిపారు. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు పద్మావతి అమ్మవారు చంద్రప్రభ వాహనంపై ఊరేగి భక్తులను అనుగ్రహించనున్నారు. వాహనసేవల్లో తిరుమల పెద్ద జీయ్యంగార్, చిన్న జీయ్యంగార్, ఈవో శ్యామలరావు, జేఈవో వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవో గోవిందరాజన్, పాల్గొన్నారు.

# శబ్ద కాలుష్యం వెదజల్లే బైకులపై సిరిసిల్ల పోలీసులు కొరడా, 72 బైక్ సైలెన్సర్‌ల ధ్వంసం

వింత వినూత్న కార్యక్రమాలతో ఫ్రెండ్లీ పోలీస్ తో ముందుకు పోతున్న రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు బైకులు చేసే ధ్వని కాలుష్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో సిరిసిల్ల, వేములవాడ లో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా పోలీస్ సైరన్ ఉపయోగించిన మూడు వాహనాలతోపాటు సైలెన్సర్ లను వినియోగిస్తున్న 72 బైక్ లను పట్టుకున్నారు.బైక్ ల నుంచి సైలెన్సర్లను తొలగించి రోడ్డుపై వరుసక్రమంలో పెట్టి రోడ్డు రోలర్ తో తగ్గించి ధ్వంసం చేశారు. పోలీస్ సైరన్ పెట్టుకున్న మూడు వాహనాలను సీజ్ చేసి వాహనం యాజమానులపై కేసు నమోదు చేశారు.నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు..ఎస్పీ అఖిల్ మహాజన్నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేసి చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ అఖిల్ మహజన్ తెలిపారు. బైక్ ల సౌండ్ లపై గత రెండు నెలల నుండి వస్తున్న ఫిర్యాదుల మేరకు స్పెషల్ డ్రైవ్ చేపట్టామని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరీత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో



పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.ధ్వని కాలుష్యం సృష్టిస్తూ తిరుగుతున్న వాహనాలపై ఎవరు ఫిర్యాదు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వాహనదారులు ప్రవర్తించకూడదని, వాహనాల సైలెన్సర్లను చేంజ్ చేస్తూ ధ్వని కాలుష్యం సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

పోలీస్ సైరన్ చర్యలు..నిబంధనలు విరుద్ధంగా వాహనాలకు పోలీస్ సైరన్లు బిగిస్తే వాహనాలు సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. పోలీస్ సైరన్లు బిగించిన 10 వాహనాలపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయడం జరిగిందన్నారు. వాహనాలకు సైలెన్సర్ మార్పు చేసి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న వారి సమాచారం సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్.ఐ 8712656441 , వేములవాడ ట్రాఫిక్ ఎస్.ఐ 8712656440 కి సమాచారం ఇవ్వాలని కోరారు. వాహనాలు దగ్ధం చేసిన నిందితుడు అరెస్టు..సిరిసిల్ల పెద్దూర్ డబుల్ బెడ్ రూమ్ హౌసెస్ ముందు పార్క్ చేసిన నాలుగు మోటర్ సైకిల్స్ పై పెట్రోల్ పోసి దగ్ధం చేసిన నిందితుడిని పోలీసులు గుర్తించారు.

అదే ప్రాంతంలో నివాసం ఉండే ఆకారం బాలయ్య బైకుల దగ్గానికి పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు. అతన్ని అరెస్టు చేసే రిమాండ్ కు తరలించినట్లు ప్రకటించారు. రెండు గంటల వ్యవధిలోని సీసీ కెమెరాల సహాయంతో హ్యూమన్ ఇంటలిజెన్స్ ఉపయోగించి నిందితుడిని గుర్తించినట్లు తెలిపారు

# భారత్ ఎలక్ట్రానిక్స్ మచిలీపట్నంలో ఇంజనీర్ ఉద్యోగాలు




హైదరాబాద్: ప్రభుత్వ రక్షణశాఖకు చెందిన నవరత్న కంపెనీ భారత్ ఎలక్ట్రానిక్స్ మచిలీపట్నంలో ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా మచిలీపట్నంలో బెల్ పరిశ్రమను కేంద్రం ఏర్పాటు చేస్తోంది. రక్షణ రంగ అవసరాల కోసం ఎలక్ట్రానిక్ ఉపకరణాలను తయారు చేయనున్నారు. ఈ సంస్థలో ఇంజనీర్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదలైంది.బెల్‌లో ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎలక్ట్రానిక్స్ విభాగంలో 8 ఖాళీలను భర్తీ చేస్తారు. మెకానికల్ విభాగంలో 12 పోస్టులను భర్తీ చేస్తారు. తాత్కాలిక పద్ధతిలో ఈ ఉద్యోగాలను భర్తీ చేస్తారు. నెలకు రూ.40వేల వేతనం చెల్లిస్తారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు కనీసం రెండేళ్ల అనుభవం కలిగి ఉండాలి.దరఖాస్తుదారులు గరిష్ఠంగా 32ఏళ్లలోపు వయస్సులై ఉండాలి. ఓబీసీ అభ్యర్థులకు 35, ఎస్సీ,ఎస్టీలకు 37ఏళ్ల వరకు సడలింపు ఇస్తారు. మొత్తం ఉద్యోగాల్లో అన్ రిజర్వ్‌డ్ క్యాటగిరీలో 8, ఈడబ్ల్యూఎస్‌లో 2, ఓబీసీలో 5, ఎస్సీలో 3, ఎస్టీలకు 2 పోస్టులు ఉన్నాయి. 40శాతం కంటే వైకల్యం ఉన్న వికలాంగులకు పదేళ్ల సడలింపు ఇస్తారు. విద్యార్హతలు... ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్ పోస్టులకు దరఖాస్తు చేసే అభ్యర్థులు నాలుగేళ్ల బిఇ, బిటెక్ ఇంజనీరింగ్ డిగ్రీలను ఎలక్ట్రానిక్స్, ఈసీఈ, టెలి కమ్యూనికేషన్స్, డిగ్రీలను కలిగి ఉండాలి. మెకానికల్ ఇంజనీర్ పోస్టులకు బిఇ, బిటెక్, బిఎస్సీ ఇంజనీరింగ్ మెకానికల్ విభాగంలో గుర్తింపు పొందిన యూనివర్శిటీలో పూర్తి చేసి ఉండాలి. పార్ట్ టైమ్, దూర విద్యలో కోర్సులు పూర్తి చేసిన వారు అర్హులు కాదు.ఎంపికైన అభ్యర్థులకు గరిష్ఠంగా నాలుగేళ్ల వరకు కొనసాగిస్తారు. వ్యక్తిగత పనితీరు ఆధారంగా నాలుగో ఏడాది కొనసాగింపు ఉంటుంది. మొదటి ఏడాది రూ.40వేలు, రెండో ఏడాది రూ.45వేలు, మూడో ఏడాది రూ.50వేలు, నాలుగో ఏడాది రూ.55వేల వేతనం చెల్లిస్తారు. నాలుగేళ్ల పాటు బెల్‌లో ఇంజనీర్లుగా పనిచేసిన వారికి నాలుగో ఏడాది ఏడాదికి రూ.25వేల చొప్పున నాలుగేళ్లకు లక్ష రుపాయల బోనస్ చెల్లిస్తారు. ఎంపికైన అభ్యర్థులకు రూ12వేల వార్షిక అలవెన్సు కూడా చెల్లిస్తారు. ఎంపికైన అభ్యర్థులు మచిలీపట్నం వెలుపల పనిచేయాల్సి ఉంటుంది.ఆసక్తి కలిగిన అభ్యర్థులు దిగువ లింక్ ద్వారా గూగుల్ ఫార్మ్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.దరఖాస్తు చేయడానికి డిసెంబర్ 12వ తేదీ వరకు గడువు ఉంది.ఎంపికలు ఇలా...బెల్ ఇంజనీర్ ఉద్యోగాలకు రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎలక్ట్రానిక్స్ పోస్టులకు డిసెంబర్ 14వ తేదీ ఉదయం 9.30 గంటలకు వ్రాత పరీక్ష నిర్వహిస్తారు. ఈ పరీక్షను విజయవాడలోని పీవీపీ సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నిర్వహిస్తారు. ప్రాజెక్టు ఇంజనీర్ మెకానికల్ పోస్టులకు ఉదయం 11.30గంటలకు రాత పరీక్ష నిర్వహిస్తారు.పరీక్షలో సంబంధిత సబ్జెక్టుకు సంబంధించిన అంశాలపై ప్రశ్నలు ఉంటాయి. 90నిమిషాల వ్యవధిలో 85 ప్రశ్నలకు మల్టిపుల్ ఛాయిస్ సమాధానాలు రాయాల్సి ఉంటుంది. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కోత విధిస్తారు. పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా 1:5 రేషియోలో ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు.

దరఖాస్తుతో పాటు రూ.472 పరీక్ష ఫీజు చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ వికలాంగులకు ఫీజు మినహాయింపు ఉంటుంది. బెల్ ఇంజనీర్ ఉద్యోగాలకు పరీక్ష ఫీజు చెల్లించడానికి

# ఫార్మాసిస్ట్ రాత పరీక్ష ప్రిలిమినరీ కీ విడుదల రెస్పాన్స్ షీట్

హైదరాబాద్:తెలంగాణ వైద్యారోగ్యశాఖలో ఫార్మాసిస్ట్ గ్రేడ్2 పోస్టులను భర్తీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలనే రాత పరీక్షలు పూర్తి అయ్యాయి. అయితే ఇందుకు సంబంధించిన ప్రాథమిక కీలను వైద్య, ఆరోగ్య సేవల రిక్రూట్‌మెంట్ బోర్డు విడుదల చేసింది. అంతేకాకుండా అభ్యర్థుల రెస్పాన్స్ షీట్లను కూడా వెబ్ సైట్ లో ఉంచింది.ప్రాథమిక కీపై అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 5వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు పంపాలని అధికారులు తెలిపారు. అభ్యంతరాలకు సంబంధించిన డాక్యుమెంట్లను కూడా అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆన్ లైన్ లోనే చేయాలని అధికారులు స్పష్టం చేశారు.ఫార్మాసిస్ట్ గ్రేడ్-2 పోస్టుల భర్తీకి నవంబర్ 30వ తేదీన పరీక్ష నిర్వహించారు. 732 పోస్టులకు 27,101 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. 24,578 మంది(90.69 శాతం) హాజరయ్యారు.ప్రిలిమినరీ కీ ఇలా డౌన్లోడ్ చేసుకోండి:అభ్యర్థులు ముందుగా వెబ్ సైట్ లోకి వెళ్లాలి.హోం పేజీలో కనిపించే ఇక్కడ మూడు ఆప్షన్లు కనిపిస్తాయి. ఇందులో మాస్టర్స్ క్వశ్చన్స్ అండ్ కీ పై క్లిక్ చేయాలి.మీ హాల్ టికెట్ నెంబర్, మెయిల్ ఐడీ, పుట్టిన తేదీ వివవరాలను ఎంట్రీ చేయాలి.గేట్ డిటేయల్స్ పై క్లిక్ చేస్తే కీ ఓపెన్ అవుతుంది.ప్రింట్ లేదా డౌన్లోడ్ ఆప్షన్ పై నొక్కి కాపీని పొందవచ్చు.రెస్పాన్స్ షీట్లను ఇలా పొందండి ఫార్మాసిస్ట్ పరీక్ష రాసిన అభ్యర్థులు ముందుగావెబ్ సైట్ లోకి వెళ్లాలి.హోం పేజీలో కనిపించే ఇక్కడ మూడు ఆప్షన్లు కనిపిస్తాయి. ఇందులో రెస్పాన్స్ షీట్స్ ఆప్షన్ పై నొక్కాలి.మీ హాల్ టికెట్ నెంబర్, మెయిల్ ఐడీ, పుట్టిన తేదీ వివవరాలను ఎంట్రీ చేయాలి.గేట్ రెస్పాన్స్ షీట్ పై క్లిక్ చేస్తే కీ ఓపెన్ అవుతుంది.ప్రింట్ లేదా డౌన్లోడ్ ఆప్షన్ పై నొక్కి కాపీని పొందవచ్చు.వైద్యారోగ్య మొదట ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం 633 ఫార్మాసిస్ట్ ఉద్యోగాలను భర్తీ




చేస్తామని పేర్కొంది. ఆ తర్వాత మరో 99 ఫార్మాసిస్ట్ పోస్టులను కూడా భర్తీ చేయాలని నిర్ణయించింది. దీంతో మొదట ఇచ్చిన నోటిఫికేషన్ లోనే వీటిని చేరుస్తూ మరో చేసింది.

# తిరుమలను దర్శించుకున్న ఇస్రో బృందం.. మరి కొద్ది నిమిషాల్లో షార్ నుంచి రాకెట్ ప్రయోగం

**తిరుమల :** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో బుధవారం సాయంత్రం 4.08 గంటలకు నెల్లూరు జిల్లా, శ్రీహరికోట అంతరిక్ష రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి పిఎస్ఎల్వి సి 59 రాకెట్‌ని ప్రయోగించనుంది. ఈ సందర్భంగా ఇస్రో టీం శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుంది. రాకెట్ నమూనాను స్వామివారి పాదాల చెంత ఉంచి ఆశీస్సులు పొందారు.పీఎస్ఎల్వీ సీ 59



రాకెట్‌లో ప్రోబా-3 మిషన్ ఉంది. ఈ ప్రయోగం ద్వారా 550 కేజీల బరువున్న శాటిలైట్లను భూ కక్ష్యలో ప్రవేశపెట్టబోతున్నారు. రాకెట్ ప్రయోగంలో 4 దశలుంటాయి. రాకెట్ సహా మొత్తం 320 టన్నులను నింగిలోకి పంపబోతున్నారు. ప్రోబా-3 మిషన్ యూరోపియన్ స్పేస్ ఏజెన్సీది. ఈ ప్రయోగం ద్వారా 61వ పిఎస్ఎల్వి రాకెట్‌ని ఇస్రో నింగిలోకి పంపబోతోంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

# కళ్లు ఎప్పటికీ ఆరోగ్యంగా ఉండాలంటే మీ దినచర్యలో ఈ మార్పులు చేసుకోండి..!

**హైదరాబాద్:** పూర్వ కాలంలో మన పెద్దలు 90 ఏళ్లు వచ్చినా కంటి చూపులో ఏమాత్రం తేడా ఉండేది కాదు. కానీ ప్రస్తుతం చిన్నతనం నుంచే కళ్లద్దాలను వాడాల్సిన దుస్థితి నెలకొంది. దీనికి అనేక కారణాలు ఉంటున్నాయి. మారిన జీవనశైలి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ముఖ్యంగా కంప్యూటర్లు, ఫోన్లు, టీవీ తెరలను అధికంగా చూడడం, పోషకాహార లోపం వల్లే చాలా మంది కంటి చూపు సమస్యను ఎదుర్కొంటున్నారు. అలాగే చాలా మందికి కళ్లకు సంబంధించిన సమస్యలు వస్తున్నాయి. ఇక 40 ఏళ్ల వయస్సు దాటితే చాలా మందికి కళ్లలో శుక్లాలు వస్తున్నాయని కంటి వైద్యులు చెబుతున్నారు. అయితే రోజువారి దినచర్యలో భాగంగా కొన్ని జాగ్రత్తలను పాటిస్తుంటే దాంతో కళ్లను సురక్షితంగా ఉంచుకోవచ్చు. కళ్లలో శుక్లాలు ఏర్పడకుండా ఉంటాయి. అలాగే కంటి చూపు మెరుగు పడుతుంది. ఇక ఆ జాగ్రత్తలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.పోషకాలు..కంటి చూపు లోపించేందుకు, కళ్ల సమస్యలు వచ్చేందుకు ముఖ్య కారణం పోషకాహార లోపమే. కనుక పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను తరచూ తీసుకుంటుండాలి. ముఖ్యంగా విటమిన్లు ఎ, సి, ఇలతోపాటు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే



ఆహారాలను కూడా తినాలి. క్యారెట్లు, ఆకు పచ్చని కూరగాయలు, ఆకుకూరలు, చేపలను తరచూ తింటుంటే పైన చెప్పిన పోషకాలు అన్నీ లభిస్తాయి. దీంతో కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది.కంప్యూటర్ల ఎదుట కూర్చునే వారు..కంప్యూటర్ల ఎదుట గంటల తరబడి పనిచేసేవారికి ఈ టిప్ ఎంతగానో ఉపయోగపడుతుంది. కంప్యూటర్ల ఎదుట కూర్చునే వారు ప్రతి 20 నిమిషాలకు ఒకసారి 20 అడుగుల దూరంలో ఉండే ఏదైనా వస్తువును కనీసం 20 సెకన్ల పాటు చూడాలి. దీన్నే 20-20-20 టెక్నిక్ అంటారు. ఈ చిట్కా వల్ల కళ్లపై పడే ఒత్తిడి తగ్గుతుంది. దీంతో కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. బయట ఎండలో ఎక్కువగా తిరిగేవారు కళ్లకు రక్షణ ఏర్పాటు చేసుకోవాలి. ఇందుకు గాను కూలింగ్ గ్లాసెస్‌ను ఉపయోగించాలి. ఇవి అతినీలలోహిత కిరణాల ప్రభావం కళ్లపై పడకుండా కళ్లను రక్షిస్తాయి. దీంతో కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు దెబ్బతినకుండా ఉంటుంది.కంటి పరీక్షలు..ప్రతి ఏడాది కచ్చితంగా కంటి వైద్యులను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. సాధారణంగా వయస్సు మీద పడే కొద్దీ కళ్లలో శుక్లాలు వంటివి వస్తుంటాయి. కంటి చూపు కూడా మందగిస్తుంది. అలాగే గ్లకోమా వచ్చే అవకాశాలు ఉంటాయి. కనుక ఏడాదికి ఒకసారి అయినా సరే ఈ టెస్టులను చేయించుకోవాలి. ఏదైనా సమస్య ఉన్నట్లు తేలితే వెంటనే చికిత్స తీసుకోవాలి. దీంతో కళ్లను ఆరోగ్యగంగా, సురక్షితంగా ఉంచుకోవచ్చు. రాత్రిపూట నిద్రకు ముందు చాలా మంది ఫోన్లను ఎక్కువగా చూస్తుంటారు. చీకట్లో ఫోన్ చూడడం వల్ల ఫోన్ వెలుతురు కళ్లపై పడి కళ్లు ఒత్తిడికి గురవుతాయి. దీంతో కళ్లలోని ద్రవం ఆవిరై పోతుంది. కళ్లు పొడిబారి దురద పెడతాయి. కనుక కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే రాత్రి పూట ఫోన్లను తక్కువగా వాడాలి. లేదా పూర్తిగా మానేయాలి. ఇలా పలు జాగ్రత్తలను పాటించడం వల్ల కళ్లను ఎల్లవేళలా సురక్షితంగా ఉంచుకోవచ్చు.

# గోల్డెన్ టెంపుల్ గేటు వద్ద మాజీ సీఎం సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై కాల్పులు..

**అమృత్‌సర్:** పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఉన్న స్వర్ణ దేవాలయం గేటు వద్ద ఇవాళ ఉదయం సేవలో భాగంగా విధులు నిర్వహిస్తున్న ఆ రాష్ట్ర మాజీ సీఎం సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై కాల్పులు జరిగాయి. సిక్కు మత పెద్దలు వేసిన శిక్షలో భాగంగా సుఖ్‌బీర్ సింగ్.. స్వర్ణదేవాలయం గేటు వద్ద డ్యూటీ నిర్వహిస్తున్నారు. మెడలో ఫలక, చేతిలో బల్లెముతో .. మంగళవారం కూడా సుఖ్‌బీర్ సింగ్ విధులు చేపట్టారు. కాల్పులు జరపబోయిన షూటర్‌ను పట్టుకున్నారు. బాదల్‌తో పాటు గేటు వద్ద ఉన్న శిరోమణి నేతలు ఆ షూటర్‌ను అడ్డుకున్నారు. కొన్ని బుల్లెట్లు ఫైర్ అయ్యాయి. అయితే అదృష్టవశాత్తు సుఖ్‌బీర్‌కు ఏమీ కాలేదు. నెమ్మదిగా నడుచుకుంటూ వచ్చిన ఓ వ్యక్తి.. సుఖ్‌బీర్ దగ్గరకు రాగానే ప్యాంటులో నుంచి రివాల్వర్ తీసి ఫైర్ చేశాడు. ఈ ఘటనకు చెందిన వీడియో రిలీజ్ చేశారు.శిరోమణి అకాలీ దళ్ నేత



సుఖ్‌బీర్ సింగ్ బాదల్.. మంగళవారం కూడా గోల్డెన్ టెంపుల్ గేటు వద్ద సేవాదార్ డ్యూటీ నిర్వహించారు. మతపరమైన శిక్షకు సంబంధించిన ఫలకను మెడలో వేసుకున్న ఆయన..

మరికొంత మంది నేతలతో కలిసి డ్యూటీ చేశారు. శ్రీ అకాల్ తక్త్ సాహిబ్ కింద ఆయనకు ఆ శిక్షను ఖరారు చేశారు. సాద్ నేత సుఖ్‌దేవ్ సింగ్ దిండ్సా కూడా మెడలో ఫలకను, చేతిలో బల్లాన్ని పట్టుకుని.. గేటు వద్ద సెంట్రీ విధులు నిర్వహించారు. సేవ చేయాలన్న ఆదేశం ఇచ్చారని,

ఇది దేవుడు ఇచ్చిన ఆదేశంగా భావిస్తానని, అకాల్ తక్త్‌లో భాగంగా ఇది జరిగిందని, గేటు వద్ద కూర్చుంటానని, లంగర్‌లో కూడా సేవ చేయనున్నట్లు సుఖ్‌బీర్ బాదల్ తెలిపారు.సుఖ్‌బీర్ మతపరమైన ఉల్లంఘనలకు పాల్పడినట్లు సిక్కు పెద్దలు ఇటీవల తీర్మాని ంచారు. టంకయ్యగా ఆయనకు ముద్ర వేశారు. దీంతో శిక్షలో భాగంగా సుఖ్‌బీర్ స్వర్ణదేవాలయం గేటు వద్ద సేవలో పాల్గొ న్నారు.ఫైరింగ్‌కు పాల్పడిన నిందితుడిని నారాయణ్ సింగ్ చౌ రాగా గుర్తించారు. అతను గురుదాస్‌పూర్ జిల్లాకు చెందిన వ్యక్తి.

# ఓరుగల్లులో ఈఫిల్ టవర్.. ఫారిన్ అందాలతో వరంగల్ ట్రై సిటీకి కొత్త కళ


**హైదరాబాద్:** వరంగల్ నగరాన్ని స్మార్ట్ సిటీగా డెవలప్ చేయడంలో భాగంగా నగరానికి అదనపు ఆకర్షణను అందించేందుకు టూరిస్టులను ఆకట్టుకునేలా జంక్షన్లను తీర్చి దిద్దుతున్నారు. పారిస్ లో ప్రముఖ టూరిస్ట్ స్పాట్ అయిన ఈఫిల్ టవర్ ను హనుమకొండ బాలసముద్రంలో ఏర్పాటు చేయగా.. ఇప్పుడది సిటీకి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. దీంతో సిటీ అందాలను చూసేందుకు వచ్చే జనాలు పనిలో పనిగా దీనిని చూసేందుకు తరలి వస్తున్నారు. వివిధ శుభకార్యాలకు నిర్వహించే ఫొటో షూట్ లలో ఈఫిల్ టవర్ భాగం చేసుకుంటున్నారు.కొద్దిరోజుల కిందటే ఈఫిల్ టవర్ ను ఇక్కడ ఏర్పాటు చేయగా.. సోమవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దానిని అధికారికంగా ప్రారంభించారు. దీంతో అక్కడ సందడి నెలకొంది. కేవలం ఈఫిల్ టవర్ మాత్రమే కాకుండా నగరంలోని మరికొన్ని జంక్షన్లను కూడా ఫౌంటేన్లు, వివిధ ఆకారాలతో అందంగా తీర్చిదిద్దుతున్నారు.వరంగల్ సిటీకి స్పెషల్ అట్రాక్షన్‌స్మార్ట్ సిటీ పనుల్లో భాగంగా వరంగల్ ట్రై సిటీకి కొత్త అందాలను పరిచయం చేస్తున్నారు. ఇందులో భాగంగానే హనుమకొండ బాలసముద్రంలో 30 అడుగుల



ఈఫిల్ టవర్ ను ఏర్పాటు చేశారు. నిజమైన ఈఫిల్ టవర్ పారిస్ నగరంలో ఉండగా.. అచ్చం దాని లాగానే వరంగల్ లో దాదాపు రూ.23.5 లక్షల వ్యయంతో మినీ ఈఫిల్ టవర్ ను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో బాలసముద్రం ఏరియాకు కొత్త కళ వచ్చినట్టయ్యింది.

కాగా పర్యాటకులను ఆకర్షించే ఈఫిల్ టవర్ పారిస్ ఉండగా.. వరంగల్ లో ఏర్పాటు చేసిన టవర్ తెలంగాణలోనే మొదటిదని అధికారులు చెబుతున్నారు. దీంతో పాటు కాజీపేట చౌరస్తాను కూడా రూ.28 లక్షలతో ఆకర్షణీయంగా డెవలప్ చేశారు. కాజీపేట రైల్వే స్టేషన్ నుంచి ఎక్కువ మంది ఉద్యోగులు, టూరిస్టులు రాకపోకలు సాగిస్తుండగా.. దానికి సంబంధించిన స్టాట్యూ పెట్టారు.హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలో దాదాపు రూ.20 లక్షలతో శంఖం, వాటర్ ఫౌంటేన్, హనుమకొండ బాలాజీ నగర్ జంక్షన్ లో రూ.67 లక్షలతో పెట్టిన వాటర్ ఫౌంటేన్ కూడా స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తోంది. కాగా స్మార్ట్ సిటీగా డెవలప్ మెంట్ లో భాగంగా నగరంలోని 13 జంక్షన్లను అభివృద్ధి చేసేందుకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, కుడా అధికారులు ప్రణాళికలు రచించారు. ఇప్పటికే ములుగు రోడ్డు, హంటర్ రోడ్డు, అంబేద్కర్ జంక్షన్, కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ ల వద్ద ఇప్పటికే వివిధ కళాకృతులు ఏర్పాటు చేయగా.. వరంగల్ నగరానికి వచ్చే టూరిస్టులను అవి ప్రత్యేకంగా ఆకర్షిసు న్నాయి.సిటీని టూరిస్ట్ స్పాట్ గా డెవలప్ చేస్తామని ఇక్కడి లీడర్లు, ఆఫీసర్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా మొత్తం వంద కోట్లతో భద్రకాళి బండ్, రూ.26 కోట్లతో వడ్డేపల్లి బండ్ ను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొంటున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో భూ ప్రకంపనలు, భయంతో ఇళ్ల నుంచి పరుగులు తీసిన జనం, మేడారం కేంద్రంగా భూకంపం




**హైదరాబాద్:**తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాలను భూ ప్రకంపనలు వణికించాయి. బుధవారం ఉదయం 7 గంటల నుంచి 7.28వరకు పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. బుధవారం ఉదయం 7:27 గంటలకు తెలంగాణ లోని ములుగు కేంద్రంగా రిక్టర్ స్కేల్‌పై 5.3 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ప్రకటించింది. ములుగు జిల్లాలో మేడారం, మారేడుపాక, బోర్ల గూడెం మధ్య ఉన్న ప్రాంతంలో భూ ప్రకంపనలు నమోదయ్యాయి. భూమిలోపల 40 కి.మీ లోతున భూ కంపం వచ్చినట్టు గుర్తించారు.

చర్ల, దుమ్ముగూడెం ప్రాంతంలో ప్రకంపనలు అధికంగా కనిపించాయి. ఇళ్లంతా కదిలిపోతున్నట్టు అనిపించడంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసినట్టు స్థానికులు తెలిపారు. కళ్లు తిరుగుతున్నట్లు అనిపించడం, ఇళ్లలో సామాన్లు పడిపోవడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు.ఖమ్మం, భద్రాద్రి, వరంగల్, ఏలూరు, కృష్ణా జిల్లాల్లో కూడా భూ ప్రకంపనలు వచ్చిన వార్తలు వెలువడ్డాయి. ఖమ్మం-ఏలూరు జిల్లాల సరిహద్దుల్లో ఉన్న ప్రాంతాల్లో ఈ భూ ప్రకంపనలు అధికంగా కనిపించాయి. ఖమ్మం జిల్లా చర్ల, మణుగూరు ప్రాంతాల్లో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. హైదరాబాద్‌లో కూడా పలు ప్రాంతాల్లో భూ ప్రకంపనలు కనిపించాయి. ఉదయం ఇళ్లలో ఉన్న ఉన్నవారు వీటిని గుర్తించగలిగినట్టు తెలుస్తోంది.బుధవారం ఉదయం వచ్చిన భూ ప్రకంపనలు భయాందోళనలకు గురిచేశాయి. తెలంగాణలో హైదరాబాద్, హనుమకొండ, వరంగల్, కొత్తగూడెం, ఖమ్మంలోని చర్ల, మణుగూరు సహా పలు ప్రాంతాల్లో పలు చోట్ల భూమి స్వల్పంగా కంపించింది. ఏపీలో జగ్గయ్యపేట, తిరువూరు, గంపలగూడెం పరిసర గ్రామాల్లో పలు సెకన్ల పాటు భూమి కంపించింది.తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాలు భూకంపాలు సంభవించే జోన్‌లో ఉన్నాయి. నదీ తీర ప్రాంతాలు, బొగ్గ గనులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో తరచూ భూ ప్రకంపనలు నమోదవుతుంటాయి. భూమి పొరల్లో జరిగే సర్దుబాట్ల వల్ల కూడా అప్పుడప్పుడు ప్రకంపనలు నమోదవుతుంటాయి. బుధవారం సాధారణం కంటే ఎక్కువగా ఈ ప్రకంపనలు నమోదు కావడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు.

ఎన్టీఆర్ జిల్లాలో..తెలుగు రాష్ట్రాల్లో భూకంపం ప్రకంపనలు సృష్టించింది. విజయవాడలో కొన్ని సెకన్లపాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి పరుగులు తీశారు. జగ్గయ్యపేట పరిసర గ్రామాల్లో సైతం భూమి కంపించింది. విజయవాడలో కూడా కొన్ని సెకన్లపాటు భూమి కంపించింది. దీంతో ఇళ్లు, అపార్ట్‌మెంట్ల నుంచి ప్రజలు ప్రాణ భయంతో బయటకు పరుగులు పెట్టారు.భద్రాద్రి కొత్తగూడెంలోభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోనూ మూడు సెకన్లపాటు భూమి కంపించింది. బుధవారం ఉదయం 7:27 గంటలకు ఒక్కసారిగా భూకంపం రావడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. అలాగే మణుగూరు సబ్ డివిజన్ వ్యాప్తంగా ఐదు సెకన్లపాటు భూమి కంపించింది. ఉదయం 7:28 నిమిషాలకు భూ ప్రకంపనలు వచ్చాయి.మహబూబాబాద్ జిల్లా గంగారంలో భూమి తీవ్రంగా కంపించింది. భూకంపం దెబ్బకు కుర్చీలో కూర్చున ప్రజలు సైతం కిందపడిపోయారు.

# మళ్లీ భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉంది : ఎన్‌జీఆర్‌ఐ సైంటిస్టులు



**హైదరాబాద్:**తెలుగు రాష్ట్రాల్లో బుధవారం ఉదయం భూ ప్రకంపనలు భయాందోళనలకు గురిచేశాయి. ములుగు కేంద్రంగా వచ్చిన ఈ భూకంపం ప్రభావంతో దాదాపు 225 కి.మీ. వ్యాసార్థంతో భూమి 5 సెకండ్ల దాకా కంపించింది. ఈ నేపథ్యంలో భూ ప్రకంపనలకు గల కారణాలపై ఎన్‌జీఆర్‌ఐ శాస్త్రవేత్తలు స్పందించారు.భూకంప తీవ్రత 6 వరకు ఎలాంటి ప్రమాదం లేదని ఎన్‌జీఆర్‌ఐ సైంటిస్ట్ డాక్టర్ శేఖర్ తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో భూ ప్రకంపనలు కామన్ అని చెప్పారు. మళ్లీ భూ ప్రకంపలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. అయితే తమ అంచనా ప్రకారం భూ ప్రకంపనల తీవ్రత 6కు మించకపోవచ్చని అభిప్రా యపడ్డారు. 1969లో భద్రాచలంలో అత్యధికంగా 5.7 తీవ్రతతో నమోదైందని తెలిపారు. భూప్రకంపనలతో భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని చెప్పారు.కాగా, గోదావరి పరివాహక ప్రాంతంలో భూ ప్రకంపనలు వచ్చాయని ఎన్‌జీఆర్‌ఐ డైరెక్టర్ తెలి పారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలపైనే ఎక్కువ ప్రభావం ఉందని పేర్కొన్నారు. నది తాల నుంచి 300 కి.మీ.వరకు భూకంప ప్రభావం ఉంటుందని అన్నారు. అం దువల్లే హై దరా బాద్‌లో భూమి కంపించిందని వివరించారు. మళ్లీ భూ ప్రకంపనలు వచ్చే అవకాశాలు ఉన్నా యని తెలిపారు. పాత భవనాలు, పగుళ్లు వచ్చిన భవనాలను సూచించారు.

# బైక్ రైడర్‌ను బ్యానెట్‌పై ఎక్కించుకుని ఈడ్చుకెళ్లిన ఆడీ డ్రైవర్..



**హైదరాబాద్:**మహారాష్ట్ర పూణె షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఓ ఆడీ కారు డ్రైవర్ బైక్ రైడర్‌ని ఢీ కొట్టి.. అలాగే మూడు కిలోమీటర్ల మేర ఈడ్చుకెళ్లాడు. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.ఈ ఘటన పూణెలోని పింప్రి చించ్‌వాడ్ టౌన్‌షిప్ వద్ద చోటు చేసుకుంది. డిసెంబర్ 1వ తేదీ రాత్రి సమయంలో లగ్జరీ ఆడీ కారు అతి వేగంగా వెళ్తూ.. ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో బైక్ రైడర్ కారు బ్యానెట్‌పైకి ఎగిరిపడ్డాడు. అనంతరం కారును ఆపకుండా డ్రైవర్ అలాగే రెండు నుంచి మూడు కిలోమీటర్ల మేర ముందుకు వెళ్లిపోయాడు. ఈ ఘటనలో ద్విచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు.

## లక్ష చెట్లు కూలిన 95 రోజుల్లోనే 5.3 తీవ్రతతో భూకంపం.. మేడారంలో ఏం జరుగుతోంది?

**హైదరాబాద్:** పచ్చని తాడ్వాయిపై ప్రకృతి కన్నెర్ర చేసినట్లు ఉంది. సుమారు లక్ష చెట్లు కూలిన .. 95 రోజుల్లోనే.. ఆ ప్రాంతం మళ్లీ ప్రకృతి ప్రకోపానికి గురైంది. ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీన వచ్చిన వర్షం, ఈదురుగాలులతో.. మేడారం అడవుల్లో సుమారు 85 వేల చెట్లు కూలాయి. దాంట్లో భారీ వృక్షాలు ఉన్నాయి. సుమారు 50 నుంచి వంద ఏండ్ల నాటి మహావృక్షాలు కూడా ఆ నాటి ప్రకృతి ప్రకోపానికి నేలరాలాయి. అయితే ఇవాళ ఆ ప్రాంతమే కేంద్రంగా భూకంపం సంభవించింది. ములుగు జిల్లాలోని మేడారం కేంద్రంగా 5.3 తీవ్రతతో భూమి కంపించింది. భూమిలో సుమారు 40 కిలోమీటర్ల లోతులో భూకంప తీవ్రత నమోదు



అయ్యింది.తాడ్వాయి అడవుల్లో ఆగస్టు 31న జరిగిన ప్రకృతి బీభత్సం కారణంగా రూ.152.64 కోట్ల నష్టం వాటిల్లిందని అటవీ అధికారులు ఇటీవల అంచనా వేశారు. ఆ నాటి భారీ వర్షానికి బలమైన గాలులు తోడు కావడంతో తాడ్వాయి, ఏటూరునాగారం, గోవిందరావుపేట మండలాల్లోని అడవులకు తీవ్ర నష్టం కలిగింది. 332.02 హెక్టార్లలో 85,125 చెట్లు కూలిపోవడమో, విరిగిపోవడమో జరిగిందని అధికారులు డ్రోన్ ఫొటోలు, వీడియోల ద్వారా అంచనా వేశారు.ములుగు జిల్లాలో జరిగిన ప్రకృతి విపత్తుపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెప్టెంబర్ 11వ తేదీన తన ట్విట్టర్ అకౌంట్‌లో ఓ వీడియోను పోస్టు చేశారు. సుమారు లక్షకుపైగా చెట్లు మేడారం అడవుల్లో కూలాయని, వాతావరణ మార్పులు, పర్యావరణ సమస్యలను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని ఆ ట్వీట్‌లో ఆయన తెలిపారు. ప్రకృతి విపత్తులను అడ్డుకోవాలంటే కలిసికట్టుగా పర్యావరణ సంరక్షణ చేపట్టాలని ఆయన ఆ ట్వీట్‌లో కోరారు.గోదావరి నది సమీపంలో ఉన్న ఈ అటవీ ప్రాంతంపై ప్రకృతి ప్రభావం ఎలా ఉందో శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. నదీ పరివాహక ప్రాంతానికి సమీపంలోనే బొగ్గు గనులు కూడా ఉన్నాయి. దీంతో భూగర్భ నిపుణులు ఈ ప్రాంత సెసిమిక్ యాక్టివిటీపై లోతుగా అధ్యయనం చేయాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

## తిరుమలకు వెళ్లే దారిలో పుష్ప 2 సాంగ్‌పై యువతి స్టెప్పులు.. ఇన్‌స్టాగ్రామ్ రీల్‌పై భక్తుల ఆగ్రహం



**హైదరాబాద్:**తిరుమలకు వెళ్లే దారిలో అలిపిరి గేటు వద్ద ఓ యువతి చేసిన ఇన్‌స్టాగ్రామ్ రీల్ ఇప్పుడు భక్తులకు ఆగ్రహం తెప్పిస్తోంది. అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో వస్తున్న పుష్ప 2 సినిమాలోని కిస్సిక్ పాటకు ఓ యువతి అదిరిపోయే స్టెప్పులు వేస్తూ వీడియో చేసింది. ఆ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసింది. సదరు యువతి ఇన్‌స్టాలో పోస్టు చేసిన ఆ రీల్ వెంటనే వైరల్‌గా మారింది. కానీ అది కాస్త భక్తులకు ఆగ్రహాన్ని తెప్పిస్తోంది.వ్యూస్ కోసం శ్రీవారి సన్నిధిని కూడా వదలడం లేదని భక్తులు మండిపడుతున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో వ్యూస్ కోసం ఇలా తిరుమలలో పిచ్చి పిచ్చి వీడియోలు, ఫ్రాంక్‌లు చేయడం ఎక్కువైపోయిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం తమిళనాడుకు చెందిన ఓ ఇన్‌ఫ్లూయెన్సర్ శ్రీవారి క్యూలైన్లలో ఫ్రాంక్ వీడియో చేశాడు. ఆ తర్వాత మాఢ వీధుల్లో వైసీపీ నేత దివ్వెల మాధురి ఫొటోషూట్ చేయడం దుమారానికి దారి తీసింది. ఇక ఇటీవల తిరుమల మెట్ల మార్గంలో వెళ్తుండగా అదిగో చిరుత అంటూ బిగ్‌బాస్ ఫేమ్, సీరియల్ నటి ప్రియాంక జైన్ చేసిన ఫ్రాంక్ వీడియో కూడా వివాదాస్పదమైంది. ఇలా ఇటీవల ఇన్‌ఫ్లూయెన్సర్‌లు చేస్తున్న వీడియోలను భక్తులు గుర్తుచేసుకున్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని టీటీడీని విజ్ఞప్తి చేస్తున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

# సంభల్ వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు.. వెనుదిరిగిన రాహుల్, ప్రియాంక



**హైదరాబాద్:**దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థి తులు నెలకొన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ న్యాయస్థానం ఆదేశాల మేరకు ఓ ప్రార్థనా మందిరంలో సర్వే చేస్తుండగా అల్లర్లు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ అల్లర్లలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రా ఇవాళ సంభల్‌కు బయల్దేరారు. అయితే, వారిని ఘాజీపూర్ సరిహద్దు వద్ద పోలీసులు అడ్డుకున్నారు.బారికేడ్లను వారి వాహనాలకు అడ్డుపెట్టారు. సంభల్ వెళ్లేందుకు అనుమతి నిరాకరించారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసుల తీరుపై కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బారికేడ్లను ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. రాహుల్ కారు దిగి పోలీసులతో మాట్లాడినప్పటికీ వారు ఎలాంటి అనుమతీ ఇవ్వలేదు. చేసేదేమీ లేక రాహుల్, ప్రియాంక సరిహద్దు వద్దే వెనక్కి తిరిగారు. ఢిల్లీకి బయల్దేరారు.ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. మేము సంభల్‌కు వెళ్లాలనుకున్నాం.. కానీ పోలీసులు అడ్డుకున్నారని చెప్పారు. 'సంభల్ వెళ్లేందుకు పోలీసులు మమ్మల్ని అనుమతించడం లేదు.అక్కడికి వెళ్ళడం నా హక్కు. కానీ వారు నన్ను అడ్డుకుంటున్నారు. సంభల్ వెళ్లి అక్కడి పరిస్థితుల గురించి తెలుసుకోవాలనుకుంటున్నాం. అక్కడ ఏం జరుగుతోందో చూడాలనుకుంటున్నాం. కానీ మమ్మల్ని అక్కడికి వెళ్లకుండా అడుగడుగునా అడ్డుకుంటున్నారు' అంటూ రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంభల్‌కు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంపై ప్రియాంక గాంధీ స్పందించారు. రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేత అని, ఆయనకు రాజ్యాంగపరమైన హక్కులు ఉన్నాయన్నారు. ఆయన్ని అడ్డుకోవడం సరికాదన్నారు.

# 55 ఏళ్ల తర్వాత మళ్లీ ఆ రేంజ్‌లో కంపించిన తెలంగాణ



**హైదరాబాద్:** తెలంగాణలో ఇవాళ ఉదయం భూ కంపం సంభవించింది. ములుగు జిల్లాలో ఉదయం 7.27 నిమిషాలకు.. రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రతతో భూమి ఊగిపోయింది. అయితే సుమారు 55 ఏళ్ల తర్వాత మళ్లీ తెలంగాణలో ఆ రేం జ్‌లో భూమి వణికినట్లు సెసిమాలజీ నిపు ణులు చెబుతున్నారు. 1969లో భద్రచాలం ప్రాంతంలో ఆ స్థాయిలో భూకంపం వచ్చినట్లు హైదరాబాద్‌లోని ఎన్‌జీఆర్ఐ సెసిమాలజీ శాఖ మాజీ చీఫ్ డాక్టర్ శ్రీ నాగేశ్ తెలిపారు.మేడారం అటవీ ప్రాంతానికి సమీపంలో ఉండే.. భద్రతాచలం ప్రాంతంలో.. ఇదే స్థాయిలో 1969లో భూకంపం వచ్చినట్లు ఆయన వెల్లడించారు. భద్రాచలం-మేడారం సెక్షన్.. సెసిమిక్ జోన్ 3లో ఉన్నది. దీంతో గత కొన్ని దశాబ్ధాల నుంచి ఎన్‌జీఆర్ఐ ఆ ప్రాంతంపై ప్రత్యేక ఫోకస్ పెట్టి సెసిమిక్ యాక్టివిటీని గమనిస్తున్నది. దశాబ్ధ కాలం నుంచి ఆ ప్రాంతంలో 2 నుంచి 4 తీవ్రత మధ్య రెగ్యులర్‌గా భూకంపాలు వస్తున్నట్లు చెప్పారు. అయితే 1969 తర్వాత మొదటిసారి.. 5.3 తీవ్రతతో భూమి కంపించినట్లు ఆయన తెలిపారు.40 కిలోమీటర్ల లోతులో భూమి కంపించినట్లు నిపుణులు వెల్లడించారు. దీన్ని మాడరేట్ భూకంపంగా విభజించారు. రిక్టర్ స్కేలుపై 5.0 నుంచి 6.9 తీవ్రతతో భూమి కంపిస్తే దాన్ని మధ్యస్థాయి భూకంపంగా పరిగణిస్తారు.

# మనుషులను ఉతికి ఆరేస్తుంది!



**టోక్యో :** బట్టలు ఉతికి ఆరేసినట్టు మనుషులను కూడా ఉతికి ఆరేసే 'హ్యూమన్ వాషింగ్ మెషీన్లు' భవిష్యత్తులో రాబోతున్నాయి. బాగా అలసిపోయిన వ్యక్తి స్నానం చేసే ఓపిక లేకపోతే.. మెషీన్‌లోని టబ్‌లో 15 నిమిషాలు కూర్చుంటే చాలు! కొద్ది నిమిషాల తర్వాత తలతలలాడే శరీరంతో బయటకు రావొచ్చు! మెషీన్‌లోని 'ఏఐ' (కృత్రిమ మేధ) వ్యక్తి శరీరం, చర్మం తీరును పరిగణనలోకి తీసుకొని వాష్ అండ్ డ్రై ఆప్షన్స్ నిర్ణయిస్తుంది. జపాన్‌కు చెందిన 'సైన్స్ కో' కంపెనీ ఇంజనీర్లు ఈ మెషీన్‌ను తయారుచేసినట్టు 'డెయిలీ మెయిల్' కథనం పేర్కొన్నది. ఒసాకా కన్సాయ్ ఎక్స్‌పోలో 1,000 మంది అతిథులు ప్రయోగాత్మకంగా వాడుకోవటానికి ఏర్పాట్లు జరిగాయి.ఈ ప్రదర్శన తర్వాత మాస్ ప్రొడక్షన్ వర్షన్‌ను విడుదల చేస్తామని 'సైన్స్ కో' కంపెనీ చైర్మన్ ఆయోమా వెల్లడించారు. మనుషుల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని జపాన్ ఇంజినీర్లు దీనిని తయారుశారు. అయితే.. ఈ మెషీన్ డిజైన్ 50 ఏండ్ల క్రితం నాటిది. 1970లో జపాన్ వరల్డ్ సాన్యో ఎలక్ట్రిక్ కో (ప్రస్తుతం పానసోనిక్) దీనిని మొదటిసారి తయారుచేసింది. దాంతో పోల్చితే కొత్త వెర్షన్‌లో అత్యధిక మసాజ్ బాల్స్ వంటివి అమర్చినట్టు తయారీదారులు పేర్కొన్నారు.ఎలా పనిచేస్తుంది?ఫైటర్‌జెట్ కాక్‌పీట్ ఆకారంలోని ప్లాస్టిక్ ప్యాడ్‌లోకి మనిషి ప్రవేశించాక, అది సగానికిపైగా గోరువెచ్చని నీరు నిండుతుంది. ఆ తర్వాత అందులోని హైస్పీడ్ జెట్స్ నీటిని వేగంగా విరజిమ్ముతుంది. స్నానం చేసే వ్యక్తిని ఆహ్లాదపర్చేందుకు ఇందులో ఏర్పాట్లు ఉన్నాయట. ఏఐ ద్వారా స్నానం చేస్తున్న వ్యక్తి శారీరక పరిస్థితిని మెషీన్ సేకరిస్తుందట.

# వరంగల్ నిట్ లో నాన్ టీచింగ్ ఉద్యోగాలు




**హైదరాబాద్:**నాన్ టీచింగ్ ఖాళీల భర్తీకి వరంగల్‌లోని 'నిట్' ఉద్యోగ ప్రకటన జారీ చేసింది. మొత్తం 56 ఉద్యోగాలను భర్తీ చేయనుంది. ఇందులో అత్యధికంగా ఆఫీస్ అటెండెంట్, ల్యాబ్ అసిస్టెంట్ ఖాళీలు ఉన్నాయి. డైరెక్ట్, డిప్యూటేషన్ ప్రాతిపదికన ఈ పోస్టులను రిక్రూట్ చేయనున్నట్లు నోటిఫికేషన్ లో పేర్కొన్నారు. లింక్ పై క్లిక్ చేసి పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు. పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు జనరల్ అభ్యర్థులు రూ. 1000 చెల్లించాలి. కొన్ని పోస్టులకు అయితే రూ. 500గా నిర్ణయించారు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ, మహిళా అభ్యర్థులకు అయితే ఎలాంటి ఫీజు లేదు. గ్రూప్ ఏ, బీ, సీ కేటగిరీలుగా పోస్టులున్నాయి.ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలి. నవంబర్ 30వ తేదీ నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ గడువు జనవరి 07, 2025వ తేదీతో పూర్తి అవుతుంది. రాత్రి 11.59 గంటల లోపు అప్లికేషన్ చేసుకోవాలి. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే మెయిల్ చేయవచ్చు. ఇక సాంకేతిక సమస్యలు ఉంటే మెయిల్ ను సంప్రదించవచ్చు.అర్హతలు చూస్తే పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఉత్తీర్ణత ఉండాలి. 56 ఏళ్లు మించకూడదు. ధ్రువపత్రాల పరిశీలన తర్వాత ఇంటర్వ్యూలకు పిలుస్తారు. ఇందుకు సంబంధించిన వివరాలను నోటిఫికేషన్ లో పేర్కొన్నారు

# కాజీపేటలో వృద్ధుడిపై కత్తితో దాడి.. వరుస ఘటనలతో వరంగల్ ట్రై సిటీలో కలకలం

**హైదరాబాద్:**వరంగల్‌లో 70ఏళ్ల వృద్ధుడిపై హత్యాయత్నం కలకలం రేపింది. కత్తితో దాడి చేస్తుండగా అడ్డుకునే ప్రయత్నం చేసిన కుమారుడిపై కూడా నిందితుడు హత్యాయత్నం చేశాడు. దీంతో అక్కడున్న వాళ్లు గమనించి వృద్ధుడిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. వరంగల్ ట్రై సిటీలోని కాజీపేట బాపూజీ నగర్ కు చెందిన అలువాల మాల కొండయ్య అనే 70 ఏళ్ల వృద్ధుడు స్థానిక పెట్రోల్ బంక్ వెనకాల కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. పక్కనే మెయిన్ రోడ్డుపై కొంతకాలంగా సిమెంట్ అండ్ హార్డ్ వేర్ షాప్ నడిపిస్తున్నాడు.కత్తి, పెట్రోల్ ప్యాకెట్లతో దాడి..రోజువారీగా షాప్ కు వెళ్లిన మాల కొండయ్య మంగళవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో షాప్ మూసి అక్కడి నుంచి ఇంటికి బయలు దేరాడు. ఈ క్రమంలో బాపూజీ నగర్ లోని తన ఇంటి సమీపంలోకి చేరుకోగా.. గుర్తు తెలియని ఓ వ్యక్తి కత్తితో వృద్ధుడు మాల కొండయ్యపై వెనుక నుంచి దాడికి దిగాడు. కత్తితో గొంతు కోసేందుకు ప్రయత్నించగా.. మాల కొండయ్య ప్రతిఘటించే ప్రయత్నం చేశాడు. తన వద్ద ఉన్న కర్రతో గుర్తు తెలియని దుండగుడిని ఎదిరించే ప్రయత్నం



చేయగా.. పలుమార్లు కత్తితో దాడి చేయడంతో వృద్ధుడు కింద పడిపోయాడు.అయినా దుండగుడు వదలకుండా కత్తితో దాడి చేయడంతో వృద్ధుడు అక్కడ కుప్పకూలిపోయాడు. దీంతో ఆయన చనిపోయాడని భావించిన ఆ యువకుడు అక్కడి నుంచి పరారయ్యాడు. దూరం నుంచి గమనించి మాల కొండయ్య చిన్న కొడుకు పరుగున అక్కడికి చేరుకున్నాడు. పారిపోతున్న యువకుడిని పట్టుకునేందుకు పరుగులు తీశాడు. దీంతో ఆ వ్యక్తి తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ ప్యాకెట్లను మాల కొండయ్య చిన్న కొడుకుపై విసిరి అక్కడి నుంచి ఉడాయించాడు. ఒకవేళ పెట్రోల్ ప్యాకెట్ పగిలితే దానికి నిప్పంటించే ప్రయత్నం చేసే వాడని స్థానికులు భావిస్తున్నారు.కాగా కుప్పకూలి పడిపోయిన మాల కొండయ్యను అతని చిన్న కొడుకు స్థానికుల సహాయంతో నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. తీవ్ర రక్త స్రావం జరగడంతో ఎమర్జెన్సీ వార్డులో అడ్మిట్ చేసి ట్రీట్మెంట్ అందిస్తున్నారు.ఆర్థిక వ్యవహారాలా.. పాత కక్షలా..?

70 ఏళ్ల వృద్ధుడిపై దాడి ఘటన కాజీపేటలో తీవ్ర కలకలం రేపింది. దీంతో సమాచారం అందుకున్న కాజీపేట సీఐ వై.సుధాకర్ రెడ్డి హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ స్థానికులతో మాట్లాడి వివరాలు సేకరించారు. 70 ఏళ్ల మాల కొండయ్యపై యువకుడు దాడికి పాల్పడటం పట్ల పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అర్థిక వ్యవహారాలా.. లేక పాత కక్షల నేపథ్యంలో దాడికి పాల్పడి ఉంటారా అనే కోణంలో దర్యాప్తు జరుపుతున్నారు. విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని సీఐ సుధాకర్ రెడ్డి వివరించారు.

# డిసెంబర్లో మూడు రోజుల్లో 30 శాతం పెరిగిన స్మాల్ క్యాప్ మల్టీ బ్యాగర్ స్టాక్‌ బీ ఇప్పుడు కొనొచ్చా?



**హైదరాబాద్:** స్మాల్ క్యాప్ స్టాక్ లింకన్ ఫార్మాస్యూటికల్స్ షేరు ధర డిసెంబర్ 4, బుధవారం బిఎస్ఇలో ఉదయం ట్రేడింగ్ లో దాదాపు 12 శాతం పెరిగి రూ .843.60 వద్ద రికార్డ్ గరిష్టాన్ని తాకింది. లింకన్ ఫార్మా షేరు ధర మంగళవారం ముగింపు రూ.754.10తో పోలిస్తే రూ.782.90 వద్ద ప్రారంభమై, 11.9 శాతం పెరిగి రూ.843.60 వద్ద ఆల్ టైమ్ గరిష్ట స్థాయి రూ.843.60 వద్ద ముగిసింది. అనంతరం ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు పాల్పడడంతో ఉదయం 10 గంటల సమయంలో ఈ స్మాల్ క్యాప్ షేరు రూ.799.35 వద్ద ట్రేడవుతోంది.

3 రోజుల్లో 30 శాతం గెయిన్‌లింకన్ ఫార్మా షేరు ధర ( డిసెంబర్ లో కేవలం మూడు సెషన్లలో 30 శాతానికి పైగా పెరిగింది. బుధవారం ఉదయం 10 గంటల సమయంలో ఈ షేరు ట్రేడింగ్ పరిమాణం 7 లక్షలకు పైగా ఉంది.ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం లింకన్ ఫార్మా రుణ రహిత కంపెనీ. సెప్టెంబర్ 2024 నాటికి, ఇది సంవత్సరానికి రూ .100 కోట్లకు పైగా నికర లాభం, రూ .164 కోట్లకు పైగా ఆదాయాన్ని ఆర్జించింది.హెచ్ 1 లో రూ. 50 కోట్ల లాభంసెప్టెంబర్ 30, 2024తో ముగిసిన అర్ధ సంవత్సరానికి కంపెనీ స్టాండలోన్ నికర లాభం రూ .50.03 కోట్లుగా నమోదైంది. హెచ్ 1 ఎఫ్ వై 24 లో రూ .46.52 కోట్ల నికర లాభంతో పోలిస్తే 7.55 శాతం వృద్ధి నమోదైంది. సెప్టెంబర్ 30, 2024తో ముగిసిన అర్ధ సంవత్సరంలో ఆపరేషన్స్ ద్వారా వచ్చిన ఆదాయం 5.79 శాతం పెరిగి రూ.308.50 కోట్లుగా నమోదైంది. ఈ కాలంలో ఇబిటా 4.76 శాతం పెరిగి రూ .71.50 కోట్లుగా ఉంది.లింకన్ ఫార్మాస్యూటికల్స్ స్పందనఈ ఆర్థిక సంవత్సరం హెచ్1 ( ఫలితాలు, పనితీరు"లింకన్ ఫార్మాస్యూటికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ మహేంద్ర పటేల్ మాట్లాడుతూ, నికర రుణ రహిత హోదాను కొనసాగిస్తూనే (2025 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగం)లో అన్ని వ్యాపార విభాగాల్లో బలమైన వృద్ధిని నివేదించడం సంతోషంగా ఉందన్నారు. "దేశీయ, ఎగుమతి మార్కెట్లలో మా కొత్త ఉత్పత్తి ఆవిష్కరణలు మా మార్కెట్ ఉనికిని బలోపేతం చేశాయి. వృద్ధిని వేగవంతం చేశాయి. ఈ ఆర్థిక సంవత్సరం ద్వితీయార్ధంలో మరింత మెరుగైన పనితీరును కనబరుస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు. 2026 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మా ప్రతిష్టాత్మక రూ .750 కోట్ల ఆదాయ లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు. ఆర్థిక సంవత్సరం 2013 నుండి 2024 ఆర్థిక సంవత్సరం వరకు ప్రతి సంవత్సరం స్థిరంగా లాభాల వృద్ధిని సాధించిన కొన్ని కంపెనీలలో తమది కూడా ఒకటని పటేల్ చెప్పారు.60 కి పైగా దేశాలకు ఎగుమతికంపెనీ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 60 కి పైగా దేశాలకు తమ ఉత్పత్తులను ఎగుమతి చేస్తుంది. ఇటీవలనే కెనడా మార్కెట్లోకి ప్రవేశించింది. టీజీఏ-ఆస్ట్రేలియా, ఈయూ జీఎంపీల నుంచి అనుమతులు లభించడంతో మరింత గ్లోబల్ విస్తరణకు సిద్ధంగా ఉంది. మెహ్సానాలోని తన సెఫలోస్పోరిన్ ప్లాంట్ లో ఉత్పత్తి ని పెంచే ఆలోచనలో ఉంది. 2026 ఆర్థిక సంవత్సరానికి కంపెనీ ఆదాయ లక్ష్యం రూ.750 కోట్లకు అనుగుణంగా ఈ చర్యలు ఉన్నాయి.సూచన: పై అభిప్రాయాలు, సిఫార్సులు వ్యక్తిగత విశ్లేషకులు, నిపుణులు, బ్రోకరేజీ సంస్థలవి. హెచ్ టీ తెలుగు వి కాదు. ఏదైనా పెట్టుబడి నిర్ణయాలు తీసుకునే ముందు సర్టిఫైడ్ నిపుణులను సంప్రదించాలని మేము పెట్టుబడిదారులకు సలహా ఇస్తున్నాము.

# మంచి లాభాల కోసం ఈ రోజు ఈ ఐదు స్టాక్స్ పై దృష్టి పెట్టండి..

**హైదరాబాద్:**బెంచ్ మార్క్ నిఫ్టీ 50 సూచీ మంగళవారం వరుసగా మూడో సెషన్ లో లాభపడి మంగళవారం 0.75 శాతం లాభంతో 24,457.15 వద్ద ముగిసింది. ఎస్ అండ్ పి బిఎస్ఇ సెన్సెక్స్ కూడా ఇదే లాభాలతో 80,845.75 వద్ద ముగిసింది. నిఫ్టీ బ్యాంక్ 1.15 శాతం లాభంతో 52,695.75 వద్ద ముగిసింది. ఎనర్జీ, మెటల్స్ లాభపడగా, ఎఫ్ఎంసీజీ, ఫార్మా మందకొడిగా రాణించాయి. నిఫ్టీ 24,350 నిరోధాన్ని అధిగమించడంతో మిడ్, స్మాల్ క్యాప్స్ మంగళవారం 1% పైగా లాభాలు ఆర్జించాయి. నిఫ్టీ 50 సూచీ 24,350 ని దాటినందున



స్థిరమైన వేగం సూచీని 24,700 మార్కు వైపు నడిపించగలదని రెలిగేర్ బ్రోకింగ్ లిమిటెడ్ ఎస్విపి అజిత్ మిశ్రా అన్నారు. మరోవైపు, బ్యాంక్ నిఫ్టీ 61.82 శాతం వద్ద 52680 వద్ద ట్రేడవుతోంది.ఆర్బీఐ పాలసీఇన్వెస్టర్ల తక్షణ దృష్టి ఇప్పుడు ఆర్బీఐ వడ్డీరేట్ల మార్గదర్శకాలు, లిక్విడిటీ మేనేజ్మెంట్ పై ఉంటుందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. వడ్డీరేట్ల సెన్సిటివిటీ కారణంగా బ్యాంకింగ్ స్టాక్స్ అత్యధిక లాభాలను చవిచూడగా, పెరిగిన దిగుమతి సుంకాలు, చైనా నుంచి అనుకూలమైన తయారీ డేటా కారణంగా మెటల్ స్టాక్స్ లాభపడ్డాయి.ఈ రోజు స్టాక్స్ సూచనలుఛాయిస్ బ్రోకింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుమీత్ బగాడియా ఈ రోజు రెండు స్టాక్ ఎంపికలను సిఫారసు చేశారు. ఆనంద్ రాఠీ టెక్నికల్ రీసెర్చ్ సీనియర్ మేనేజర్ గణేష్ డోంగ్రే మూడు స్టాక్ ఐడియాలను సూచించారు. వీటిలో కేఈసీ ఇంటర్నేషనల్ లిమిటెడ్, లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్, గోద్రేజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, జ్యోతి సీఎన్సీ ఆటోమేషన్ లిమిటెడ్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఉన్నాయి.కెఇసి ఇంటర్నేషనల్ లిమిటెడ్ – కొనుగోలు ధర: రూ .1094బీ టార్గెట్ ధర: రూ .1171బీ స్టాప్ లాస్: రూ .1056.కెఇసి ప్రస్తుతం 1094 వద్ద ట్రేడవుతోంది. అధిక గరిష్టాలు మరియు అధిక కనిష్టాల స్థిరమైన నమూనాతో బలమైన ఎగువ పంథాను కొనసాగిస్తోంది. ఇది స్థిరమైన బుల్లిష్ వేగాన్ని సూచిస్తుంది. ఈ స్టాక్ ఇటీవల 1110.90 వద్ద కొత్త ఆల్ టైమ్ గరిష్టాన్ని సాధించింది, ఇది దాని సానుకూల ధోరణిని మరింత బలోపేతం చేసింది. ఇది దాని 20-రోజులు, 50-రోజులు మరియు 200-రోజుల ఈఎమ్ఎల కంటే ఎక్కువగా ట్రేడవుతోంది. కీలకమైన నిరోధ స్థాయిని విజయవంతంగా దాటివేయడం ద్వారా, కెఇసి నిరంతర ఎగువ కదలిక యొక్క సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది.లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్-కొనుగోలు ధర: రూ .3787.05బీ టార్గెట్ ధర: రూ .4052బీ స్టాప్ లాస్: రూ .3655.ఎల్ అండ్ టీ ప్రస్తుతం 3787.05 వద్ద ట్రేడవుతోంది. ఇది 3750 వద్ద మునుపటి నిరోధ జోన్ ను అధిగమించి బలమైన అప్ ట్రెండ్ ను ప్రదర్శిస్తుంది. ఇది బుల్లిష్ వేగాన్ని సూచిస్తుంది. 20 రోజులు, 50 రోజులు, 100 రోజులు, 200 రోజుల ఈఎంఏలతో సహా కీలక కదలిక సగటులకు మించి ఈ స్టాక్ ట్రేడవుతోంది. ఇది బుల్లిష్ ట్రెండ్ కు బలం చేకూరుస్తోంది. తక్షణ నిరోధం 3800 వద్ద ఉంది.గణేష్ డోంగ్రే సూచించిన స్టాక్స్గోద్రేజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్-కొనుగోలు ధర: రూ.1230బీ టార్గెట్ ధర: రూ .1270బీ స్టాప్ లాస్: రూ.1200.గోద్రేజ్ కన్స్యూమర్ స్టాక్ ఇటీవలి స్వల్పకాలిక ధోరణి విశ్లేషణలో, గణనీయమైన బుల్లిష్ రివర్సల్ నమూనా బయటపడింది. ఈ సాంకేతిక నమూనా షేరు ధరలో తాత్కాలిక పునరుద్ధరణకు అవకాశం ఉందని, ఇది సుమారు రూ .1270 కు చేరుకునే అవకాశం ఉందని సూచిస్తుంది. ప్రస్తుతం ఈ షేరు రూ.1200 వద్ద కీలక మద్దతు స్థాయిని కొనసాగిస్తోంది. ప్రస్తుత మార్కెట్ ధర రూ.1230ను బట్టి చూస్తే కొనుగోళ్లకు అవకాశం ఏర్పడుతోంది.జ్యోతి సిఎన్సి ఆటోమేషన్ లిమిటెడ్- కొనుగోలు ధర: రూ .1320బీ టార్గెట్ ధర: రూ .1375బీ స్టాప్ లాస్: రూ .1280.ప్రస్తుతం ఈ షేరు రూ.1280 వద్ద కీలక మద్దతు స్థాయిని కొనసాగిస్తోంది. ప్రస్తుత మార్కెట్ ధర రూ.1320ను బట్టి చూస్తే కొనుగోళ్లకు అవకాశం ఏర్పడుతోంది. దీంతో ఇన్వెస్టర్లు రూ.1375 లక్ష్యానికి చేరుకునే అవకాశం ఉందని అంచనా వేస్తూ ప్రస్తుత ధర వద్దే షేరును కొనుగోలు చేసే అవకాశం ఉంది.


టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌కొనుగోలు ధర: రూ.4305బీ టార్గెట్ ధర: రూ.4360బీ స్టాప్ లాస్: రూ.4265.

ఈ స్టాక్ ఇటీవలి స్వల్పకాలిక ట్రెండ్ విశ్లేషణలో, గణనీయమైన బుల్లిష్ రివర్సల్ నమూనా బయటపడింది. ఈ సాంకేతిక నమూనా షేరు ధరలో తాత్కాలిక పునరుద్ధరణకు అవకాశం ఉందని సూచిస్తుంది. ఇది సుమారు రూ .4360 కు చేరుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ షేరురూ.4265 వద్ద కీలక మద్దతు స్థాయిని కొనసాగిస్తోంది. ప్రస్తుత మార్కెట్ ధర రూ.4305ను బట్టి చూస్తే కొనుగోళ్లకు అవకాశం ఏర్పడుతోంది.సూచన: పై అభిప్రాయాలు, సిఫార్సులు వ్యక్తిగత విశ్లేషకులు లేదా బ్రోకింగ్ కంపెనీలవి. హెచ్ టీ తెలుగు వి కావు. ఏదైనా పెట్టుబడి నిర్ణయాలు తీసుకునే ముందు సర్టిఫైడ్ నిపుణులను సంప్రదించాలని మేము ఇస్తున్నాము.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

## జిల్లా రైతాంగానికి
# సాగు నీరు అందించాలి

- యాసంగి పంట వేసేందుకు సమయాత్తమవుతున్న రైతులు
- మిడ్ మానేరు ద్వారా జిల్లాలో రిజర్వాయర్ లోకి నీటిని లిఫ్ట్ చేయాలి
- మాజీ మంత్రి హరీశ్ రావు
- ఇరిగేషన్ మంత్రికి హరీశ్ రావు లేఖ



**సిద్దిపేట :** జిల్లా రైతాంగానికి యాసంగి సాగు నీరు అందించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు. ఈ మేరకు మిడ్ మానేరు నుంచి జిల్లాలోని ప్రాజెక్టులకు నీటిని లిఫ్ట్ చేసి జిల్లా రైతాంగానికి సాగు నీరు అందించాలని కోరుతూ మంత్రికి హరీశ్ రావు లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఉమ్మడి జిల్లాలో సాగు, త్రాగు నీటి కి నోచుకోలేదని. తెలంగాణ వచ్చాక కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఉమ్మడి జిల్లాలో అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ ల నిర్మాణాలను చేపట్టారని పేర్కొన్నారు. ఈ రిజర్వాయర్ ల ద్వారా వరుసగా గత మూడు సంవత్సరాలు జిల్లాలోని రైతుంగానికి గోదావరి జలాలు అందించామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగమైన నాలుగు ప్రాజెక్టు ల ద్వారా నాలుగు జిల్లాలు సిద్దిపేట, మెదక్, యాదాద్రి, జనగామ లకు సాగు, త్రాగు నీరు అందించామని లేఖ లో పేర్కొన్నారు. గత సంవత్సరం యాసంగి పంటకు కాళేశ్వరం జలాలతో నాలుగు ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్ష, పరోక్షంగ కలిపి 3 లక్షల ఎకరాల పంట పండిందని గుర్తు చేస్తున్నానని, జిల్లాలోని ప్రాజెక్టు లు మల్లన్న సాగర్ లో ప్రస్తుతం 19.03 టీఎంసీలు కొండ పోచమ్మ సాగర్ లో 9.5 టీఎంసీలు, రంగనాయక సాగర్ లో 2.57 టీఎంసీలు,అన్నపూర్ణ 3.21 టీఎంసీలు నీళ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సంవత్సరం కూడ యధావిధిగా సాగు నీరు అందించడానికి నీటి ప్రణాళిక కమిటీ ని ఆదేశించగలరని మంత్రి ని కోరారు. ప్రస్తుతం మిడ్ మానేరు లో 27 టీఎంసీలు నీళ్లు అందుబాటులో ఉన్నాయని, మిడ్ మానేరు నుండి మరిన్ని అవసరమైన నీటిని ఈ రిజర్వాయర్ లకు లిఫ్ట్ చేసి పూర్తి స్థాయి లో సాగు నీరు ను అందించాలని కోరారు. ఇప్పటికే యాసంగికి రైతులు సమయత్తమైన నేపథ్యంలో ప్రభుత్వం తరుపున నీటి విడుదలకై భరోసా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గతం లో మాదిరిగా ఈ ప్రాజెక్టు ల ద్వారా చెరువులు, కుంటలు చెక్ డ్యామ్ లతో భూగర్భ జలాలు పెరిగాయన్నారు ఈ సంవత్సరం కూడా చెరువులకు, కుంటలకు, చెక్ డ్యామ్ లకు కాలువల ద్వారా నీటిని విడుదల చేసి పంటలకు నీరు అందించి రైతులకు మేలు చేకూర్చాలని కోరారు. ఉమ్మడి జిల్లా రైతాంగానికి భరోసానివ్వాలని జిల్లా రైతుల పక్షాన ఆయన విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ ది
# హిట్లర్ పాలన

- ఫోన్ ట్యాపింగ్ తో హరీశ్ రావు కు సంబంధం లేదు
- హరీశ్ రావు రాష్ట ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**దుబ్బాక :**
కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజా పాలన కాదు హిట్లర్ పాలన అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. హరీశ్ రావుపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయలేక, ప్రశ్నించే గొంతులను నొక్కివేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆ ర్, హరీశ్ రావు, కేటీఆర్ ని రాజకీయంగా ఎదుర్కోలేకనే రేవంత్ రెడ్డి చిల్లరగాళ్ళను ఉసిగొల్పుతూ, అక్రమ కేసులు బుకాయించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన నాయకుడు, ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సీనియర్ శాసనసభ్యులు, పది సంవత్సరాలు మంత్రిగా పని చేసిన వ్యక్తి హరీష్ రావు అని అన్నారు. ప్రజా సేవలో లక్షల మంది అభిమానులు సంపాదించుకున్న పబ్లిక్ లీడర్ ఆయన అని, వీధి రౌడీలు ఇచ్చే కంప్లైంట్ లపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేస్తారా అని ప్రశ్నించారు. నేర చరిత్ర ఉన్న వాళ్ళు చెప్పిన మాటలు పోలీసులు వింటూ ఎఫ్ఐఆర్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసులు అక్రమ కేసులు బనాయించడం శోచనీయమన్నారు. ఫోన్ ట్యాపింగ్ తో హరీశ్ రావుకు సంబంధం లేదు, వారిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.

## హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో
# అభివృద్ధి చేస్తా

- రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేస్తా
- ప్రజా సమస్యలపై ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తున్నాం
- గౌరవెల్లి పూర్తి చేసి నీళ్లందిస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్
- హుస్నాబాద్ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, మీడియా సమావేశం





**సిద్దిపేట :** హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో ముందుచుతానని, ఇప్పటికీ దాదాపు వెయ్యి కోట్లకు పైగా నిధులు హుస్నాబాద్ లో వివిధ పనుల అభివృద్ధికి విడుదల అయ్యాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా బుధవారం హుస్నాబాద్ ఎల్లమ్మ ఆలయం వద్ద మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఎలాంటి ఇబ్బందులూ రావద్దని ప్రజా సంక్షేమం లో లోటు లేకుండా చూడాలని కోరుకున్నట్టు తెలిపారు. తెలంగాణ లో ప్రజాస్వామిక పరిపాలన మంచిగా ఉండాలని హుస్నాబాద్ చారిత్రాత్మక ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేయడం జరిగిందన్నారు. హుస్నాబాద్ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే, మంత్రిగా అవకాశం వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా పార్టీ కార్యక్రమాలు, మంత్రిగా విధి నిర్వహణలో మాత్రమే నిమగ్నమై ఉన్నామన్నారు. ప్రత్యేక అపాయింట్మెంట్ కోసం హుస్నాబాద్ ప్రజల సమస్యల పై అక్కడ ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తున్నామన్నారు. పని చేసే వారికి పదవులు వస్తాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే వారు సిద్ధంగా ఉండాలన్నారు.

ఎన్నికల్లో సహకరించిన సీపీఐకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యలు ఏమున్నా రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తామన్నారు. చౌటపల్లి గ్రామస్తులకు బలవంతం చేయడం లేదని, పారిశ్రామిక కారిడార్ కు సహకరించాలన్నారు. నియోజకవర్గంలో ఉన్న 160 గ్రామాల్లో ఎంత భూమి ఉంది, ఎంత నీటి పారుదల జరుగుతుందనే డిటైల్స్ ఉన్నాయన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్లు అందిస్తామన్నారు. కోహెడ మండలం బస్వపూర్, మొరేటి పల్లి గ్రామాలకు రంగనాయక సాగర్ నుండి సాగు నీరు అందుతుందని, కొంత భూసేకరణ ఇబ్బందులు ఉన్నాయన్నారు. సైదాపూర్ కెనాల్ 3 కింద రూ.230 కోట్లు కేటాయిస్తే పూర్తవుతుందన్నారు. ఎల్కతుర్తి, భీమదేవరపల్లి కి దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీళ్లు వస్తాయన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుందన్నారు. రైతుల రుణాలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. భూకంపం చిన్నగా వచ్చిందని సమాచారం వస్తుందని, ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేవని, ఎక్కడ అతి ప్రాణ నష్టాలు జరగలేదన్నారు.

- 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి
- పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి
- సిద్దిపేటలో ఎమ్మెల్సీ ఎన్నికల ఇంటింటి ప్రచారం





**సిద్దిపేట :**
ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పోరా డుతానని పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి అన్నారు. మెదక్- నిజా మాబాద్ -ఆదిలాబాద్ కరీంనగర్ ఉపాధ్యా య ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేం దర్ రెడ్డి బుధవారం రాత్రి సిద్దిపేట పట్టణం లో ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. సిద్దిపేటలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో ఉపాధ్యాయుల ఇళ్లకు వెళ్లి ఉపాధ్యాయులను ప్రత్యక్షంగా కలిసి ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ సంఘం బలపరిచిన అభ్యర్థి గా తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు, ప్రభుత్వం వెంటనే 317 బాధిత ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలన్నారు. కేవలం మ్యూచువల్, స్పౌస్ ,హెల్త్ గ్రౌండ్స్ కాకుండా సూపర్ న్యూమ రీ పోస్టులు సృష్టించి స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలన్నారు. ఎమ్మెల్సీగా ఉపాధ్యాయుల సమస్యల పట్ల తగు విధంగా స్పందించి పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తాన న్నారు. సీపీఎస్ రద్దుకై పీఆర్టీయూ సంఘం పోరాటం చేస్తోందని, ఉపాధ్యాయ ఉద్యోగులకు పాత పెన్షన్ సాధించి పెడతామని, కేజీబీవీ ఉపాధ్యాయులకు త్వరలోనే మినిమం టైమ్ స్కేల్ ఇప్పిస్తామన్నారు. మోడల్ స్కూల్ కు జీరో వన్ జీరో కింద జీతాలు ఇప్పిస్తామని, విద్యా రంగా అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. ప్రచార కార్యక్రమంలో పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధరాసుపల్లి శశిధర శర్మ, సిద్దిపేట అర్బన్ మండల శాఖ అధ్యక్షులు వంగ వెంకట్ రాంరెడ్డి, నంగునూరు మండల అధ్యక్షులు ఎర్ర పార్థసారధి, సిద్దిపేట రూరల్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకట్ నరసింహ రెడ్డి, శ్రీశైలం, చిన్నకోదూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవీందర్ రెడ్డి, కిషన్ రెడ్డి, నారాయణరావుపేట మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తొగుట మండల శాఖ అధ్యక్షులు రామచంద్రారెడ్డి, మిరుదొడ్డి మండల అధ్యక్షులు మహేందర్, భూంపల్లి మండల ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, దౌల్తాబాద్ అధ్యక్షులు రాజిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సురేందర్ రెడ్డి, నీలం శ్రీనివాస్, మల్లారెడ్డి, రజనీకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీహరి, దశరథం, లక్ష్మణ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా ఎర్రబోలు రాజిరెడ్డి

**సిద్దిపేట :**
జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా సిద్దిపేట పట్టణ రెండో వార్డు నర్సాపూర్ కు చెందిన ఎర్రబోలు రాజిరెడ్డి బుధవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సిద్దిపేట నియోజకవర్గ ఇన్ చార్జి పూజల హరికృష్ణ, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గోపికృష్ణ, జిల్లా, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూస్తానని అన్నారు.

# సిద్దిపేట ఆర్ఎంపీ, పీఎంపీ అధ్యక్షుడిగా చంద్రారెడ్డి

- సిద్దిపేట ఆర్ఎంపీ, పీఎంపీ యూనియన్ భవన్ లో నూతన కమిటీ ఎన్నిక



**సిద్దిపేట : :** సిద్దిపేట ఆర్ఎంపీ, పీఎంపీ అధ్యక్షుడిగా చంద్రారెడ్డి ఎన్నికయ్యారు. సిద్దిపేట ఆర్ఎంపీ, పీఎంపీ యూనియన్ భవన్ లో బుధవారం నూతన కమిటీ ఎన్నికున్నారు. ఎన్నికల కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బాలరాజు, జిల్లా అధ్యక్షుడు వైకుంఠం హాజరయ్యారు. కార్యదర్శిగా లింగారెడ్డి, కోశాధికారిగా కుమార స్వామి, సహాయ కోశాధికారి విశ్వనాథ్, ఉపాధ్యక్షుడిగా గంగాధర్, నరేంధర్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా కన్నయ్య, విశ్వనాథ్ లు ఎన్నికయ్యారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

## షేక్ రియాజ్ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు



**కొమురం భీం కాగజ్నగర్ : డిసెంబర్ 04.** : కాగజ్నగర్ పట్టణంలోని ద్వారకా నగర్ కు చెందిన షేక్ రియాజ్ మంగళవారం రాత్రి పరమపదించారు. ఈ విషయం తెలుసుకున్న సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.

# కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో భూ ప్రకంపనలు



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : డిసెంబర్ 4,** :ఆసిఫాబాద్ జిల్లాలోని పలు మండలాల్లో ఉదయం 7:40 నిమిషాల ప్రాంతంలో స్వల్ప భూ ప్రకంపనలు వచ్చాయి. కాగజ్నగర్, కౌటాల, చింతల మానేపల్లి, బెజ్జూర్ మండలాల్లో రెండు సెకండ్లు పాటు భూమి కనిపించింది. దీంతో ఇళ్లలోని వస్తువులు కింద పడిపోయాయి. కొన్నిచోట్ల గోడలకు పగుళ్లు వచ్చాయి. ప్రజలు భయాందోళనకు గురై ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్సీ దండే విఠల్



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా : డిసెంబర్ 04,:** కౌటాల మండలం వీరవెల్లి మరియు శీర్ష గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన ఎమ్మెల్సీ దండే విఠల్. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ సిడం గణపతి, కౌటాల మాజీ ఎంపీపీ బసర్కార్ విశ్వనాథ్, కాంగ్రెస్ నాయకులు జగ్గా గౌడ్, నయీమ్, డబ్బా గోపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గా రెండో సారి కోట గోపి ఎన్నిక



**సూర్యాపేట : డిసెంబర్ 04,** :నవంబర్ 29,30 డిసెంబర్ 01 తేదీలలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో జరిగిన సీపీఎం జిల్లా మూడవ మహాసభలో రెండో సారి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గా ఎన్నికైనట్టు ఆయన తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ 2004 లో ఎస్ఎఫ్ఐ విద్యార్థి రంగం ద్వారా పార్టీ సభ్యునిగా చేరి సూర్యపేట పట్టణ కమిటీ సభ్యుడిగా,పట్టణ కార్యదర్శిగా పనిచేశారు.సూర్యాపేట నూతన జిల్లా గా ఏర్పడ్డ తరువాత పార్టీ జిల్లా కమిటీ సభ్యుడిగా,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శిగా, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గా పనిచేస్తూ ప్రస్తుతం జరిగిన సీపీఎం జిల్లా మూడవ మహాసభలో రెండో సారి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గా ఎన్నికైనట్లు తెలిపారు. జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించి పార్టీ నీ బలోపేతం చేయడానికి అవకాశం కృషి చేస్తానని తెలిపారు.

## ఏడాది పాలనలో రైతు భరోసా ఎక్కడా.?



**ఆసిఫాబాద్: డిసెంబర్ 04,** కొమురంభీం (ఆసిఫాబాద్) జిల్లా కౌటాల మండల కేంద్రంలోని, తాసిల్దార్ కార్యాలయం ఎదుట రైతు భరోసా అందించలేని రైతులంతా రహదారి పై బైఠాయించి, నిరసన తెలిపిన కొమురంభీం జిల్లా రైతులు. అనంతరం వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటి నుండి రైతుబంధు పథకం పైన ప్రతి ఒక్క రైతుకు రెండు విడుతలుగా పదివేల రూపాయలు ప్రతి ఒక్క రైతుకు రైతుబంధు వచ్చేది. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుబంధు పేరు మార్చి, రైతు భరోసా పథకాన్ని సృష్టించారు. అయినా గాని సంవత్సరం గడువు తీరిపోయిన, రైతుల ఖాతాల్లో రైతు భరోసాకు సంబంధించిన పైసలు వేయడం లేదని కొమరం భీం జిల్లా రైతులు వాపోతున్నారు. వీరికి మద్దతుగా సిర్పూర్ అసెంబ్లీ మెంబర్ డాక్టర్ పాల్వయి మద్దతు తెలిపారు.

# ఇక నుంచి నిఘా నీడలో కాకినాడ పోర్టు.. చీమ చిటుక్కుమన్నా తెలిసిపోయేలా భద్రత?

**కాకినాడ : డిసెంబర్ 4,** :అధికారుల సహకారం వల్లే గ్రామీణ స్థాయి నుంచి పోర్టు వరకు బియ్యం సరఫరా జరుగుతుందని ఆరా తీసినట్లు తెలుస్తోంది.ఆయన ఒకే ఒక్క పర్యటనతో రేషన్ బియ్యం మాఫియా షేక్ అయిపోతోంది. సీజ్ ది షిప్ ట్రెండింగ్ టాపిక్ అయింది. చంద్రబాబుతో పవన్ భేటీ..తర్వాత మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు చర్చలతో..కాకినాడ పోర్టుపై నిఘా పటిష్టం చేయబోతున్నారు.ఓ సీనియర్ ఐపీఎస్ ఆధ్వర్యంలో స్పెషల్ సెక్యూరిటీ టీమ్‌ను పెట్టి.. అడుగు తీసి అడుగు వేయాలంటే కూడా పోలీస్ కనుసన్నుల్లోనే జరిగేలా పావులు కదుపుతోందట. షిప్ సీజ్.. అధికారుల వైఫల్యం..ఈ హడావుడి కంటే పోర్టు మీదే ఓ కన్నేసి పెడితే..అందరి లెక్కలు తేలుతా యని భావిస్తున్నారట. ప్రత్యేక భద్రతా అధికారి పర్యవేక్షణలో నిఘా పెడితే..కాకినాడ పోర్టులో జరుగుతోన్న దందా అంతా బయటికి వస్తోందని అనుకుంటుంటోందట.

ప్రత్యేక భద్రతా వ్యవస్థ..డేడికేటెడ్‌గా పోర్టులోనే ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. లోకల్ పోలీస్‌లు వెళ్లి పర్యవేక్షణ పెట్టడం కంటే.. ఓ స్పెషల్ టీమ్ 24 హవర్స్ పోర్టులోనే విధులు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారట. అలా పోర్టులో ఏం జరిగిన వెంట వెంటనే తెలిసిపోయేలా.. ప్రతీ అక్రమ దందాకు అక్కడే చెక్ పెట్టేలా పకడ్బందీ వ్యూహం రెడీ చేస్తున్నారట. అధికారులతో టీమ్ ఏర్పాటు! ఇప్పటికే బియ్యం లోడ్‌తో పట్టుబడిన షిప్ సీజ్ తమ అధీనంలోనే ఉందని కలెక్టర్ షన్మోహన్ ప్రకటించారు. రెవెన్యూ, పోలీస్, సివిల్ సప్లై..పోర్ట్, కస్టమ్స్ అధికారులతో టీమ్ ఏర్పాటు చేసి..రెండు రోజులు ప్రత్యేక టీమ్‌లతో క్షేత్రస్థాయి పరిశీలన చేయనున్నారు. ఎక్కడెక్కడి నుంచి బియ్యం పోర్టుకు చేరుతున్నాయో..లింకులు ఏంటో బయటికి తీసేందుకు రెడీ అవుతున్నారు.రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపే విషయంలో తగ్గేదేలే అంటోంది ఏపీ సర్కార్. కాకినాడ పోర్టులో భద్రతను పటిష్టం చేయాలని డిసైడ్ చేసింది. రేషన్



బియ్యం అక్రమ రవాణా, కాకినాడ పోర్టులో వ్యవహారాలపై మంత్రులు జరిపిన సమీక్షలో కీలక విషయాలు తెలిశాయట. కిందిస్థాయి అధికారుల నుంచి ఉన్నతాధికారుల వరకు చాలా మంది రైస్ మాఫియాకు సహకరిస్తున్నట్లు అనుమానిస్తున్నారు.అధికారుల సహకారం వల్లే గ్రామీణ స్థాయి నుంచి పోర్టు వరకు బియ్యం సరఫరా జరుగుతుందని ఆరా తీసినట్లు తెలుస్తోంది. రేషన్ బియ్యం విదేశీ ఎగుమతులకు అడ్డాగా తయారైన కాకినాడ పోర్టులోనే..బియ్యం రీసైక్లింగ్ కూడా జరుగుతుందట. పోర్టులోని గోదాములను లీజుకు తీసుకుని రేషన్ బియ్యాన్ని నూకలు చేయడం, పాలిష్ పట్టి సిల్కీ రైస్‌గా మార్చడానికి యంత్రాలను ఏర్పాటు చేసుకున్నారట. దీంతో పోర్టుపై పోలీస్ నిఘాను ఇంకా పటిష్టం చేసి..బియ్యం అక్రమ రవానా జరిగే ఏరియాల్లో అనుభవమున్న అధికారులను నియమించి..ఉక్కుపాదం మోపాలని డిసైడ్ అయినట్లు చెబుతున్నారు.కాకినాడ పోర్టు భద్రతలో భాగంగా చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ నియమిస్తారట. ఆయన ఆధ్వర్యంలోనే పోర్టు పరిసర ప్రాంతాల్లో నిఘాను పటిష్టం చేయనున్నారు. షిప్పుల వారిగా అధికారులు..అవసరమైతే సీసీ కెమెరాల పర్యవేక్షణలో పోర్టును తమ అధీనంలోకి తీసుకుంటే రేషన్ బియ్యం మాఫియాను చావు దెబ్బ కొట్టొచ్చని భావిస్తున్నారు.

అలా విదేశాలకు బియ్యం ఎగుమతికి అడ్డాగా ఉన్న కాకినాడ పోర్టునే పూర్తిగా తమ అధీనంలోకి తీసుకుంటే రైస్ మాఫియా ఆగడాలను అడ్డుకోవచ్చని ప్లాన్ చేస్తున్నారట.కాకినాడ పోర్టు పరిశీలనలో భాగంగా సీజ్ ది షిప్ అంటూ పవన్ చేసిన వ్యాఖ్యలు ట్రెండింగ్‌గా మారాయి. అయితే పవన్ చెప్పినంత ఈజీగా షిప్‌ను సీజ్ చేయడం సాధ్యం కాదని, అంతర్జాతీయంగా ఈ ప్రభావం ఉంటుందన్న చర్చ జరిగింది. అయితే షిప్‌ను ఆపే అధికారం కస్టమ్స్ అధికారులకు ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ స్టేట్‌మెంట్ ఇచ్చే వరకే పవన్ కామెంట్ మీద రాజకీయ రచ్చ కంటిన్యూ అయింది. పవన్ టూర్ మీద వైసీపీ సెటైర్లు వేస్తోంది. రేషన్ బియ్యం అక్రమంగా విదేశాలకు తరలుతున్నది నిజమని.. దాన్ని అరికట్టడంలో విఫలమైనట్లు ఒప్పుకున్నారని విమర్శిస్తోంది. రేషన్ బియ్యం తరలింపు జాతీయస్థాయి కుంభకోణమంటున్నారు ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల. సీబీఐతో విచారణ జరిపించాలని ఆమె డిమాండ్ చేశారు. సీజ్ ది షిప్ అంటూ పవన్ చేసిన కామెంట్స్ నుంచి స్పెషల్ సెక్యూరిటీ టీమ్ ఏర్పాటు వరకు కాకినాడ పోర్టుపై అప్డేట్స్ వస్తూనే ఉన్నాయి. ఫైనల్‌గా గ్రామీణ స్థాయి నుంచే రేషన్ బియ్యం దందాకు చెక్ పెట్టడంతో పాటు..పోర్టును పూర్తిగా ప్రక్షాళన చేయాలని కూటమి సర్కార్ డిసైడ్ అయిందట. ద్విముఖ వ్యూహంతో రేషన్ రైస్ స్మగ్లింగ్‌కు ఎండ్ కార్డ్ వేయాలని ఫిక్స్ అయిందంటున్నారు.

అంతర్జాతీయంగా ఈ ప్రభావం? త్వరలోనే మరిన్ని చర్యలు ఉంటాయని.. తన, మన అని తేడా లేకుండా..రేషన్ బియ్యం మాఫియా విషయంలో సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చాలా సీరియస్‌గా ఉన్నారని అంటున్నారు కూటమి నేతలు. వైసీపీ విమర్శలు తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం తప్ప వాస్తవాలను మాత్రం ఒప్పుకోవడం లేదని రివర్స్ అటాక్ చేస్తున్నారు. చూడాలి మరి ఈ వ్యవహారం పొలిటికల్‌గా ఇంక ఎంత వరకు వెళ్తుందో.

# ఆశాలకు ఫిక్స్డ్ వేతనం రూ 18,000/- చెల్లించాలి

**లెప్రసీ, పల్స్ పోలియో, టిబి బకాయి పారితోషికాలు చెల్లించాలి**

**పని భద్రత కల్పి స్తూ ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలి**

**సామాజిక భద్రత కల్పిస్తూ నెలకు పదివేల రూపాయలు పెన్షన్ గా చెల్లించాలి**

**ఆశాలను కార్మికులుగా గుర్తించి కార్మిక చట్ట పరిధిలోకి తేవాలి**

**ఆశా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి**





**వరంగల్ : డిసెంబర్ 4,** :వరంగల్ జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు చినగారి రాణి అధ్యక్షతన ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ధర్నాను ఉద్దేశించి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, లెప్రసి, పల్స్ పోలియో, టిబి బకాయి పారితోషికాలు వెంటనే చెల్లించాలని ఇతర సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. మాధవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా కార్యకర్తలు గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, వీరు మాతా శిశు మరణాల రేటు తగ్గించడంలో, ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేరవేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని తెలియచేశారు. గ్రామీణ స్థాయిలో ప్రజలకు ఆరోగ్య వ్యవస్థకు మధ్య వారధిగా పని చేస్తున్నారని అయినా ప్రభుత్వం వీరి సమస్యలను పట్టించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు.

ఆశాలు కోరుతున్నది గొంతెమ్మ కోర్కెలు కాదని, వీరికి ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చేముందు ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలు ఇస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారని వెంటనే ఆ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆశాల రిప్రజెంటేషన్ కలెక్టర్ కి ఇవ్వడం జరిగింది. పై సమస్యలపై కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి ఆశల సమస్యలను తీసుకెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాలోతు సాగర్, ముక్కెర రామస్వామి, ఆశా జిల్లా కార్యదర్శి చైతన్య, నాయకులు కళ్యాణి, సుజాత, రజిని, కవిత, మల్లీశ్వరి, రమ, మాధవి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలనుతనిఖీ చేసిన జిల్లా సబ్ కలెక్టర్



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : డిసెంబర్ 04:** కొమురం భీం జిల్లాలోని బెజ్జూరు మండల కేంద్రాల్లో ఉన్నటువంటి గిరిజన ఆశ్రమ పాఠశాలను జిల్లా సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా వంట సామాగ్రిని అదేవిధంగా కూరగాయలు బియ్యం ఇతర సామాన్లను పరిశీలించారు. నాసిరకమైన భోజనం పెడితే చర్యలు తప్పవని నాణ్యమైన భోజనాన్ని పిల్లలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వెంట తహసిల్దార్ భువనేశ్వర్, ఎస్సై ప్రవీణ్, హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే హరీష్ బాబు మరియు ఎమ్మెల్సీ దండే విటల్



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : డిసెంబర్ 04:** : బెజ్జూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే హరీష్ బాబు ఎమ్మెల్సీ దండే విటల్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని 73 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు వచ్చినట్లు తెలిపారు. కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు ప్రభుత్వం ఇచ్చే కానుకని ఎమ్మెల్సీ దండేవిటల్ తెలిపారు. ఎమ్మెల్యే హరీష్ బాబు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నిష్పక్షపాతంగా కల్యాణ లక్ష్మి చెక్కులను అందరికీ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ గణపతి, కాంగ్రెస్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బెజ్జూర్ ప్రధాన చౌరస్తాలో వాహనాల తనిఖీ ఎస్సై ప్రవీణ్ కుమార్



**బెజ్జూర్ :డిసెంబర్ 04,:**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూరు మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఎస్సై ప్రవీణ్ కుమార్ వాహనాలు తనిఖీ చేశారు. వాహనాలకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలు లేని వారికి జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. వాహనదారులు వాహనాలకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పెద్దపల్లి జిల్లాపై సీఎం రేవంత్ వరాల జల్లు



**పెద్దపల్లి : డిసెంబర్ 4,** :పెద్దపల్లి జిల్లాపై సీఎం రేవంత్ వరాల జల్లు సీఎం రేవంత్‌రెడ్డి పెద్దపల్లి జిల్లాపై వరాల జల్లు కురిపించారు. పెద్దపల్లికి రూరల్ పోలీసు స్టేషన్, మహిళా పోలీసు స్టేషన్, ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌ను మంజూరు చేశారు. అలాగే ఎలిగేడు మండల కేంద్రంలో పీఎ స్ , వ్యవసాయ మార్కెట్, పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిని 100 పడకలకు పెంపు, మంథనిలో 50 పడకల ప్రభుత్వాసుపత్రి నిర్మాణానికి ఉత్తర్వులు ఇచ్చారు. గుంజప డుగులో పీహెచ్సి ఏర్పాటు, పెద్దపల్లికి 4 వరుసల బైపాస్‌రోడ్ మంజూరు చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

# ఆసరా పెన్షన్లను రెట్టింపు చేయాలి సిపిఐ ధనుంజయ నాయుడు డిమాండ్

**పెన్ పహాడ్ : డిసెంబర్ 4, :** ఎన్నికల సందర్భంగా ఆసరా పెన్షన్లు రెట్టింపు చేస్తామని నేటి ముఖ్యమంత్రి నాటి ఎన్నికల సభలో హామీ ఇచ్చారని, ముఖ్యమంత్రిగా ఎన్నికై సంవత్సరమైన సందర్భంగా ఆసరా పెన్షన్లు రెట్టింపు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు బుధవారం నాడు ఆయన పెన్ పహాడ్ మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ వృద్ధులకు ఇచ్చే ?2000 రూపాయల పెన్షన్లు 4000 రూపాయలకు పెంచాలని వికలాంగులకు ఇస్తున్న 3 వేల రూపాయల పెన్షన్లు 6 వేలకు పెంచాలని ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అలవిగాని వాగ్దానాలు ఇచ్చిందని, వాటిని అమలు చేయలేక నేడు తలలు పట్టుకుంటున్నారని, కళ్యాణ లక్ష్మి పథకంలో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానని వాగ్దానం చేసి సంవత్సర గడిచిన ప్పటికీ ఆ వాగ్దానం అమలు కాలేదని, 18 సంవత్సరాల నిండి వివాహ మైన మహి ళలకు నెలకు 2500 రూపా యల నగదు




ఇస్తామని రైతు భరోసా రైతు రుణమాఫీ వాగ్దానాల అమలులో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేక పోవడం వల్ల ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల కొంత వ్యతిరేకత ప్రారంభమైందని,అందువల్ల రేవంత్ సర్కారు తగు జాగ్రత్తలు తీసుకొని మసలు కోవాలని ఆయన హితవు పలికారు వితంతువులకు వృద్ధులకు వికలాంగులకు ఇచ్చే పెన్షన్లను 25వ తారీకు వచ్చిన ఇవ్వకుండా గత ప్రభుత్వం మాదిరిగానే ఇబ్బందులపాలు చేస్తుందని, ప్రజలలో ఒకటవ తేదీ నుంచి 5వ తేదీ వరకు లబ్ధిదారుల ఇళ్లకే పెన్షన్ పంపించాలని ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీసుకోవాలని,
రేషన్ కార్డులు అవిగో ఇవిగో అంటూ కాలంవెల్లబుచ్చు తున్నారని తక్షణమే నూతన రేషన్ కార్డులు పంపిణీ ప్రక్రియ చేపట్టాలని ఆయన కోరారు. ఆయన వెంట బిసి హక్కుల సాధన సమితి నాయకులు తొట్ల ప్రభాకర్, ఖమ్మంపాటి రాము పాల్గొన్నారు

# మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ రేపే ప్రమాణ స్వీకారం



**మహారాష్ట్ర :డిసెంబర్ 04**
మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎంపికపై కొనసాగుతున్న సస్పెన్స్ ఎట్టకేలకు వీడిపో యింది. ముఖ్యమంత్రిగా బీజేపీ సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ను ఆ పార్టీ ఎంపిక చేసింది. ఈమేరకు బుధవారం జరిగిన పార్టీ కోర్ కమిటీ మీటింగ్ లో దేవేంద్ర ఫడ్నవీస్ ను ఎన్నుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. దీనిపై బుధవారం సాయంత్రానికి అధికారిక ప్రకటన వెలువడనున్నట్లు సమాచారం. దీంతో అసెంబ్లీ ఫలితాలు వెలువడిన నాటి నుంచి కొనసాగుతున్న సస్పెన్స్ వీడింది. గురువారం ముంబైలోని ఆజాద్ మైదాన్ లో ఫడ్నవీస్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.
డిప్యూటీ సీఎంలుగా ఏక్ నాథ్ షిండే, అజిత్ పవార్ లు కూడా ప్రమాణస్వీకారం చేస్తారని తెలుస్తోంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, శివసేన (షిండే), ఎన్సీపీ (అజిత్) పార్టీలు మహాయుతి కూటమిగా కలిసి పోటీ చేసిన విషయం తెలిసిందే. కూటమికి మొత్తం 233 సీట్లు దక్కగా.. అందులో బీజేపీ సింగిల్ గానే 132 సీట్లు గెలుచు కుంది. దీంతో మరోసారి సీఎం పదవిని చేపట్టాలని ఏక్ నాథ్ షిండే భావించ గా.. కూటమిలో అత్యధిక సీట్లు గెల్చుకున్న తమకే సీఎం సీటు దక్కాలని బీజేపీ పట్టుబట్టింది. సీఎం సీటును ఈసారి వదులుకోబోమని, దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడతారని ఆ పార్టీ నేతలు ప్రకటనలు చేశారు. ఈ విషయంపై కూటమిలో పలు భేదాభిప్రా యాలు వ్యక్తమయ్యాయి. దీంతో ప్రభుత్వ ఏర్పాటు ఆలస్యమవుతూ వచ్చింది. ఎట్టకేలకు సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ బాధ్యతలు చేపట్టేందుకు కూటమి పార్టీల మధ్య అంగీకారం కుదిరినట్లు సమాచారం.

# ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి : రాజ్ కుమార్ రెడ్డి

**కొల్లంపల్లి గ్రామంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ**



**నారాయణపేట: డిసెంబర్ 04న్యూస్ :**ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని భీష్మ రాజ్ ఫౌండేషన్ ఛైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి సూచించారు. నారాయ ణపేట జిల్లా కొల్లంపల్లి గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి 18 మహా పడిపూజ మహెూత్సవం అయ్యప్ప స్వాముల జయజయ ద్వానాల మధ్య, భక్తుల కోలాహలం నడుమ కన్నుల పండువగా బుధవారం జరిగింది. దేవేందర్ గౌడ్ గురు స్వామి చేపట్టిన అయ్యప్ప స్వామి 18వ పడిపూజా మహెూత్సవానికి భీష్మరాజ్ ఫౌండేషన్ ఛైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులతో కలిసి హాజరై స్వామి వారిని దర్శించు కు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లంపల్లి గ్రామంలో కనివిని ఎరుగని రీతిలో అయ్యప్ప స్వామి మహా పడిపూజను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్ర`మంలో ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, గోపాల్, కృష్ణ, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీని వాస్, నర్సి ంహ, సంతోష్, మధుసూదన్ రెడ్డి, గురుస్వాములు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# మార్చిలోనే ఆ ఎగ్జామ్స్: ఏపీపీఎస్సీ




**ఆంధ్రప్రదేశ్ :డిసెంబర్ 4,**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నాలుగు వేర్వేరు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్లను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవలే విడుదల చేసిన విషయం తెలిసిందే.ఇదిలా ఉంటే ఆ ఉద్యోగాలకు సంబంధించి పరీక్ష తేదీలను ఏపీపీఎస్సీతాజాగా ప్రకటించింది ఆ ఎగ్జామ్స్ అన్ని 2025 మార్చి 24,25,26,27 తేదీల్లో, నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ కార్యదర్శి ప్రదీప్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

# సౌదీలో చిక్కుకున్న కార్మికులను వెంటనే స్వదేశానికి తీసుకు రావాలి

**కేంద్ర విదేశాంగ శాఖ మంత్రిని కోరిన పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు శ్రీకాకుళం జిల్లాలోని బాధిత కుటుంబాలకు భరోసా కల్పించాలని వినతి**



**న్యూఢిల్లీ : డిసెంబర్ 4,**
ఉపాధి నిమిత్తం విదేశాలకు వలస వెళ్లి, మోసపూరిత యాజమాన్యాల చేతిలో చిక్కుకున్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన కార్మికులను తిరిగి స్వదేశానికి తిరిగి తీసుకు వచ్చేందుకు కృషి చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ను ఢిల్లీలో మంగళవారం కలిసి, వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నుంచి సౌదీ అరేబియా వెళ్లిన 22 మంది యాజమాన్యం మోసపూరిత వైఖరితో గత 2 నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తినేందుకు ఆహారం సైతం లేకపోవడంతో అల్లాడుతున్నారని, శ్రీకాకుళం జిల్లాల్లోని బాధిత కుటుంబాలు సైతం ఎంతో ఆందోళనగా ఉన్నారని వివరించారు. సమస్యపై వెంటనే చొరవ కల్పించుకోవడంతో పాటు కార్మికులను క్షేమంగా స్వదేశానికి తిరిగి తీసుకు వచ్చేందుకు కృషి చేయాలని కోరారు. అలాగే బాధితులకు సత్వర సాయం అందించేలా సౌదీ లోని భారత ఎంబసీకి సమాచారం అందించాలని విన్నవించారు. దీనిపై జైశంకర్ సానుకూలంగా స్పందించారు.

# గ్రామాల్లో పాడి పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

**జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో**



**చెన్నరావుపేట,4 డిసెంబర్** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,కోనాపురం గ్రామంలో బుధవారం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక ఉప్పరపల్లి ప్రాథమిక పశు వైద్య కేంద్రం వైద్యధికారిని డా.బి.రాధిక, ప్రాథమిక పశు వైద్య కేంద్రం చెన్నారావుపేట్ అధికారి డా.జె.మంజిలాల్ హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ: ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదుడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ద్వారా పశు వైద్యశాలల్లో మరియు గోపాల మిత్రులు వద్ద సార్టెడ్ సెమన్ అందుబాటులో ఉన్నదని తెలిపారు.ఈ యెక్క గొప్ప అవకాశాన్ని పాడి రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ శిబిరానికి వచ్చిన 136 పాడి పశువులకు పరీక్షలు నిర్వహించారు.అలాగే గర్భకోశ వ్యాధులతో ఉన్న పాడి పశువులకు చికిత్సలు చేసి ఉచితంగా రైతులకు మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ ఎండి.జహంగీర్, కల్లేపు.ప్రసాద్, ఎ.రమేష్, బి.లక్ష్మీనారాయణ, సిహెచ్.ప్రసాద్, బి.మధుకర్, కె.రాజకుమార్, కోనాపురం, కాలనీ తండా మరియు బాల్ నాయక్ తండ పాడి రైతులు పాల్గొన్నారు.

# పేద మధ్య తరగతి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం

**బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**వరంగల్: డిసెంబర్ 4,** నర్సంపేట పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి వర్యులు గంగాపురం కిషన్ రెడ్డి గారి ఆదేశానుసారం, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ సూచన మేరకు నర్సంపేట నియోజకవర్గ యాత్ర ప్రముఖ్ కట్ల రామచంద్రారెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో ముఖ్యఅతిథిగా బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై చార్జ్ షీట్ ను విడుదల చేయడం జరిగింది.అనంతరం రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...
ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని పత్రికా సమావేశం ముఖంగా డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇల్లు లేని నిరుపేదలకు గృహ నిర్మాణానికి ఇందిరమ్మ ఇల్లు పేరిట నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేస్తా అని చెప్పారు.కానీ ఇప్పటివరకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదు కావున ఇప్పటికైనా మీరు రాహుల్ గాంధీ ఇందిరా గాంధీ సోనియా గాంధీ సంకర గాంధీ ఏ పేరు అయన పెట్టుకో కానీ ఇచ్చిన హామీ మాత్రం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సపోటా మిర్చి పండించే ఏకైక ప్రాంతం నర్సంపేట నియోజకవర్గం కావున ఈ ప్రాంతంలో గత 40 సంవత్సరాల నుండి క్రితం నుండే కానాపురం మండలం అశోక్ నగర్ ప్రాంతంలో మిర్చి పరిశోధక కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ముగ్గురు ఎమ్మెల్యేలు మారిన ఆ హామీ ఎప్పటి వరకు నెరవేరలేదని తెలియజేశారు.నర్సంపేట లో ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణానికై కేంద్ర ప్రభుత్వం జాతియ ఆరోగ్య మిషన్ ద్వారా 67 కోట్లపై చిలుకు నిధులను మంజూరు చేస్తే ఆ ప్రభుత్వం మెడికల్ కళాశాలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరియు గౌరవ ప్రస్తుత శాసనసభ్యులు విఫలమైనారు అని తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా కూడా ఇప్పటివరకు తెలంగాణ ఎలాంటి అభివృద్ధిని నోచుకోలేదని తెలియజేశారు. మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అని ఓటు వేసి అధికారంలోకి తీసుకు వస్తే పరిపాలన చేయడంలో విఫలమై ఇప్పుడు కొత్తగా విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు అని చెప్పారు.నీళ్లు నిధులు నియామకాల పేరుతో పోరాటాలు చేసి ఆత్మ బలిదానాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ దొరల పాలనలో పది సంవత్సరాలు ఇబ్బంది పడిందని అందరూ ఆలోచించి మార్పు రావాలని కాంగ్రెస్ కు ఓటు వేశారు కానీ ఇప్పుడు పరిస్థితి మాత్రం దొంగల పాలనల తయారైపోయింది అని తెలియజేశారు. నర్సంపేటలో కొన్ని సంవత్సరంల నుండి వెనుకబడిన ప్రాంతాలు అయినటువంటి శాంతినగర్, లెనిన్ నగర్, ఇందిరమ్మ కాలనీ, పాత నర్సంపేట, తెలంగాణ కాలనీ, వీటిని 11 సంవత్సరాల నుండి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు కనీసం వారి బాధలు చూసిన నాయకుడు లేదు ఇదేనా మార్పు రావడం అంటే అని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి సంవత్సరమైనా కూడా ఇప్పటివరకు ఒక్క కొత్త రేషన్ కార్డును కూడా మంజూరు చేయలేదు. ఇదేనా ప్రజలు కోరుకున్న మార్పు అని డిమాండ్ చేశారు.ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడం కోసం ఇచ్చిన రైతు భరోసా హామీని ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే అమలు చేయాలని రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.యువ సంకల్పం పేరిట ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మహాలక్ష్మి పేరిట మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని చేయని యెడల ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ నిలబడి ప్రభుత్వాన్ని మెడలు వంచి నిలదీస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, నర్సంపేట కాంటెస్టెంట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ మరియు అజ్మీర శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు బానోత్ వీరన్న, జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, దళిత మోర్చా జిల్లా కో కన్వీనర్ కూనమల్ల పృధ్వీరాజ్, నియోజకవర్గ యాత్ర సహాప్రముఖ్ తాడుక వినయ్, నర్సంపేట పట్టణ కౌన్సిలర్లు జుర్రు రాజు యాదవ్ మరియు బోడ బోల్యా నాయక్, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, నల్లబెల్లి మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, చెన్నరావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, ఖానాపురం మండల అధ్యక్షులు ఆబోతు రాజు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, మండల నాయకులు, యువ మోర్చ నాయకులు పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యానికి క్రమశిక్షణ తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చు

**అనంతగిరి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు**

**వివిధ వేషధారణలతో అలరించిన విద్యార్థులు**



**అనంతగిరి: డిసెంబర్ 4, :**లక్ష్యానికి క్రమశిక్షణ తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చు అని అనంతగిర జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎస్ కే సలీం అన్నారు. బుధవారం అనంతగిరి మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.. అనంతరం వివిధ హెూదాల్లో వేషధారణలతో విద్యార్థులు అలరించారు. జిల్లా కలెక్టర్ గా వెన్నెల, ఎమ్మెల్యేగా అక్షయ, డీఈవోగా సిరి, ఎమ్మార్వో గా అమృత, ఎంఈఓ గా సీమ, ప్రధానోపాధ్యాయులుగా నీల, ఉపాధ్యాయులుగా విద్యార్థులు వివిధ హెూదాల్లో బాధ్యతలు నిర్వహించారు. అనంతరం వేషధారణలో విద్యార్థులు పోషించిన పాత్రలకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు బహుమతు లు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు వివిధ హెూదాల్లో వేసిన వేషధారణలో అలంకరించిన పాత్రలను విద్యార్థులు ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ తమ లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ లింగమ్మ, ఉపాధ్యాయులు సుకన్య, కనకరావు, బాలరాజు, లక్ష్మీ, గోవిందరెడ్డి, నాగమణి, సైదులు, కాశీం, జానకి రాములు, ఉపేంద్రమ్మ, జానిమియా, తదితరులు పాల్గొన్నారు.

# పాతపట్నంలో ఆవును చంపిన పెద్దపులి



**పాతపట్నం :డిసెంబర్ 4,**
గత వారం రోజులుగా శ్రీకాకుళం జిల్లా లో పెద్దపులి సంచరిస్తున్న విషయం తెలిసి ందే.పాతపట్నంమండలం తీమర గ్రామ సమీపంలో ఒక ఆవుపై దాడి చేసి దాన్ని సమీప తోటల్లోకి లాక్కెళ్లి తినేసిన ఆనవాళ్ల ను మంగళవారం అటవీ శాఖ సిబ్బంది గుర్తిం చారు. అనంతరం రొంపివలస మీదుగా కొరసవాడ గ్రామం వైపు పెద్దపులి వెళ్లినట్లుఅడుగుజాడలు గుర్తించారు. స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పాతపట్నం అటవీశాఖ రేంజ్ అధికారి అమ్మన్నాయుడు తెలిపారు.

# ఆర్టిఏ చెక్ పోస్టుపై ఏసీబీ అధికారులు తనిఖీలు



**జోగులాంబ గద్వాల అల్లంపూర్ డిసెంబర్ 4** మానవపాడు మండల పరిధిలో ఉన్న ఆర్టిఏ చెక్ పోస్టుపై ఏసీబీ అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. రవాణాశాఖపై ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ ఏసీబీ దాడులు జరిగినట్టు సమాచారం మంగళవారం. రాత్రి 8:00 నుంచి బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహించినట్లు సమాచారం. అంతరాష్ట్ర చెక్ పోస్టుల వద్ద నిత్యం వేలాది వాహనాల నుంచి లంచాలు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఏసీబీ అధికారులు రైట్ చేశారు. ఏఎంఐ అధికారులు రమేష్, అమృతవర్షిని, కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి, హెూమ్ గార్డ్ గోవిందులను ఏసీబీ అధికారులు విచారణ చేపట్టినట్లు తెలిసింది. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఏసీబీ అధికారులు దాడులు చేయడంతో..చెక్ పోస్టు ప్రాంతం నిర్మానుషంగా మారింది. ఒక్క వాహనం కూడా చెక్ పోస్ట్ దగ్గర నిలవకపోవడంతో..ఏం జరిగిందో అన్న పరిస్థితి అచెక్ పోస్టుపై ఏసీబీ అధికారుల దాడులుక్కడ ఏర్పడింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

# ఎక్కడైనా ఆడతాను.. తుది జట్టులోకి మాత్రం నన్ను తీసుకోండి: రోహిత్, గంభీర్‌తో కేఎల్ రాహుల్

ఆస్ట్రేలియాతో అడిలైడ్ లో జరగబోయే రెండో టెస్టు కేఎల్ రాహుల్ ఆడతాడా? ఒకవేళ ఆడితే ఏ స్థానంలో బరిలోకి దిగుతాడు? వీటిలో తొలి ప్రశ్నకు సమాధానం దొరికినా.. రెండో ప్రశ్నకు మాత్రం అతడు రిప్లై ఇవ్వలేదు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా శుక్రవారం (డిసెంబర్ 6) నుంచి ఆస్ట్రేలియాతో రెండో టెస్టు ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం (డిసెంబర్ 4) రాహుల్ మీడియాతో మాట్లాడాడు.తుది జట్టులోకి మాత్రం తీసుకోండి: కేఎల్ రాహుల్తొలి టెస్టులో కెప్టెన్ రోహిత్ శర్మ లేకపోవడంతో ఓపెనింగ్ చేసిన కేఎల్ రాహుల్.. ఇప్పుడు కెప్టెన్ తిరిగి రావడంతో ఎక్కడ ఆడతాడన్నది ప్రశ్నార్థకంగా మారింది. మూడో స్థానంలోకి శుభ్‌మన్ గిల్ కూడా వచ్చే అవకాశాలు ఉండటంతో మరోసారి రాహుల్ మిడిలార్డర్ కు పరిమితం కానున్నట్లు తెలుస్తోంది. అయితే తాను ఏ స్థానంలో అయినా ఆడతాను కానీ.. తుది జట్టులో మాత్రం తీసుకోండన్న స్పష్టమైన సందేశాన్ని పంపించాడు."తుది జట్టులో మాత్రం ఉండాలనుకుంటున్నాను. నన్ను ఎలాగైనా తీసుకోండి. వెళ్లి జట్టు కోసం ఆడాలని భావిస్తున్నాను. పరిస్థితులను బట్టి ఎలా పరుగులు చేయాలన్నది నేను చూసుకుంటాను. నా గేమ్ ను సాధ్యమైనంత వరకు సింపుల్ గా ఉంచాలనుకుంటున్నాను. అదృష్టవశాత్తూ నేను




వివిధ స్థానాల్లో ఆడాను. గతంలో అలా ఆడాలని అడిగినప్పుడు నాకు కాస్త సవాలుగా అనిపించేది. మొదటి 20, 25 బంతులు ఎలా ఆడాలి? ఎలా అటాక్ చేయాలన్నది మొదట్లో కాస్త గందరగోళంగా అనిపించేది. కానీ ఇప్పుడు వివిధ ఫార్మాట్లలో వివిధ స్థానాల్లో ఆడాను. మొదటి 25, 30 బంతులు జాగ్రత్తగా ఆడటం ఎంత ముఖ్యమో నాకు తెలుసు" అని కేఎల్ రాహుల్ అన్నాడు.చెప్పారు.. కానీ నేను చెప్పను: రాహుల్
రెండో టెస్టులో తాను ఏ స్థానంలో ఆడబోతున్నానో టీమ్ తనకు చెప్పిందని, అయితే దానిని బయటకు వెల్లడించనని ఈ సందర్భంగా రాహుల్ అన్నాడు. "నాకు చెప్పారు. కానీ దానిని మీతో పంచుకోకూడదని నాతో చెప్పారు" అని రాహుల్ నవ్వుతూ చెప్పాడు.తొలి టెస్టులో ఓపెనింగ్ చేయబోతున్నట్లు తనకు చాలా రోజుల ముందే చెప్పారని, దానికి సంసిద్ధం కావడానికి తనకు తగినంత సమయం దొరికిందని రాహుల్ వెల్లడించాడు. పెర్త్ టెస్టులో బౌన్సీ పిచ్ పై రాహుల్ రెండో ఇన్నింగ్స్ లో కీలకమైన 77 రన్స్ చేయడంతో పాటు ఆస్ట్రేలియా గడ్డపై తొలిసారి టీమిండియాకు 200కుపైగా తొలి వికెట్ భాగస్వామ్యం అందించిన ఘనతను యశస్వితో కలిసి అందుకున్నాడు.తొలి పింక్ బాల్ టెస్టుపై..కేఎల్ రాహుల్ తన కెరీర్లో తొలిసారి ఓ డేనైట్ టెస్టు ఆడబోతున్నాడు. మరి ఇందులో పింక్ బాల్ తో ఆడటానికి ఎంత వరకూ సిద్ధంగా ఉన్నాడని ప్రశ్నించగా.. తాను ఇప్పుడిప్పుడే అలవాటు పడుతున్నట్లు తెలిపాడు. "ఇది నా తొలి పింక్ బాల్ టెస్ట్ మ్యాచ్. జట్టులోని కొందరు ప్లేయర్స్ తో పోలిస్తే ఈ విషయంలో నాకు అంతగా అనుభవం లేదు.
పింక్ బాల్ తో ఆడేటప్పుడు ఎలాంటి సవాళ్లు ఎదురవుతాయో టీమ్మేట్స్ ను తెలుసుకొని అందుకు తగినట్లు మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రాక్టీస్ సెషన్ లో ఈ బంతిని చూడటం కాస్త కష్టంగా అనిపించింది. మరిన్ని ప్రాక్టీస్ సెషన్లతో దీనిని అధిగమించవచ్చు" అని రాహుల్ అన్నాడు.

# నేను ధోనీతో మాట్లాడటం లేదు.. పదేళ్లవుతోంది: హర్భజన్ షాకింగ్ కామెంట్స్

ధోనీతో తనకున్న విభేదాలపై హర్భజన్ సింగ్ మరోసారి స్పందించాడు. అసలు కారణమేంటో తెలియదు కానీ.. పదేళ్లుగా తాను ధోనీతో మాట్లాడటం లేదని భజ్జీ చెప్పడం గమనార్హం. అతని తాజా కామెంట్స్ చూస్తుంటే.. ఇద్దరి మధ్యా తెర వెనుక చాలానే జరిగినట్లు స్పష్టమవుతోంది. ధోనీ, హర్భజన్ కలిసి చివరిసారి ఇండియా తరఫున 2015లో సౌతాఫ్రికాతో జరిగిన వన్డే మ్యాచ్ లో ఆడారు.
ధోనీతో మాట్లాడక పదేళ్లవుతోంది: హర్భజన్హర్భజన్ సింగ్ ఈ మధ్యే న్యూస్ 18తో మాట్లాడాడు. ఈ సందర్భంగా తాను ధోనీతో మాట్లాడని విషయాన్ని వెల్లడించాడు. "లేదు, నేను ధోనీతో మాట్లాడను. నేను సీఎస్కేకు ఆడే సమయంలో మాత్రమే మాట్లాడాను. లేదంటే మేము మాట్లాడుకోలేదు.పదేళ్లకుపైనే అవుతోంది. దీనికి కారణమేంటో నాకు తెలియదు. బహుషా అతనికి తెలిసి ఉంటుంది. సీఎస్కేకు ఆడే సమయంలో అది కూడా కేవలం గ్రౌండ్లోనే మాట్లాడుకునే వాళ్లం. ఆ తర్వాత అతడు నా రూమ్ కు రాలేదు. నేను అతని




రూమ్ కు వెళ్లలేదు" అని హర్భజన్ తెలిపాడు.ఆ ఇద్దరితోనూ మాట్లాడతానుతన మాజీ టీమ్మేట్స్ యువరాజ్ సింగ్, ఆశిష్ నెహ్రాలతోనే తాను రెగ్యులర్ గా మాట్లాడతానని హర్భజన్ చెప్పాడు. ధోనీపై నేరుగా ఎలాంటి ఆరోపణలు చేయలేదు కానీ.. తమ మధ్య సంబంధాలు సరిగా లేవని మాత్రం పరోక్షంగా వెల్లడించాడు. "అతనితో నాకు ఎలాంటి వైరం లేదు. అతడేమైనా నా గురించి అనాలనుకుంటే అనొచ్చు. ఒకవేళ అలాంటిదేమైనా ఉంటే ఇప్పటికే చెప్పి ఉండేవాడు. నేనెప్పుడూ అతనికి ఫోన్ చేయలేదు.నా కాల్స్ తీసుకునే వాళ్లకే నేను ఫోన్ చేస్తాను. లేదంటే నాకు అసలు టైమ్ ఉండదు. నేను ఫ్రెండ్స్ గా ఉన్నవాళ్లతోనే టచ్ లో ఉంటాను. రిలేషన్షిప్ అంటే ఇచ్చిపుచ్చుకోవడాలు ఉంటాయి. నేను నిన్ను గౌరవిస్తే నువ్వు కూడా నన్ను గౌరవించాలి. లేదంటే స్పందించాలి. నేను ఒకటి, రెండుసార్లు కాల్ చేసినా స్పందించకపోతే ఇక వదిలేస్తాను" అని హర్భజన్ అన్నాడు.2007 టీ20 వరల్డ్ కప్, 2011 వన్డే వరల్డ్ కప్ గెలిచిన సమయంలో ధోనీ కెప్టెన్ గా ఉండగా.. హర్భజన్ టీమ్ లో సభ్యుడిగా ఉన్నాడు. ఈ రెండు విజయాల్లోనూ క్రెడిట్ మొత్తం ధోనీకే ఇవ్వడంపై గతంలో హర్భజన్ చాలాసార్లు అభ్యంతరం వ్యక్తం చేశాడు. మొత్తానికి ఇప్పుడు ధోనీతో తనకు విభేదాలు చెప్పాడు

# సచిన్ చేయి పట్టుకొని వదలని వినోద్ కాంబ్లి.. పాత స్నేహితులు మళ్లీ కలిసిన వీడియో వైరల్

సచిన్ టెండూల్కర్, వినోద్ కాంబ్లి గురించి ఇండియన్ క్రికెట్ ఫ్యాన్స్ కు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇండియన్ క్రికెట్ కు వీళ్లు అందించిన సేవలతోపాటు ఫీల్డ్ బయట వాళ్ల మధ్య స్నేహం గురించి కూడా అందరికీ తెలుసు. అయితే ఈ మధ్యే ఈ ఇద్దరు ప్రాణ స్నేహితులు ముంబైలో ఓ ఈవెంట్ సందర్భంగా కలిసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.
సచిన్ చేయి వదలని కాంబ్లిసచిన్, వినోద్ కాంబ్లి ఇద్దరూ రమాకాంత్ అచ్రేకర్ శిష్యులే. ఇద్దరూ ఇండియన్ క్రికెట్ లోకి దూసుకొచ్చి తమదైన ముద్ర వేసిన తీరు కూడా ఒకేలా ఉంటుంది. అయితే ఆ ఇద్దరిలో ఒకరు ప్రపంచమే మెచ్చిన గొప్ప క్రికెటర్ గా నిలవగా.. మరొకరు మొదట్లోనే కనుమరుగైపోయారు. ఇప్పుడు వినోద్ కాంబ్లి పరిస్థితి దారుణంగా ఉంది. కనీసం సరిగా నడవలేని దుస్థితిలో ఉన్నాడు.ఇలాంటి పరిస్థితుల్లో ముంబైలో మంగళవారం (డిసెంబర్ 3) దివంగత కోచ్ రమాకాంత్ అచ్రేకర్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఈవెంట్లో సచిన్ ను కలిశాడు కాంబ్లి. అతన్ని చూడగానే భావోద్వేగానికి గురైన కాంబ్లి.. స్టేజ్ పైకి వచ్చిన సచిన్ చేయి పట్టుకొని వదలకుండా అలాగే ఉండిపోయాడు.



సచిన్ మాత్రం చేయి వదిలించుకొని ముందుకు సాగాలని అనుకున్నా.. కాంబ్లి మాత్రం వదల్లేదు. పక్కనే ఉన్న వ్యక్తి చొరవతో మొత్తానికి సచిన్ ముందుకు సాగాడు.ఈవెంట్ తర్వాత కూడా సచిన్ తో కాంబ్లి ఎంతో ఆప్యాయంగా మాట్లాడటం కనిపించింది. మాస్టర్ తలపై ఆప్యాయంగా నిమురుతూ కాంబ్లి మాట్లాడాడు. ఈ వీడియో ఇప్పుడు ఇంటర్నెట్ ను బ్రేక్ చేస్తోంది. ఈ ఈవెంట్ కు సచిన్, కాంబ్లితోపాటు అచ్రేకర్ శిష్యులైన మాజీ క్రికెటర్లు పరాస్ మాంబ్రే, ప్రవీణ్ ఆమ్రే, బల్విందర్ సింగ్ సంధు, సమీర్ దిఘే, సంజయ్ బంగార్ లాంటి వాళ్లు కూడా వచ్చారు.సచిన్ ఇలా.. కాంబ్లి అలా..సచిన్ టెండూల్కర్ క్రికెట్ ప్రపంచంలో ఓ ఎవరెస్ట్ గా ఎదిగాడు. ప్రపంచంలోనే బ్రాడ్‌మన్ తర్వాత అత్యుత్తమ బ్యాటర్ గా నిలిచాడు. అంతర్జాతీయ క్రికెట్ లో అతడు సాధించినన్ని సెంచరీలు, పరుగులు మరెవరికీ సాధ్యం కాలేదు. ఓవైపు మాస్టర్ జర్నీ ఇలా సాగితే.. వినోద్ కాంబ్లి మాత్రం కెరీర్ మొదట్లోనే గాడి తప్పాడు. మొదట్లోనే రెండు వరుస టెస్టుల్లో డబుల్ సెంచరీలతో ప్రపంచ క్రికెట్ లో తనదైన ముద్ర వేసిన కాంబ్లి.. ఆ ఫామ్ ఎక్కువ కాలం నిలుపుకోలేకపోయాడు.టీమిండియా తరఫున కేవలం 17 టెస్టులు, 104 వన్డేలు మాత్రమే ఆడాడు. 2000లో అతని కెరీర్ ముగిసింది. తర్వాత మందుకు బానిసయ్యాడు. కుటుంబాన్ని పోషించడానికి కష్టాలు పడ్డాడు. బీసీసీఐ అందించే పెన్షన్ పై జీవితం గడుపుతున్నాడు. ఇప్పుడు కనీసం సరిగా నడవలేని పరిస్థితుల్లో ఉన్నాడు. ఆ మధ్య అలాంటి వీడియో ఒకటి వైరల్ కాగా.. ఫ్యాన్స్ డిమాండ్ చేశారు.

# కొత్త బాధ్యతలు చేపట్టిన సారా తెండూల్కర్.. ప్రకటించిన సచిన్



క్రికెట్ లెజెండ్ సచిన్ తెందూల్కర్ కుమార్తె సారా తెందూల్కర్ కొత్త బాధ్యతలు చేపట్టారు. సచిన్ టెండూల్కర్ ఫౌండేషన్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ విషయాన్ని సచిన్ ఎక్స్ వేదికగా ప్రకటించారు.సచిన్ తెందూల్కర్ ఫౌండేషన్ మారుమూల గ్రామాల్లోని పిల్లలకు వైద్య సేవలు అందిస్తూ, పోషకాహార లోపాన్ని తగ్గించేలా సహాయ కార్యక్రమాలు చేపడుతోంది. లండన్‌లోని యూనివర్సిటీలో క్లినికల్ అండ్ పబ్లిక్ హెల్త్ న్యూట్రిషన్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసిన సారా.. ఇప్పుడు ఈ ఆ ఫౌండేషన్ బాధ్యతలు చేపట్టడం పట్ల సచిన్ సంతోషం వ్యక్తం చేశారు. సారాకు వైద్య రంగంపై ఉన్న విద్యా పరిజ్ఞానం సమాజానికి మరింత తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు మారుమూల గ్రామాల్లోని చిన్నారులతో దిగిన ఫొటోలను సచిన్ పంచుకున్నారు.

# అత్యాధునిక ఫీచర్స్ తో కంపాక్ట్ సెడాన్ 2024 హెూండా అమేజ్ లాంచ్‌బీ అఫర్డబుల్ ధరలోనే..

హెూండా అమేజ్ ఫేస్ లిఫ్ట్ ను భారతదేశంలో రూ .8 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరతో విడుదల చేసింది. ఈ కొత్త 2024 హెూండా అమేజ్ సెగ్మెంట్-ఫస్ట్ ఏడీఏఎస్ సూట్, రిఫ్రెష్డ్ డిజైన్ తో వస్తుంది. ఇందులో చాలా అడ్వాన్స్డ్ ఫీచర్స్ ను పొందుపర్చారు. ఇది సెగ్మెంట్లోని ఇతర మోడల్స్ కు గట్టి పోటీ ఇవ్వనుంది. ముఖ్యంగా ఈ కొత్త కాంపాక్ట్ సెడాన్ ఇటీవల విడుదలైన మారుతి సుజుకి డిజైర్, టాటా టిగోర్, హ్యుందాయ్ ఆరా లకు పోటీగా ఉంటుంది.మూడు వేరియంట్లలో..2024 హెూండా అమేజ్ మూడు వేరియంట్లలో లభిస్తుంది. అందులో బేసిక్ వేరియంట్ వి. ఇతర వేరియంట్లు విఎక్స్, జెడ్ఎక్స్. చివరి రెండు వేరియంట్లలో హెూండా సెన్సింగ్ ఫీచర్లు ఉంటాయి. 2026-27 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ బ్రాండ్ నుంచి మరో 3 కొత్త మోడళ్లు మార్కెట్లోకి రానున్నాయని హెూండా కార్స్ ఇండియా ప్రెసిడెంట్, సీఈఓ టకుయా సుమురా తెలిపారు.2024 హెూండా అమేజ్: డిజైన్2024 హెూండా అమేజ్ లో హెూండా ఎలివేట్ ఎస్యూవీ ని పోలిన ఫ్యాసియాతో రిఫ్రెష్ డిజైన్ ఉంది. ఫ్రంట్ బంపర్ బోల్డ్, స్వ్ రిష్ ఆకారంలో ఉంటుంది. ఫాగ్ ల్యాంప్స్ కోసం ఎల్ఈడి ప్రొజెక్టర్లను కలిగి ఉంటుంది. ఈ హెడ్ ల్యాంప్స్ హెూండా ఎలివేట్ మాదిరిగానే క్రోమ్ గార్నిష్ తో కూడిన ఎల్ ఇడి బై-ప్రొజెక్టర్ లెన్స్ లను పొందుతాయి. కొత్తగా డిజైన్ చేసిన గ్రిల్ మధ్యలో హెూండా లోగోతో మొత్తం హెక్సాగోనల్ ఆకృతిలో ఉంటుంది. ఎలివేట్ తరహాలోనే పెద్ద ఓఆర్వీఎంలు ఉన్నాయి. ఈ కాంపాక్ట్ సెడాన్ వెనుక భాగంలో ఎల్ఈడి టెయిల్ ల్యాంప్స్ ఉన్నాయి. ఇది కొత్త తరం




హెూండా సిటీ నుండి తీసుకున్నట్లు తెలుస్తుంది. అయితే, ఈ టెయిల్ ల్యాంప్ డిజైన్ కొంత భిన్నంగా ఉంటుంది. హెూండా సిటీలో కనిపించే హారిజాంటల్ లైట్లకు బదులుగా ఇందులో బ్రేక్ లైట్లు ఇప్పుడు మూడు నిలువు స్లాట్లను కలిగి ఉన్నాయి. అంతేకాకుండా, కొత్త అమేజ్ లో నాలుగు సెన్సార్లతో కొత్త రియర్ బంపర్ ఉంటుంది. అక్కడే బూట్ కింద రియర్ వ్యూ కెమెరా కూడా దాగి ఉంది. అమేజ్ బూట్ పరిమాణాన్ని ఇప్పుడు 416 లీటర్లకు పెంచారు. ఈ కంపాక్ట్ సెడాన్ కు 172 మిమీ గ్రౌండ్ క్లియరెన్స్ తో 15-అంగుళాల అల్లాయ్ వీల్స్ ఉన్నాయి.
2024 హెూండా అమేజ్: ఫీచర్లు, భద్రతఫీచర్ల పరంగా, కొత్త అమేజ్ లో ఇప్పుడు వైర్లెస్ ఆపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటోతో ఫ్లోటింగ్ 8-అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ ఉంది. వి, విఎక్స్ వేరియంట్లలో కూడా ఇదే యూనిట్ కనిపిస్తుంది. ఈ సెడాన్ ఇప్పుడు హెూండా సిటీ, హెూండా ఎలివేట్ లలో కనిపించే హెూండా సెన్సింగ్ ఏడీఏఎస్ సూట్ ను పొందుతుంది. అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్, ఆటోమేటిక్ ఎమర్జెన్సీ బ్రేకింగ్, లేన్ కీప్ అసిస్ట్ వంటి సేఫ్టీ ఫీచర్లు ఈ 2024 అమేజ్ లో ఉన్నాయి. ఈ సెగ్మెంట్ లో ఈ ఫీచర్లు ఉన్నమొదటి కాంపాక్ట్ సెడాన్ గా 2024 హెూండా అమేజ్ నిలిచింది. హెూండా కార్స్ ఇండియా లైనప్ లోని ఇతర మోడళ్ల మాదిరిగానే, అమేజ్ లోని ఏడీఏఎస్ సిస్టమ్ కెమెరా ఆధారితంగా ఉంటుంది. ఈ కంపాక్ట్ సెడాన్ లో కొత్త 7-అంగుళాల సెమీ-డిజిటల్ డ్రైవర్ ఇన్ఫర్మేషన్ క్లస్టర్ ఉంది. క్యాబిన్ లో రియర్ ఎసి వెంట్ ఉంది. కొత్త 2.5 హెచ్ఈపీఏ ఫిల్టర్ ను యాడ్ చేశారు. అమేజ్ 2024 లో ఎలక్ట్రిక్ సన్ రూఫ్ లేదు.2024 హెూండా అమేజ్: ఇంజిన్‌కొత్త హెూండా అమేజ్ లో అదే 1,200 సీసీ, నాలుగు సిలిండర్ల, సహజ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ ఉంటుంది.

# కివీస్‌కు షాక్ వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్




**దుబాయ్:** వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ రేసులో ఉన్న న్యూజిలాండ్ క్రికెట్ జట్టుకు షాక్ తగిలింది. స్వదేశంలో ఇంగ్లండ్‌తో క్రిస్ట్‌చర్చ్‌లో జరిగిన తొలి టెస్టులో స్లో ఓవర్ రేట్ కారణంగా ఆ జట్టుకు మూడు పాయింట్ల కోత విధిస్తూ అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. పాయింట్ల కోతనే గాక ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులోనూ 15 శాతం జరిమానా పడింది. కివీస్‌తో పాటు ఇంగ్లండ్‌కూ ఇది వర్తించనుంది. దీంతో న్యూజిలాండ్ డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో ప్రస్తుతం 47.92 పాయింట్ల శాతంతో ఐదో స్థానంలో నిలిచింది. ఇక ఆ జట్టు ఫైనల్ రేసులో నిలవాలంటే తర్వాత ఆడబోయే రెండు టెస్టులలోనూ గెలిచి ఇతర జట్ల ఫలితాలు తమకు అనుకూలంగా వస్తేనే అవకాశముంటుంది.

# వైభవ్ సూర్యవంశీ 76 నాటౌట్.. 10 వికెట్ల తేడాతో నెగ్గిన ఇండియా

**షార్జా:** ఆసియాకప్‌లో ఇవాళ జరిగిన మ్యాచ్‌లో ఇండియా-19 జట్టు 10 వికెట్ల తేడాతో యూఏఈ జట్టుపై విజయం సాధించింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన యూఏఈ జట్టు.. 44 ఓవర్లలో 137 రన్స్‌కు ఆలౌటైంది. రాయన్ అత్యధికంగా 35 రన్స్ చేశాడు. యుదజిత్ గుహ 3 వికెట్లు తీసుకోగా, చేతన్ శర్మ.. హార్దిక్ రాజ్‌లు చెరి రెండు వికెట్లు తీసుకున్నారు. 138 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇండియా జట్టు.. సునాయాసంగా విజయాన్ని అందుకున్నది. 1601 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 143 రన్స్ చేసి 10 వికెట్ల తేడాతో భారత్ విక్టరీ కొట్టింది. వైభవ్ సూర్యవంశీ 76, ఆయుష్ మాత్రే 67 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచారు. వైభవ్ ఇన్నింగ్స్‌లో ఆరు సిక్సర్లు, మూడు ఫోర్లు ఉన్నాయి. కోటి రూపాయలు పెట్టి వైభవ్‌ను ఐపీఎల్‌లో రాజస్థాన్ జట్టు కొన్న విషయం తెలిసిందే.




# బుమ్రా టాప్‌లోనే.. యశస్వి రెండు స్థానాలు కిందికి.. లేటెస్ట్ టెస్టు ర్యాంకులు ఇలా..




ఐసీసీ టెస్టు ర్యాంకుల్లో టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ రెండు స్థానాలు దిగజారాడు. పెర్త్ టెస్టులో సెంచరీ తర్వాత రెండో స్థానానికి చేరిన అతడు.. ఇప్పుడు నాలుగో స్థానంలో ఉన్నాడు. న్యూజిలాండ్ తో జరిగిన టెస్టులో ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ సెంచరీ చేసి రెండో స్థానానికి ఎగబాకాడు. జో రూట్ తొలి స్థానంలో, కేన్ విలియమ్సన్ మూడో స్థానంలో ఉన్నారు. ఐసీసీ టెస్టు ర్యాంకుల్లో టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ రెండు స్థానాలు దిగజారాడు. పెర్త్ టెస్టులో సెంచరీ తర్వాత రెండో స్థానానికి చేరిన అతడు.. ఇప్పుడు నాలుగో స్థానంలో ఉన్నాడు. న్యూజిలాండ్ తో జరిగిన టెస్టులో ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ సెంచరీ చేసి రెండో స్థానానికి ఎగబాకాడు. జో రూట్ తొలి స్థానంలో, కేన్ విలియమ్సన్ మూడో స్థానంలో ఉన్నారు. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి కూడా ఒక స్థానం దిగజారి 14వ స్థానానికి పడిపోయాడు. ఇక వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఆరో స్థానంలోనే ఉన్నాడు. శుభ్‌మన్ గిల్ 18, రోహిత్ శర్మ 26వ స్థానాల్లో ఉన్నారు.టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి కూడా ఒక స్థానం దిగజారి 14వ స్థానానికి పడిపోయాడు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

# ఎప్పుడొచ్చామన్నది కాదు అన్నయ్యా..

## ట్విటర్‌లోకి ఓజీ డైరెక్టర్ గ్రాండ్ ఎంట్రీ

ఎప్పుడొచ్చామన్నది కాదు అన్నయ్యా.. పోకిరి సినిమాలోని ఈ డైలాగ్ ఎంత పాపులర్ అయ్యిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. చాలా రోజుల తర్వాత ఈ డైలాగ్‌ను మరోసారి గుర్తు చేస్తున్నాడు యంగ్ డైరెక్టర్ సుజిత్ ఏ సినిమా అప్‌డేట్ అయినా షేర్ చేసే ప్లాట్‌ఫాంలలో ప్రత్యేకించి చెప్పుకోవాల్సింది సోషల్ మీడియా.ఇటీవల కాలంలో సాధారణంగా హీరోలు, డైరెక్టర్లు తమ తమ సినిమాలకు సంబంధించిన అప్‌డేట్స్‌ను నెట్టింట షేర్ చేస్తూ అభిమానులను ఖుషీ చేస్తుంటారని తెలిసిందే. అయితే నెట్టింట (ఎక్స్‌లో)అకౌంట్ లేకున్నా సూపర్ క్రేజ్ ఉన్న అతికొద్ది



యువదర్శకుల్లో టాప్‌లో ఉంటాడు సుజిత్. రన్ రాజా రన్ సినిమాతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ తెలుగు దర్శకుడు ప్రభాస్‌తో సాహో తెరకెక్కించి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాడు.ప్రస్తుతం పవన్ కల్యాణ్‌తో ఓజీ తెరకెక్కిస్తూ హాట్ టాపిక్‌గా నిలుస్తున్నాడు. మొత్తానికి ఫైనల్‌గా అభిమానులతో నేరుగా టచ్‌లోకి వచ్చేందుకు ట్విటర్ ఎంట్రీ ఇచ్చేశాడు సుజిత్. ఎక్స్ అకౌంట్ కవర్‌ఫొటోపై ఓజీ స్టిల్‌ను పెట్టుకొని అభిమానుల్లో నయా జోష్ నింపుతున్నాడు సుజిత్.
ఈ సందర్భంగా సుజిత్‌కు గ్రాండ్ వెల్‌కమ్ చెబుతున్నారు మూవీ లవర్స్, నెటిజన్లు.

# ప్రసాద్స్ మల్టీప్లెక్స్‌లో ఇంకా ఓపెన్ అవ్వని 'పుష్ప 2' బుకింగ్స్.. అసలు గొడవేంటి.?

హైదరాబాద్ మల్టీప్లెక్స్‌లో ఒక్క సినిమా అయిన చూడాలని ప్రతి ప్రేక్షకుడు కోరుకుంటాడన్న విషయం తెలిసిందే. అత్యాధునిక హంగులు.. సూపర్ సౌండింగ్.. లగ్జరీ సీటింగ్‌తో భారీ తెరలపై సినిమా చూస్తే ఆ అనుభూతి చెప్పలేనిది. ఇలాంటి అనుభూతిని హైదరాబాద్ నగరవాసులకు మొదట పరిచయం చేసింది ప్రసాద్స్ మల్టీప్లెక్స్. ప్రసాద్స్‌లో ఫస్ట్ డే సినిమా చూస్తే చాలు ఫ్యాన్స్‌తో పాటు సినిమా ప్రేక్షకులకు ఎదో తెలియని ఆనందం. ఇక సినిమా విడుదలయ్యాక అది హిట్టా లేదా ఫట్టా అనేది తెలిసేది కూడా ఈ థియేటర్‌లోనే. ముఖ్యంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వంటి మాస్ థియేటర్లు ఉన్న కూడా ప్రేక్షకుల ఎక్కువగా ప్రసాద్‌నే ఇష్టపడతారు. అయితే టాలీవుడ్ నుంచి ఏ పెద్ద హీరో వచ్చిన ఇందులో భారీ ఎత్తున విడుదలవుతుంది అన్న విషయం తెలిసిందే. తాజాగా అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 చిత్రం కూడా రేపు



ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ స్టార్ట్ అవ్వగా.. ఇప్పటికే హాట్ కేకుల్లా అమ్ముడయిపోయాయి.ఇదిలావుంటే.. ఇప్పటివరకు ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ ప్రసాద్స్ మల్టీప్లెక్స్‌లో ఓపెన్ అవ్వలేదు. గత నాలుగు రోజులు నుంచి అభిమానులు కూడా ప్రసాద్స్‌లో ఎప్పుడు స్టార్ట్ అవుతాయా ఎప్పుడూ బుకింగ్ చేద్దామా అని ఆతృతతో ఎదురుచూస్తున్నారు. అయితే ఇప్పటివరకు ఈ మూవీకి సంబంధించి అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ కాకపోవడం విశేషం. దీనికి కారణం ఏంటి అని చూస్తే.. ప్రసాద్ మల్టీప్లెక్స్ యాజమాన్యంకు.. 'పుష్ప 2' నిర్మాతలు మైత్రి మూవి మేకర్స్‌కి ఇంకా డీల్ కుదరల్దేదు అని తెలుస్తుంది. ఈ సినిమాకు సంబంధించి ప్రసాద్ నుంచి ఎక్కువ షేర్ మైత్రి అడిగినట్లు సమాచారం. దీంతో ప్రసాద్ నిర్వహాకులు ఒప్పుకోకపోవడంతో బుకింగ్స్ ఇంకా పెండింగ్‌లోనే ఉంది. ఈరోజు తెలియాల్సి ఉంది.

# చైతూ శోభిత వివాహం.. గెస్ట్ లిస్ట్‌లో ఉన్నది వీళ్లే..!

అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున ఇంట పెళ్లి సందడి నెలకొంది. ఆయన పెద్ద కుమారుడు నాగచైతన్య వివాహం ఇవాళ నటి శోభితజరగనున్న విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెట్‌లో వీరి వివాహం పూర్తి సంప్రదాయ బద్ధంగా నిర్వహించనున్నారు. దాదాపు 8 గంటలపాటు పెళ్లి తంతు జరగనున్నట్లు తెలిసింది.ఇక ఈ వేడుకకు అక్కినేని, దగ్గుబాటి కుటుంబాలతోపాటు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు హాజరుకానున్నారు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన ఫ్యామిలీతో కలిసి ఈ వేడుకకు హాజరుకాబోతున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అదేవిధంగా అగ్ర కథానాయకులు చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ ఉపాసన, మహేశ్ బాబు నమ్రత, ప్రభాస్, లేడీ సూపర్ స్టార్ నయనతార, బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు, దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి సహ



పలువురు అగ్ర తారలు, దర్శకులు హాజరుకానున్నారు.పెళ్లి వేడుకలో భాగంగా ఇటీవలే కాబోయే కొత్త జంటకు హల్దీ వేడుకలు నిర్వహించిన విషయం తెలిసిందే. చై-శోభిత జంటను ఒకేచోట ఉంచి మంగళస్నానాలు చేయించారు. అనంతరం శోభితను పెళ్లి కూతురిగా ముస్తాబు చేసి మంగళహారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎరుపు రంగు చీరలో శోభిత మెరిసిపోతున్న ఫొటోలు ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఇక పెళ్లిలో శోభిత బంగారు జరీ వర్క్‌తో కూడిన కాంచీవరం చీరను ఎంపిక చేసుకున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా.. కాబోయే కోడలికి నాగార్జున ఖరీదైన కారు బహుమతిగా ఇవ్వబోతున్నట్లు తెలిసింది. ఇటీవలే నాగ్ రూ. 2.75 కోట్లతో లెక్సస్ లగ్జరీ కారును కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. ఈ కారును కొడుకు, కోడలికి గిఫ్ట్‌గా ఇవ్వబోతున్నట్లు సమాచారం. దీంతోపాటు బంగారు ఆభరణాలు ఇలా ఖరీదైన బహుమతులు శోభిత కోసం సిద్ధం చేసినట్లు టాలీవుడ్ సర్కిల్ నుంచి టాక్.

# బాలకృష్ణ డాకు మహారాజ్ ఫినిషింగ్ టచ్.. బాబీ టీం ఎక్జయిటింగ్ న్యూస్





నందమూరి బాలకృష్ణ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం డాకు మహారాజ్ ఎన్‌బీకే 109 వస్తోన్న ఈ చిత్రానికి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీని సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారని తెలిసిందే. కాగా విడుదలకు కొన్ని రోజులే మిగిలి ఉండటంతో ఇక బాబీ టీం ఫినిషింగ్ టచ్ ఇచ్చేసింది. డాకు మహారాజ్ షూటింగ్ పూర్తయింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ మేకర్స్ మరోసారి టీజర్‌ను ట్యాగ్ చేస్తూ వీడియో విడుదల చేశారు.బాలకృష్ణను ఈ సారి కంప్లీట్ నయా అవతార్‌లో చూపించబోతున్నాడని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ టీజర్‌లో.. ఈ కథ వెలుగును పంచే దేవుళ్లది కాదు.. చీకటిని పంచే రాక్షసులది కాదు.. ఆ రాక్షసులనే ఆడించే రావణుడిది కాదు. ఈ కథ రాజ్యం లేకుండా యుద్ధం చేసే ఒక రాజుది.. గండ్రగొడ్డలి పట్టిన యమధర్మరాజుది. మరణాన్నే వణికించిన మహారాజుది.. నన్ను గుర్తు పట్టావా..? డాకు డాకు మహారాజ్ అంటూ బాలకృష్ణ స్టైల్ ఆఫ్ డైలాగ్స్‌తో గూస్ బంప్స్ తెప్పిస్తూపెంచేస్తున్నాడు.

# హావభావాలు బాగున్నాయి రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న ప్రేమకథాచిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'.



రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న ప్రేమకథాచిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'. దీక్షిత్‌శెట్టి కథానాయకుడు. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ చివరి దశలో ఉంది. త్వరలోనే టీజర్ విడుదల చేయనున్నారు. రీసెంట్‌గా టీజర్ చూసిన అగ్ర దర్శకుడు సుకుమార్ చిత్రబృందానికి శు భాకాంక్షలు అందించారు. రష్మిక క్లోజప్ షాట్స్, ఆమె హావభావాలు బాగున్నాయని, దర్శకుడు సరైన యాక్టర్స్‌ని సెలక్ట్ చేసుకున్నాడని సుకుమార్ అభినందించారు. ఈ చిత్రానికి కెమెరా: కృష్ణన్ వసంత్, సంగీతం: హేషమ్ అబ్దుల్ వాహబ్, సమర్పణ: అల్లు అరవింద్, నిర్మాణం: గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటైర్టైన్మెంట్స్. ఇదిలావుంటే.. రష్మిక నటించిన తాజా చిత్రం 'పుష్ప-2' ఈ నెల 5న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. దీంతో పాటు ఆమె హిందీలో ఛావా, సికందర్ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

# యువ దర్శకుడికి గ్రీన్ సిగ్నల్



ధనుష్ కథానాయకుడిగా రూపొందుతోన్న 'కుబేర' చిత్రంలో నాగార్జున ప్రత్యేక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ సినిమా సంక్రాంతి తర్వా త విడుదల కానుంది. మరి ఈ సినిమా తర్వాత నాగ్ ఏ సినిమా చేస్తారు? అనేది ఆయన అభిమానుల్లో నెలకొని ఉన్న ప్రశ్న. 'నా సామిరంగ' తర్వాత ఆయన హీరోగా సినిమా రాలేదు. అందుకే.. నాగార్జున సోలో హీరోగా నటించే సినిమా కోసం అక్కినేని అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతున్నది. వివరాల్లోకెళ్తే.. 'హుషారు' సినిమాతో యువతరాన్ని ఆకట్టున్న యువ దర్శకుడు హర్ష ఇటీవల నాగార్జునకి ఓ కథ వినిపించారట. ఆయన కథ నచ్చడంతో, సినిమా చేసేందుకు నాగ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయి. జనవరిలో ఈ సినిమా లాంఛనంగా ప్రారంభం అయ్యే అవకాశం ఉంది. హర్ష దర్శకత్వం వహించిన 'ఓం భీం బుష్' సినిమా ఇటీవల విడుదలైన విషయం తెలిసిందే.

# నెత్తుటితో పిడికిలి బిగించిన చిరంజీవి, శ్రీకాంత్ ఓదెల.. స్టన్నింగ్ స్టిల్‌తో సూపర్ హైప్



ప్రస్తుతం విశ్వంభర సినిమాతో బిజీగా ఉన్నాడు టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి సోషియా ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమా షూటింగ్ దశలో ఉండగా.. మరోవైపు దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు. అలా అప్‌డేట్ ఇచ్చేశారో లేదో..? సినిమా ఉండబోతుందోనని ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న అభిమానులకు స్టన్నింగ్ ఫొటోతో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్.మెగాస్టార్ చిరంజీవితో పిడికిలి బిగించిన స్టిల్‌ను షేర్ చేశాడు. బ్యాక్‌డ్రాప్‌లో చిరు, శ్రీకాంత్ ముఖాలను కనిపించకుండా.. నెత్తుటితో పిడికిలి బిగించిన స్టిల్‌ను హైలెట్ చేస్తూ తీసిన ఫొటోను ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. సినిమా వయొలెన్స్‌గా (హింసాత్మకంగా) ఉండబోతుందని ట్వీట్ చేశాడు. ఒక్క స్టిల్‌తో సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు.శ్రీకాంత్ ఓదెల ఓ వైపు నానితో రెండో సినిమాను డైరెక్ట్ చేస్తూనే.. మరోవైపు మెగాస్టార్ సినిమాను లైన్‌లో పెట్టి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు. హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ మూవీని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించబోతున్నారు. ఈ ప్రాజెక్టులో చిరంజీవిని చాలా ఫ్రెష్ లుక్‌తో నయా అవతార్‌లో చూపించబోతున్నాడట.

# పుష్ప 2 ది రూల్ స్పెషల్ ప్లాన్.. ఐకానిక్ థియేటర్‌కు అల్లు అర్జున్ టీం..!



టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ టైటిల్ రోల్ పోషిస్తున్న సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాంఛైజీ సినిమా డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే తెలుగు రాష్ట్రాలతోపాటు ఇండియావైడ్‌గా పుష్పరాజ్ మేనియా కొనసాగుతోంది.ఇదిలా ఉంటే మరికొన్ని గంటల్లో పుష్ప స్పెషల్ షోలు పడబోతున్న నేపథ్యంలో ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టీం ఐకానిక్ సంధ్య థియేటర్లలో స్పెషల్ షోకు హాజరుకాబోతుందట. బన్నీతోపాటు పలువురు చిత్రయూనిట్ మెంబర్స్ కూడా ఈ షోలో సందడి చేయబోతున్నారని నెట్టింట క్రేజీ న్యూస్ క్యూరియాసిటీ పెంచేస్తుంది.ఇదే నిజమైతే థియేటర్ వద్ద ఎలాంటి రద్దీ ఉంటుందనేది ఊహించడం కష్టమే. మరి ఈ వార్తపై మేకర్స్ ఎలాంటి అప్‌డేట్ ఇవ్వకున్నా.. మరికొన్ని గంటల్లో దీనిపై క్లారిటీ రానుందని చెప్పొచ్చు. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో అంచనాలు భారీగానే ఉన్నాయి.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861